తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

28-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 297 పేజీలు: 16 వెల: 6.50











గురువారం వెంకటపాలెం వెంకటేశ్వరాలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సిఎం చంద్రబాబు

# దేవతల రాజధానిగా అమరావతి

>> రించి, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం టిటిడి ఛైర్మన్ నాయుడు ముఖ్యమంత్రికి శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందజేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక పవిత్ర దేవాలయమైన వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు సంకల్పించామన్నారు. దేవతల రాజధాని అమరావతి అన్నారు. మన రాష్ట్రంలో కలియుగ దైవం అవతరించారు. 2019లో ఆలయాన్ని నిర్మించేందుకు సంకల్పించాం అన్నారు. ఇక్కడి రైతులు సహకరించి 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ విధానంలో ఇచ్చారు. 25 ఎకరాల్లో పవిత్రమైన ప్రదేశం, కృష్ణానది ఒడ్డున వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించుకుంటున్నామన్నారు. ఈ అమరావతి విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదు అన్నారు. దేవతల రాజధానిగా అమరావతి ఏవిధంగా ఉంటుందో...ఆ నమూనాగా మన అమరావతి ఉండాలని వేంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నా అన్నారు. ఎన్టీఆర్ తిరుపతిలో నిత్య అన్నదానం 1983లో ప్రారంభించారు అన్నారు. నేను 2003లో ప్రాణదానం తిరుపతిలో ప్రారంభించాను అన్నారు. వేంకటేశ్వరస్వామికి అపవిత్రత తెచ్చే పనులు చేయను. ఎవరినీ చేయని వ్వను. ఆ దేవుడి సన్నిధిలో మనం ఉన్నప్పుడు పవిత్ర, పరిశుభ్రత, స్వచ్ఛమైన ఆలోచన ఉండాలి అన్నారు. అప్పుడే నిజమైన భక్తితో పనిచేసినట్లు అవుతుంది అన్నారు. నేను ఎప్పుడు తిరుపతి వెళ్లినా క్యూలైన్లోనే భక్తితో వెళ్తాను. దేవుడి దగ్గరకు వెళ్తుంటారు వెళ్లకూడదు అన్నారు. తప్పు చేసిన వారిని ఈ జన్మలోనే స్వామి శిక్ష స్తారు అన్నారు. ఆయన పవిత్రను ఆయనే కాపాడుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచిచేసిన సందర్భాలులేవు. మంచి సంకల్పంతో రైతులు భూములు ఇస్తే నరకాన్ని చూపించారు. మీరు వేంకటేశ్వరస్వామిని నమ్ముకున్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు యాత్ర చేసి రాజధానిని కాపాడుకోవడానికి పాటుపడ్డారు అన్నారు. ఈ పవిత్రమైన దేవాలయాన్ని రూ. 260 కోట్లతో పూర్తి చేస్తాం అన్నారు. అమరావతిని కాదు, ఈ ప్రాంతాన్ని కాపాడే క్షేత్ర దేవాలయానికి ఉండి. రెండున్నరేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని టిటిడిని కోరుతున్నాం అన్నారు. రాష్ట్రంలో దేవాలయాల నిర్మాణానికి భక్తులు ముందుకు రావాలి రాజధానిలో శ్రీవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని ఏపీ ప్రభుత్వం ముందు అప్పటి టిడిపి సర్కార్ నిర్ణయం తీసుకుంది. వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృష్ణా కరకట్ట మధ్యలో 25 ఎకరాలను కేటాయించింది. రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో తిరుమల తరహాలో శ్రీవారి ఆలయం నిర్మించాలన్నది ఆలోచన. ఈ ప్రతిపాదనకు టిటిడి ధర్మకర్తల మండలి 2018లో ఆమోదం తెలిపింది. శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టిటిడి ఇఒ అనిల్ ఈవో సింఘాల్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, సివిస్వో కేవీ మురళీకృష్ణ, పలువురు టిటిడి బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన**

మొదటి దశలో రూ.140 కోట్ల వ్యయంతో విస్తరణ పనులు రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం. రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, అర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మాణం చేపడతారు. రూ.120 కోట్లతో రెండోదశ పనులు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులుసిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సౌకర్యాల కల్పనకు శంకుస్థాపనను సిఎం చంద్రబాబు చేసారు.

# 'ద్విత్వావ్హా' తుఫాన్

>> ఖాతం తమిళనాడు ప్రాంతాల్లో తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో 24 గంటల్లో ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెప్పారు. దీని ప్రభావంతో శనివారం నుంచి సోమవారం వరకూ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఆదివారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, యానాంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశము ఉందని పేర్కొంది. గురువారం తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్ర, శని, ఆదివారాల్లో గరిష్ఠంగా 60 కిలోమీటర్ల నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. ఇక మలక్కా జలసంధి, ఇండోనేసియా సమీపంలోని తీవ్ర వాయుగుండం ఇప్పటికే తుపానుగా బలపడింది. దీనికి భారత వాతావరణ విభాగం సెన్యార్‌గా నామకరణం చేసింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ అతి తక్కువ సమయంలోనే ఇండోనేసియాలో తీరం దాటింది. ఈరోజు (గురువారం) సాయంత్రం వరకు తీవ్రత కొనసాగుతుందని, తర్వాత బలహీనపడుతుందని అంచనా. ఇది దిశ మార్చుకుని తిరిగి మలేసియా వైపు వెళ్లే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. దీని ప్రభావం భారత భూభాగం పై ఉండదని స్పష్టం చేసింది.

# 3 కొత్త జిల్లాల నోటిఫికేషన్లు జారీ

>> జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు.

యర్రగొండుపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండుపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

# మంగళగిరిలో మోడల్ గ్రంథాలయం

>> ఫ్లోర్‌లో పిల్లల కోసం రీడింగ్ రూమ్, ప్లే ఏరియా, వివిధ దిన పత్రికలు, వార, మాసపత్రికలు అందుబాటులో వుండేవిధంగా రూమ్, బుక్ రీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రీడింగ్ ఏరియా, పబ్లిక్ రీడింగ్ ఏరియా, ఫలహారశాలతో పాటు మొదటి అంతస్తులో రెండు టీచింగ్ హాల్స్, స్టడీ రూమ్, నైపుణ్యంతో పాటు పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారికోసం రీడింగ్ ఏరియా, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ రీసోర్స్ సెంటర్‌ను ఏర్పాటుచేశారు. మోడల్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. లైబ్రరీ మొత్తం కలియతిరిగి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఫోటోలు దిగారు.

**ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాల ఆవిష్కరణ**

మంగళగిరి రూరల్ పరిధిలోని ఆత్మకూరు సెంటర్‌లో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా ఆత్మకూరు సెంటర్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్, ఎంఎస్ఎస్ విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయాన్ని మంత్రి లోకేశ్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కొండపనేని టౌన్ షిప్ పార్క్ ప్రారంభం**

మంగళగిరి బైపాస్‌లోని కొండపనేని టౌన్ షిప్ వద్ద రూ.1.23 కోట్ల వ్యయంతో 0.65 ఎకరాల్లో ప్రభుత్వం నూతనంగా అభివృద్ధి చేసిన కొండపనేని టౌన్ షిప్ పార్క్‌ను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పార్క్‌లో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఇంటర్నల్ పాత్ వేస్, స్టేజ్, యోగా డెక్, సీనియర్ సిటిజన్ సీటింగ్ ఏరియా, ఔట్ డోర్ జిమ్ ఏరియా, మోడ్రన్ లైటింగ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, లాన్ ఏరియాలను ఏర్పాటుచేశారు. పార్క్‌లో వసతులను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. అనంతరం మంగళగిరి ఆటోనగర్‌లో మహమ్మద్ అలీ గౌస్, సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిస్మిల్లా మటన్ హౌస్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతోపాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో దేవ్‌జీ, మరో 50 మంది!

## 30న దండకారణ్య బంద్: మవోయిస్టుల లేఖ

**చర్ల,నవంబర్ 27, ప్రభాతవార్త:** మారేడుమిల్లి అటవి ప్రాంతంలో నవంబరు 18న జరిగిన నకిలీ ఎన్ కౌంటర్ లో కేంద్ర కమిటి సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు మడివి హిడ్మాతో సహా ఆరుగురు మృతిచెందగా 19న జరిగిన మరో భూటకపు ఎన్ కౌంటర్లో ఏవోబి సభ్యుడు సురేష్ టెక్ శంకర్ తో 5గురు కాంమ్రేడ్స్ మృతిచెందారనివీరందరినీ పోలీసులు పట్టుకొని చంపారని ఈ ఎన్‌కౌంటర్‌కి నిరసనగా ఈనెల 30న చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్ పిలుపునిస్తున్నామని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు.

**పోలీసుల అదుపులో దేవ్ జీ**

మా వోయిస్టు కేంద్ర కమిటి కార్యదర్శి తిప్పరి తిరుపతి ఆలియాస్ దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నట్లు వికల్ప్ పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. దేవ్‌జీ తోపాటు మరో 50 మందిని హిడ్మా ఎన్ కౌంటర్ రోజునే వివిధ ప్రదేశాలలో అరెస్టు చేసారని పోలీసులఅదుపులో తిరుపతితో పాటు మరో 50 మంది సభ్యులకు ఎటువంటి హాని తలపెట్ట కుండా కోర్టులో హాజరు పరచాలని కోరారు. ఏపి పోలీసుల అదుపులో ఉన్న దేవ్ జీ మిగిలిన సభ్యుల విడుదలకు న్యాయవాదులు మానవహక్కులసంస్థలు సామాజిక సంస్థలు ప్రజా స్వామిక వాదులు విద్యార్థులు మేధావులు పత్రికా మిత్రులు కృషిచెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఇటువంటి మారణగోమాలను ఆపడానికి ముందుకు సాగాలని ఈ అణిచివేతకు వ్యతిరేకంగాజరుగుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. కాగా హిడ్మా ఎన్ కౌంటర్‌పై న్యాయవిచారణ చెయ్యాలని హక్కులసంఘాల నేతలు ఇప్పటికే కోరుతుండగా దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నాడని ఆయన్ని వెంటనే కోర్టులో హాజరు పరచాలని మద్దతుదారులు ప్రజాసంఘాల నేతలుహైకోర్టును ఆశ్రయించిన వేళ ఆంధ్రప్రదేశ్ డిజిపి దేవ్ జీ పోలీసుల అదుపులో లేడని కోర్టువిన్నవించినట్లు పత్రికలలో చూసాం. కాగా మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరట విడుదలైన లేఖతో సర్వత్రా కొంత ఆందోళన నెలకొంది.

**వారం - వర్జ్యం**

28-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా. 12.11
శతభిషం రా. 2.46, అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ. 9.03-10.37
దు. ఉ. 8.34-9.19,
2) మ. 12.19-1.04
రాహుకాలం - ఉ. 10.30-12.00

**వార్తాఫలం**

**మేషం:** విజ్ఞాన సంబంధిత అంశాల పట్ల ఆకర్షితులవుతారు. రహస్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు.

**వృషభం:** దాన, ధర్మాలు చేస్తారు. మమ్మల్ని సహాయం అర్థించిన వారికి చేతనైన సహాయాన్ని అందిస్తారు.

**మిథునం:** చేతి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. రాజకీయ పరిచయాలు ఉపకరిస్తాయి. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కర్కాటకం:** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకుంటారు.

**సింహం:** ఇతరత్రా విషయాల ప్రభావం వృత్తి, వ్యాపారాలపైన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. ప్రయాణాలు సౌలభ్యం.

**కన్య :** వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే అవకాశాలు అందివస్తాయి. సద్వినియోగ పరచుకోండి. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**తుల :** స్పెక్యులేషన్ ఎంత మాత్రమూ లాభించదు. ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి మీరు ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** సహోదర వర్గం వలన చికాకులు ఏర్పడుతాయి. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** స్వార్థబుద్ధితో మీతో స్నేహం నటిస్తున్న వారిని గుర్తించి వారిని దూరంగా ఉంచుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా ఉంటాయి.

**కుంభం:** భూములకు సంబంధించి వివాదాలు తొలగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి. వస్త్రాలాభం వుంటుంది.

**మీనం:** వాహనాలు, ఆభరణాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. నూతన ప్రయత్నాలు సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో అంధుల టి-20 ఛాంపియన్స్‌తో ప్రధాని మోడీ

# అమరావతిలో మరో క్వాంటం కంప్యూటర్ భవనం

## మొదటి భవనానికి డిసెంబరులో శంఖుస్థాపన

## కంపెనీల నుంచి భారీగా ప్రతిపాదనలు

### అత్యున్నత ప్రమాణాలతో నిర్మించేందుకు అధికారుల యోచన

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో మరో క్వాంటం భవనాన్ని నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది,. క్వాంట ం వ్యాలీలో అమరావతి క్వాంటం కంప్యుటేషన్ సెంటర్(ఏక్యూసీసీ) భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే టెండరు పిలవగా...డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అదనంగా మరో భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది..ప్రస్తుతం నిర్మించనున్న ఎకూ ్యసీసీ భవనంలో మూడు క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుకు అవకాశం ఉంది. ఐబీఎం సంస్థ 133 క్యూబిట్‌ల సామర్థ్యం ఉన్న క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇందులో ఏర్పాటు చేయనుంది. మైక్రోసాఫ్ట్‌తో పాటు మరో ప్రముఖ సంస్థ స్థానికంగా పెట్టుబడి పెట్టే భాగస్వామ్య సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఆ రెండు సంస్థలూ ఏక్యూసీసీలో క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రాథమికంగా అనుమతించింది. అంటే నిర్మించనున్న భవనం ఆ మూడు కంప్యూటర్లకు సరిపోతోంది. వాటితో పాటు మరికొన్ని కంపెనీలు క్వాంటమ్ కంప్యూటర్ల ఏర్పాటుకు చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ దృష్ట్యా మరో భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో నిర్మించే భవనాలు క్లాస్-4 డేటా సెంటర్ కేటగిరీగా అధికారులు చెబుతున్నారు. ఇందులో ఏర్పాటు చేసే క్వాంటమ్ కాంప్యూటర్ 99,995 శాతం అప్‌టైమ్ లక్ష్యంతో పనిచేస్తుంది. ఐటీ కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా నిర్వహణ, మరమ్మత్తులు నిర్వహించే వీలుంటుంది. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు ఉంటాయి. ఒక వేళ సరఫరాలో అంతరాయం తలెత్తితే అందులోని కూలింగ్ సిస్టంలు పనిచేసేందుకు వీలుగా అతి పెద్ద యూపీఎస్ బ్యాకప్ జనరేటర్లు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉంటాయి. ఈ భవనంలో ప్రెజర్, ఉష్ణోగ్రతలనుర నిర్థిష్ట విధానంలో నిర్వహించాలి. కంప్యూటర్లు ఏర్పాటు చేసిన భవనంలో కనీసం పాదాలతో గట్టిగా చప్పుడు కూడా చేయకూడదు. ఈ తరహా డేటా సెంటర్ నిర్వహించాలంటే చదరపు అడుగుకు సుమారు రూ. 25వేలు ఖర్చు అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అమెరికా వంటి దేశాల్లో రూ. 80 వేలు ఖర్చవుతుంది. ఈ ప్రమాణాలతో భవనాన్ని నిర్మించాలంటే కనీసం 6 నెలలు పడుతుంది. ఏవైనా సంస్థలు క్వాంటం కంప్యూటర్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తే ప్రస్తుతం స్పేష్ ఇచ్చే అవకాశం లేదు. అందువల్ల ముందస్తుగా మరో భవన నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు అవసరమైన స్పేస్ మాత్రమే ప్రభుత్వం కల్పిస్తుంది. కంప్యూటర్ తయారీ కోసం నిధులు కంపెనీకి సొంతంగా సమకూర్చుకోవాలి. వాటికి వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలి. క్వాంటమ్ వ్యాలీలో రూ. 99.62 కోట్లతో ఏక్యూసీసీ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు పిలిచింది. 45000 చదరపు అడుగులో కఠినమైన పర్యావరణ, వైబ్రేషన్ ఐసోలేషన్, ఎలక్ట్రో మాగ్నెటిక్ ప్రమాణాలకు అనుగుణంగా దీన్ని నిర్మిస్తున్నారు. దీనికి డిసెంబరు మొదటి వారంలో శంఖుస్థాపన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

## 50 మంది నైజీరియన్లు అరెస్ట్, సెక్స్ వర్కర్లు సైతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్27:** తెలంగాణ పోలీసులు దేశ రాజధాని ఢిల్లీలో బిగ్ ఆపరేషన్ నిర్వహించారు. తెలంగాణ పోలీసుల ఈగల్ టీమ్, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్ లో అంతర్జాతీయ డ్రగ్స్ సరఫరా, హవాలా రాకెట్‌ను ఛేదించారు. నెలల తరబడి సాగిన ఈ ఆపరేషన్‌లో సేకరించిన ఆధారంతో తాజాగా 50మంది నైజీరియన్ పౌరులను అరెస్ట్ చేశారు. కిలోల కొద్ది అధిక విలువ చేసే మెతాంపెటమైన్, కొకైన్ వంటి సింథటిక్ డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ టీమ్ ఢిల్లీలోని 20 కీలక లొకేషన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్ కోసం తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రత్యేకంగా రెండు రైలు బోగీల్లో 100 మందికి పైగా సిబ్బందిని ఢిల్లీకి తరలించినట్లు తెలుస్తోంది. వారంతా వారాల తరబడి ఢిల్లీలోనే మకాం వేసి ఇంటెలిజెన్స్ అభివృద్ధి, నిఘా, దాడుల అమలులో కీలక పాత్ర పోషించారు. నోయిడా, విజయవాడ, గ్వాలియర్ పోలీసులు సైతం ఈ ఆపరేషన్లో భాగమయ్యారు. డ్రగ్ కార్టెల్ నెట్వర్క్ ఢిల్లీ నుంచి హైదరాబాద్, బెంగళూరు, గోవా, కేరళ వరకు విస్తరించి ఉన్నట్లు విచారణలో బయట పడింది. కొరియర్ విధానం, దె డ్రాప్ పద్ధతుల్లో డ్రగ్స్ సరఫరా చేసిన ఈ గ్యాంగ్ దాదాపు 2,000 మంది కస్టమర్లను గుర్తించిందని అధికారులు వెల్లడించారు. ఆహార డెలివరీ యాప్ల తరహాలో దాచిపెట్టిన కమ్యూనికేషన్ విధానాలతో ట్రాన్సాక్షన్లు జరిగేవని అధికారుల సమాచారం. డ్రగ్స్ సరఫరా వ్యవస్థను మరింత విస్తరించడానికి సెక్స్ వర్కర్లను కూడా ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ పాటు పలువురు సేల్స్ గర్ల్స్, సెక్స్ వర్కర్లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన డబ్బును స్థానిక హవాలా ఆపరేటర్ల ద్వారా దాచిపెట్టేందుకు ఈ సిండికేట్ వినూత్న పద్ధతులు అనుసరించినట్లు పోలీసులు కనుగొన్నారు.

# సిగాచీ పేలుళ్ల ఘటనలో దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు27:** సిగాచీ పేలుళ్ల ఘటనలో పోలీసుల దర్యాప్తు తీరుపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సిగాచీ పేలుళ్లపై బాబురావు అనే వ్యక్తి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సాధారణ ఘటన కాదని, 54 మంది కార్మికులు చనిపోయారన్నారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడమేంటని, ఇంత పెద్ద ప్రమాదంలో బాధ్యత ఎవరిదో ఇప్పటికీ నిర్ధారణ కాలేదా? అంటూ ఏఏజీ రజినీకాంత్ రెడ్డిని కోర్టు ప్రశ్నించింది. దర్యాప్తులో 237 మంది సాక్షులను విచారించినా ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటి వరకు ఘటనకు బాధ్యులెవరని తేల్చలేదా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఘటన జరిగితే డిఎస్పిని ఎందుకు దర్యాప్తు అధికారిగా నియమించారని ఏఏజిని సిజె నిలదీశారు. దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ఏర్పాటు చేసి ఉండొచ్చు కదా అని సిజె ప్రశ్నించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరపు న్యాయవారి వసుధా వాదనలు వినిపించారు. పేలుడు సంభవించి ఐదు నెలలు దాటినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని న్యాయవాది కోర్టుకు తెలిపారు. నిపుణల కమిటీ పరిశ్రమల నిర్వహణలో లోపాలున్నాయని తేల్చిందని, నిబం ధనలకు విరుద్ధంగా 17 టన్నుల సోడియం క్లోరైడ్ నిల్వ చేశారని కమిటీ గుర్తించినట్లు న్యాయవాది కోర్టుకు వివరించారు. పేలుడు తీవ్రతకు ఎనిమిది మంది శరీరాలు ఆనవాళ్లు లేకుండా కాలి పోయాయని న్యాయవాది వసుధా కోర్టు దృష్టికి తీసు కెళ్లారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఏఏజీ రజినీకాంత్ కోర్టుకు తెలిపారు.


**" భారత చైతన్య యువజన పార్టీ " ఒక క్రొత్త రాజకీ పార్టీగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదయ్యే ప్రక్రియలో జారీ చేయబడిన నోటీసు**

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)

తేది : 26-11-2025

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2001నకు లోబడి భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు శ్రీ రామచంద్ర బోడె గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. పార్టీ ప్రధాన కార్యవర్గములో శ్రీ రామచంద్ర బోడె అధ్యక్షులు గాను, శ్రీమతి పి. సుశీల బాయి సాధారణ కార్యదర్శి గాను మరియు శ్రీమతి పాల శ్రీలత కోశాధికారి గాను వ్యవహరించెదరు. సదరు పార్టీ నమోదుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము మొదటి అంతస్తు, క్రొత్త విభాగాధిపతుల భవనము, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ఎదురుగా, ఎం.జి.రోడ్, విజయవాడ - 520010, ఆంధ్రప్రదేశ్ వారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమి రానియెడల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు భారత చైతన్య యువజన పార్టీని ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

శ్రీ రామచంద్ర బోడె
అధ్యక్షులు - భారత చైతన్య యువజన పార్టీ


# టిటిడి మార్కెటింగ్ జిఎం అరెస్టు

>> విషయం విదితమే. ఇంకా మరోకోణంలో రెండువారాల క్రిందట టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పూర్వ పిఎ చిన్నఅప్పన్నను అరెస్ట్‌చేసిన సిట్ కీలక సమాచారం సేకరించడం, ఆ తరువాత సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని విచారణ చేయడం జరిగిపోయింది. ఇప్పుడు టిటిడి వర్గాల నుండి మార్కెటింగ్ జిఎంను అరెస్ట్‌చేసిన సిట్ మరీ ఈనెలాఖరుకు ఇంకెవరినీ అరెస్ట్ చేయనుందనేది టిటిడిలో సంచలనంగా మారింది. కల్తీనెయ్యి బాగోతంలో పోటు విభాగంపై కూడా ఆరోపణలు వెల్లువెత్తిన దరిమిలా అప్పటి పోటు అధికారులకు అరెస్ట్‌ల భయం పట్టుకుంది. టిటిడిలో ఒక్క నెయ్యిసరఫరాకు సంబంధించి మాత్రమేగాక ముడిపదార్థాలు, ఆహారపదార్థాలు, పప్పులు, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు వంటి సరుకులు కొనుగోలుకు మార్కెటింగ్ విభాగం నుండి టెండర్ ప్రతిపాదనలు తయారుచేసి టిటిడి ఇఒకు, జెఇఒకు ఫైల్ పంపుతారు. దీన్ని పరిశీలించిన టిటిడి ఉన్నతాధికారులు అనంతరం టిటిడి బోర్డు ఆమోదం పొందుతారు. ఈ కొనుగోళ్లు నాణ్యతగా ఉండేలా, సరసమైన ధరలకు కొనుగోలుచేసేందుకు మార్కెటింగ్ విభాగం అధికారులతోబాటు బోర్డు సభ్యులను కొనుగోళ్ల కమిటీలో నియమించి అంతా సజావుగా జరిగేలా చూస్తారు. మార్కెటింగ్ విభాగంలో కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతోబాటు నాణ్యతలేని నెయ్యి సరఫరాకు ఈయన సహకరించారనేది ఆరోపణలు. అయితే 2019-2024 సంవత్సరం మధ్యకాలంలో ఐదేళ్లలో అప్పటివైసిపి ప్రభుత్వం హయాంలోని వైసిపి బోర్డులో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, కొందరు బోర్డు సభ్యులు కీలకంగా అధికారం చలాయించారనేది టిటిడి ఉద్యోగుల్లో వినిపించిన వ్యాఖ్యలు. ఇదే నేపథ్యంలో శ్రీవారి లడ్డూల తయారీకిఅవసరమైన నెయ్యి సరఫరా చేసేలా అప్పటి బోర్డులో పెద్దలు ఉత్తరాఖండ్‌లో ఉన్న బోలేబాబాడెయిరీ, తమిళనాడులోని ఎఆర్ డెయిరీ, తిరుపతి జిల్లా పునబాకలోని వైష్ణవీ డెయిరీ, ఉత్తరప్రదేశ్‌లోని మాల్‌గంగ డెయిరీలకు, ప్రుడెన్షియల్ ఆగ్రోఫుడ్స్ డెయిరీల నుండి 1.61కోట్ల కిలోల నెయ్యి కొనుగోలుచేసినందుకు 250 కోట్ల రూపాయలు వరకు టిటిడి నగదు చెల్లించింది. ఇందులో 68లక్షల కిలోల నెయ్యి కల్తీజరిగినట్లు అధికారులు గుర్తించారు. తిరుమల ఆలయంలో పోటులో లడ్డూల తయారీకి రోజుకు 12వేల కిలోల నెయ్యి వినియోగం జరుగుతుంది. కల్తీనెయ్యి సరఫరా జరిగినా పరీక్షల ద్వారా తెలుసుకుని వెనక్కుపంపాల్సిన టిటిడి మార్కెటింగ్ విభాగం ఎందుకు మౌనం వహించిందనేది ఇప్పటికీ అర్థంకాని సమస్య. అంతేగాక మార్కెటింగ్ విభాగం, పరిశోధనశాల అధికారులపై ఒత్తిడి చేసిన అప్పటి బోర్డులో పెద్దలు, ఉన్నతాధికారులు ఎవరనేది కూడా ఇప్పుడు మార్కెటింగ్ జిఎం సుబ్రమణ్యంను సిట్ విచారణ చేసి కీలక సమాచారం రాబట్టనుంది. ఈ కేసు దర్యాప్తు దాదాపు చివరిదశకు చేరుకోవడంతో సిట్ అధికారుల బృందం దూకుడు మరింత పెంచింది.

**నెలాఖరులోపు నెక్స్ అరెస్ట్‌లు ఎవరో?**

తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా జరిగిన సంచలన వ్యవహారంలో ఇప్పటికే 10మందిని పాత్రధారులను అరెస్ట్‌చేసిన సిబిఐ సిట్ అధికారుల బృందం గురువారం మార్కెటింగ్ జిఎంను అరెస్ట్ చేయడంతో నెలాఖరులోపు సూత్రధారులను అరెస్ట్‌చేయనుందనేది టిటిడిలో పెద్ద చర్చ మొదలైంది. టిటిడిలో ఎలాంటి నిధులు మంజూరుచేయాలన్నా, టెండర్లు పిలవాలన్నా, ఆ టెండర్లు ఏ సంస్థకు అప్పగించాలనే విషయాలపై అధికారులు ప్రతిపాదనలు తయారుచేసేలా టిటిడి ఉన్నతాధికారులు, బోర్డులో ఛైర్మన్, కొందరు సభ్యులు కీలకం. అలాంటిది 2019-24 మధ్య కాలంలో నెయ్యి సరఫరాకు టెండర్లు ఆమోదించిన కీలక సభ్యులు, అధికారులు ఇప్పుడు తెరపైకి రానున్నారు. సిట్ చిన్నఅప్పన్నను కూడా కస్టడీకి తీసుకుని అవసరమైన సమాచారం రాబట్టిందనేది తెలిసింది. ఇప్పటికే ఈకల్తీనెయ్యి సరఫరా, వినియోగించి లడ్డూల తయారీలో సిట్ అధికారులు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని విచారణ చేసినా పరస్పరం అటు బోర్డుపై ఇటు అధికారులపై వాదనలు వినిపించారనేది సిట్ రాబట్టిన కీలక విషయాలు. మరీ ఈ నేపథ్యంలో మలివిడతగా ఆ ఇద్దరు కీలక వ్యక్తులను మూడురోజుల్లో మళ్లీ విచారణ చేస్తే ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనేది కూడా టిటిడి వర్గాలను కలవర పెడుతోంది.

28-11Pg3exHMNWJQEV.qxd:28-11Pg3exHMNWJQEV.qxd 1/1/02 7:52 AM Page 1

సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

28-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 297 పేజీలు: 16 వెల: 6.50



గురువారం మంగళగిరిలో పౌర గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

## మంగళగిరిలో మోడల్ గ్రంథాలయం

### రూ. 1.72 కోట్లతో ఆధునీకరణ, ప్రారంభించిన మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. మంగళగిరి పట్టణం శివాలయం వద్ద రూ.1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. లైబ్రరీ ఆధునీకరణకు సిఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ.90 లక్షలు, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ రూ.42 లక్షలు, నోవో ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 లక్షలు అందించారు. లైబ్రరీ గ్రౌండ్ >>2

# దేవతల రాజధానిగా అమరావతి

**తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానం ప్రారంభిస్తే, నేను ప్రాణదానం చేపట్టా..**

**వెంకటేశునికి అప్రతిష్ట తెచ్చే పనులు చేయం, చేయనివ్వను**

**వెంకటపాలెంలో బాలాజీ ఆలయ రెండో ప్రాకారం అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన సిఎం చంద్రబాబు**

**మొదటి దశలో రూ. 140, రెండోదశలో రూ. 120 కోట్ల పనులు**



గురువారం వెంకటపాలెం వెంకటేశ్వరాలయ విస్తరణ పనుల శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి అపవిత్రత కలిగించే పని తాను చేయను, ఎవరినీ చేయనివ్వనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేవతల రాజధాని ఎలా ఉంటుందో అదే నమూనాతో ఎపి రాజధాని అమరావతి ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, పవిత్ర కార్యక్రమానికి రైతులు సహకరించారని అభినందించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాళెం వేంకటేశ్వరస్వామివారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ సిఎం చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాలకు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హోమం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు.

మొదటగా సిఎం నారా చంద్రబాబునాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంఅర్చకుల వేద మంత్రాలు, మంళవాయిధ్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ముఖ్యమంత్రి పునాదిరాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ద్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి అనంతరం ముఖ్యమంత్రి అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తర్వాత సిఎం ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్క >>2

**జీర్ణోద్ధరణ స్థితిలోని ఆలయాలకు పూర్వవైభవం: సిఎం చంద్రబాబు** 7లో

## ఎంపి మిథున్‌రెడ్డికి ఎసిబి కోర్టులో ఊరట

### పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యేందుకు అనుమతి



**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో నిందితునిగా ఉన్న వైఎస్సార్సీ ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టులో కాస్త ఊరట లభించింది. పార్ల మెంటు సమావేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 1 నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు అను మతి ఇవ్వాలంటూ మిథున్ రెడ్డి ఎసిబి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై గురువారం ఎసిబి కోర్టు విచారణ జరిపింది. ఇరువైపుల వాదనలువిన్న కోర్టు.. ఎంపి మిథున్ రెడ్డి పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై కూడా ఎసిబి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డికి జైలులో సౌకర్యాలు కల్పించాలని కోర్టు ఆదేశించింది.

# 'రాజధాని' నోటిఫికేషన్ ఇవ్వండి



గురువారం అమరావతి రైతులతో త్రిసభ్య కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**కేంద్రాన్ని ఇప్పటికే కోరినట్లు వెల్లడించిన సిఎం చంద్రబాబు**

**కేపిటల్ గెయిన్స్ పొడిగింపులపై కేంద్రంతో చర్చిస్తాం**

**రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత**

**అమరావతి రైతులతో సమావేశంలో ముఖ్యమంత్రి**

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిని రాజధానిగా గుర్తించాలని ఇప్పటికే కేంద్రాన్నికోరామని.. ఈ అంశంపై కేంద్రంతో మరోసారి చరిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ గడువును మరికొంత కాలం పాటు పొడిగించే అంశంపైనా కేంద్రంతో మాట్లాడతామని చెప్పారు. గురువారం రాజధాని రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలోని ఐదో బ్లాకులో సమావేశమయ్యారు. రైతుల తమకున్న సమస్యలను వివరించారు. ఈసందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'జరీబు, గ్రామకంతాలు, లంక భూములు, రిటర్నబుల్ ప్లాట్లల్లో మౌలిక సదుపాయాల కల్పనపై రైతుల అభిప్రాయాలు నా దృష్టికి వచ్చాయి. లంక భూములను పూలింగ్ తీసుకోవడానికి అనుమతి ఇచ్చాను. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ముందుగా త్రిసభ్య కమిటీతో చర్చించండి. అవసరమైతే నేనూ మీతో మాట్లాడతాను. ఇకపై రెగ్యులర్‌గా అమరావతి రైతుల సమస్యలపై సమీక్షిస్తాను" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**రైతులకు అన్ని చెప్పాలి... మనస్సు విప్పి మాట్లాడుతున్నా**

"రైతులతో మనస్సు విప్పి మాట్లాడాలి... కాబట్టి అన్ని చెబుతున్నా. అమరావతే రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఉండాలి. రాజధాని అభివృద్ధి చెందాలి.. ఇక్కడ జరిగిన అభివృద్ధి ఫలాలను రాజధాని రైతులే ముందు అందుకోవాలి. అమరావతి ప్రాంతానికి.. రాజధాని రైతులకు న్యాయం చేయడం నా బాధ్యత. నా హయాంలో ఎప్పుడూ భూసేకరణలో ఇబ్బందులు రాలేదు. భూముల ధరలు పెరగబోతున్నాయి.. రిటర్నబుల్ ప్లాట్లను రైతులు అమ్ముకోవద్దు. తిరుమల తరహాలో అమరావతి ఆలయాన్ని అభివృద్ధిచేస్తాం. బిట్స్‌పిలానీ, క్వాంటం వ్యాలీ ఏర్పాటవుతున్నాయి. అద్భుతమైన అభివృద్ధి జరగబోతోంది. తిరుపతి సమీపంలో 5వేల ఎకరాలు ప్రభుత్వానికి లభించింది. అక్కడ ఎరో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలో ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. రెండో విడతలోనూ ల్యాండ్ పూలింగులో భూములు తీసుకుని అభివృద్ధి చేద్దామని చూస్తున్నాం. రైతులు చెప్పే ఏ సమస్యనైనా వీలైనంతవరకు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అలాగే అందరూ కలిసికట్టుగా ఉండాలి. ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం" అని సీఎం చెప్పారు.

సిఎంతో సమావేశం సందర్భంగా రైతులు మాటాడుతూ "రాజధానికోసం జెఎసిలు ఏర్పాటు చేసుకుని ఉద్యమించాం. ఇక అమరావతి డెవలాప్మెంట్ అసోసియేషన్ ఏర్పాటుచేసుకుంటాం. రెండో విడత భూ సమీకరణకు పూర్తిగా సహకరిస్తాం. సిఎం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే మాకూ మేలుజరుగుతుంది. ల్యాండ్ పూలింగ్ ఇవ్వనివారిని పిలిపించి మాట్లాడితే సమస్య త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఎఫ్ఎస్ఐ పెంపు వల్ల కలిగే లాభనష్టాలను వివరించే బాధ్యత సిఆర్‌డిఏ తీసుకోవాలి. రైతులకు కొన్ని అంశాల్లో సరైన అవగాహన లేదు. ఏదైనా ఇబ్బంది అయితే నష్టం రైతులకేకలుగుతుంది" అనిసిఎంతో చెప్పారు.

## సంజయ్ సస్పెన్షన్ 6 నెలలు పొడిగింపు



**విజయవాడ, నవంబరు 27, ప్రభాత వార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్‌పై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్‌పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఎసిబి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈకేసులో అరెస్టయిన సంజయ్..ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

## 3 కొత్త జిల్లాల నోటిఫికేషన్లు జారీ

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు జిల్లాలతోపాటు ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు మంగళవారం ఆమోదం తెలిపారు. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరంజిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒకమండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి >>2



## నైరుతి బంగాళాఖాతంలో 'ద్విత్వాహ్' తుఫాన్

**చిత్తూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం**

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడింది. పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 640 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకు దక్షిణ ఆగ్నేయంగా 730 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమైంది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న తీవ్ర వాయుగుండం మరికొన్ని గంటల్లో తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి 'ద్విత్వాహ్' తుఫానుగా వాతావరణ శాఖాధికారులు నామకరణం చేసారు. 48 గంటల్లో నైరుతి బంగాళా >>2

# టిటిడి మార్కెటింగ్ జిఎం అరెస్టు

**దర్యాప్తు చివరి దశలో సిట్ మరింత దూకుడు**



గురువారం టిటిడి మార్కెటింగ్ జిఎం సుబ్రమణ్యంకు రుయాలో వైద్యపరీక్షలు (ఇన్‌సెట్ సుబ్రమణ్యం)

**సుబ్రహ్మణ్యం అరెస్టుతో కదులుతున్న కల్తీ నెయ్యి డొంక**

**నాలుగు రోజుల్లో మరికొందరు అరెస్టయ్యే అవకాశం**

**అరెస్టు భయంలో అప్పటి పోటు అధికారులు**

**తిరుమల, నవంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్నలడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా, వినియోగించారన్న పాపంలో కీలకంగా బాధ్యుడైన టిటిడి మార్కెటింగ్ విభాగం (కొనుగోళ్లు)జిఎం కె. సుబ్రమణ్యంను గురువారం సాయంత్రం సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతిలోని ఎన్జీఓకాలనీలో నివాసముంటున్న ఆయన్ను టిటిడి భవనంనుండి అరెస్ట్‌చేసి రుయాకు తరలించారు. రుయా ఆస్పత్రిలో ఆయనకు వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం ఆయన అరెస్ట్‌ను టిటిడి అధికారులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈరాత్రికి నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరుపరిచారు. కల్తీనెయ్యి బాగోతంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జనవరి నుండి దర్యాప్తు చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు తాజాగా మార్కెటింగ్ జిఎంఅరెస్ట్‌తో మొత్తం పదిమందికి చేరింది. అయితే అధికారవర్గాల వైపునుండి మార్కెటింగ్ జిఎం అరెస్ట్ తొలిగా నమోదవడం విశేషం. ఈ కేసులో ఇప్పటివరకు పలుకోణాల్లో విచారణ చేసిన సిట్ బృందం నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వ్యాపారులను మాత్రమే అరెస్ట్ చేసిన >>2

## పౌరసత్వానికి 'ఆధార్' రుజువు కాదు: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ సర్వే నిర్వహిస్తోంది. ఇటీవల బీహార్‌లో చేపట్టి విజయవంతంగా ఎన్నికలుముగిశాయి. త్వరలో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్‌లో జరిగే రాష్ట్రాలపై ఎన్నికల సంఘం దృష్టిపెట్టింది. ప్రస్తుతం ప్రత్యేక ఓటర్ సర్వే నడుస్తోంది. ఇంకోవైపు ఎస్ఐఆర్ నిలిపివేయాలంటూ మూడు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధార్‌కార్డుతో చొరబాటుదారులను ఓటర్లుగా గుర్తించడమేంటి? అని ప్రశ్నించింది. ఆధార్‌కార్డుఅనేది పౌర సత్వానికి రుజువుకాదని వ్యాఖ్యానించింది. ఆధారు కార్డు అనేది కేవలంసంక్షేమ ప్రయోజ నాలు పొందడానికేనని తెలిపింది.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే అజెండా

**టిడిపిపి సమావేశంలో ఎంపీలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**పార్లమెంట్‌లో రాష్ట్ర అంశాలు ప్రస్తావించండి**

**ప్రాజెక్టులకు అనుమతులు, రైతు సమస్యలకు పరిష్కారం ముఖ్యం**

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యధిక యువ పార్లమెంటేరియన్లు కలిగిన పార్టీ టిడిపి అని, ఈ యువ శక్తి పార్లమెంట్ వేదికగా రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాల్సిన అవసరం ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం నారా చంద్రబాబునాయుడు టిడిపి ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సేవ చేయడమే టిడిపి ఐడియాలజీగా పేర్కొన్న సిఎం... రాష్ట్రాభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఎంపీలు అంతా సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సి వ్యూహంపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. మొంథా తుఫాన్ నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని చెప్పారు.

కృష్ణా-గోదావరి జలాల్లో రాష్ట్ర వాటా, గోదావరి ట్రైబ్యునల్, సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలని ఎంపీలకు సూచించారు. వంశధార-గోదావరినల్లమల సాగర్ అనుసంధానం, వెలిగొండ, ఉత్తరాంధ్ర జల ప్రాజెక్టులు ఇవన్నీ రాష్ట్ర భవిష్యత్‌ని నిర్ణయిస్తాయని... నీటి భద్రతే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు. పోలవరం ప్రాజెక్టును 2027 జూన్‌లో జాతికి అంకితం చేసేందుకు కేంద్ర సహకారాన్ని కోరాలన్నారు. పత్తి, మొక్కజొన్న, అరటి ధరల పతనం, సీసీఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని ఎంపీలకు సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు పంటల మార్పిడికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు ఆకట్టుకునేలా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

సమావేశంలో సిఎం మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీ, గ్రీన్‌హైడ్రోజన్, డేటా సెంటర్లకు అవసరమైన శక్తి వసతులపై కేంద్ర సహాయం సాధించాలి. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కులు, 4బి-5బి కనెక్టివిటీ, క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలి. విశాఖ-విజయవాడ మెట్రో రైలు, విశాఖ-తిరుపతి-అమరావతి ఎకనామిక్ రీజియన్స్, భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖ రైల్వే జోన్,వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌వంటి అంశాలపై కేంద్రంతో చర్చలు జరపాలి. పిపిపి మోడల్‌లో తీసుకొస్తున్న మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆస్తులేనని, 70 శాతం సేవలు ఉచితమని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. ప్రతిపాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, విద్యార్థుల్లో ఆవిష్కరణలనుప్రోత్సహించే కార్యక్రమాలపై ఎంపీల సహకారం అవసరం అన్నారు.

## మెడికల్ కాలేజీల్లో ఇడి సోదాలు

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీల్లో అవినీతి, అక్రమాలు భారీ ఎత్తున చోటు చేసుకుంటున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీలపై ఈడీ అధికారులు గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) పీజీ సీట్ల కేటాయింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ సభ్యులతోపాటు మెడికల్ కాలేజీల ప్రతినిధులను సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అనంతరం తాజాగా ఈడీ అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి ఈ దాడులు నిర్వహించారు,దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో సోదాలను ఈడీ అధికారులు చేపట్టారు.

28 -11 pg4.qxd:28 -11 pg4.qxd 1/1/02 6:04 AM Page 1




దుఃఖం అనేది శిక్ష కాదు. సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే.

న-గోథె

# చుక్కల్లో ధరలు

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం' మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నా యేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నది.నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నంకానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ఇటు కేంద్రంలోకానీ, రాష్ట్రాల్లో కానీ పాలకులు ఈ ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ప్రధానంగా నల్లబజారు వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరిగినప్పుడు వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. నిబంధనలు విధించారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ రాజకీయ జోక్యం మితిమీరిపోతున్నది. తమ సిఫారసులకు, రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరిగిమాన్యాలను పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైనా నేడు పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పాలి. బిల్లు, బెల్లు అనే తీరులో వ్యవహరించేవారే ఎక్కువైపోయారు. మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో ఇంకొందరు రాజకీయ నాయకులు మమేకం అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులకుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారం చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతుంది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పక తప్పదు. కొందరు బడా వ్యాపారులు మరికొందరు రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల ఖర్చుకు చందాలు ఇవ్వని తప్పని పరిస్థితి. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించడక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేమనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం పప్పుదినుసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరో రెండు,మూడు నెలల వరకు కొత్త పంటలు వచ్చే అవకాశంలేదు. ఖరీఫ్‌లో పప్పుదినుసులతోపాటు వాణిజ్యపంటలు కూడా అధిక వర్షాలతో బాగా దెబ్బతిన్నాయి. యాసంగి పంట దిగుబడులు వస్తే తప్ప పప్పుదినుసులు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. అందుకే మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు కూడా అభిప్రాయపడుతున్నారు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనెలవంటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. నియంత్రణ, పర్యవేక్షణ కమిటీలు సమీక్షలతో కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగు రకరకాల కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. దీనికితోడు విడవని వర్షాలు కూడా భారీ నష్టాన్ని చేకూర్చాయి. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారస్తులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపు లేకపోవడం దురదృష్టకరం. ఇక కూరగాయల సాగు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగరాలకు, పట్టణాలకు, చివరకు మండల కేంద్రాలకు దగ్గరల్లో కూరగాయలు సాగవుతున్న భూములు ప్రస్తుతం ఇండ్ల ప్లాట్లుగా మారిపోయాయి.ఒక్క తెలంగాణ రాష్ట్రంలో చూసుకున్నా లక్షలాది ఎకరాలు మరో యాభైయేళ్లకు సరిపోయే విధంగా ఇళ్ల ప్లాట్లు చేసే శారు. దీనికితోడు ప్రభుత్వం నుండి కూరగాయల సాగుకు అందించే ప్రోత్సాహకాలు కనుమరగైపోయాయి. మార్కెట్ మాయాజాలంలో కూరగాయల సాగు రైతులు బలైపోతున్నారు. దీంతో ఆ సాగుకు మంగళంపాడారనే చెప్పొచ్చు. ఫలితంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బీదాబిక్కే కాదు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టుకోవాలో తోచని నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు. నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదేసమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

భయం వలన పొందే ఆధిపత్యం కన్నా, అభిమానంతో పొందే బానిసత్వం మిన్న.



మహాత్మా గాంధీ

అనేక విత్తనాలను విత్తడం ద్వారా నేల ఏ విధంగా సారవంతమవుతుందో అలాగే రకరకాల విషయాలను పరిశీలించడం ద్వారా మనసు వికసిస్తుంది.



జెఫర్‌సన్

# ప్రజావాక్కు



### అభివృద్ధి దిశగా కీలక అడుగు

**అదిలాబాద్‌లో** కొత్త విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను డిసెంబరు 14నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం, ప్రాంతీయ అభివృద్ధికిదారితీసే ముఖ్యమైన పరిణామంగా పరిగణించాలి. మొత్తంగా700ఎకరాల భూమిసేకరణకు సూచనలు ఇవ్వడం,ప్రాజెక్ట్ అమలులోప్రభుత్వం చూపుతున్న దృఢసంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు కలగటం వంటి అంశాలను పరిగణించినప్పుడు విమానాశ్రయ అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకసారి విమానాశ్రయం ఏర్పాటు అయితే ఈ ప్రాంతం రవాణా, వర్తకం, పెట్టుబడులు, ఉపాధి వంటి అనేక రంగాల్లో వేగంగా ఎదగగలదు. ప్రభుత్వ చురుకుదనం, సమయపాలన, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ ఈ మూడు అంశాలు సమన్వయంగా నడిస్తే ఈప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకు ఒక కొత్త దిక్సూచి కావొచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### విద్యార్హతలు అవసరం

**త్వరలో** తెలంగాణా రాష్ట్రంలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజా ప్రతినిధులకు విద్యార్హతాలు అవసరం. వార్డ్ మెంబెర్, సర్పంచ్,ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలకు పదవతరగతి, ఇంటర్మీడియట్,డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యుయేషన్, వంటి విద్యాఅర్హతలను ప్రజా ప్రతినిధులకు నిర్ణయించాలి. ఎలక్షన్ కమిషన్ ఈ విషయం అమలు చేయాలి. విద్యావంతులునిరుద్యోగసమస్యలు ఎదురుకొంటున్నారు. వీరిలో చాలా మంది ప్రజాసేవ చేయాలనీ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం కోసం విద్య అర్హత చాలా ఉపయోగంగా ఉంటుంది.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### నిబంధనలు విధించాలి

**ఒకప్పటి** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన కర్నూల్ దిన, దినాభివృద్ధి చెందుతుంది.ఇటుతెలంగాణ, అటు కర్ణాటక వారు తరచుగా కర్నూల్‌కు ప్రయాణం చేస్తుంటారు. అయితే కర్నూల్‌లో కూడా ట్రాఫిక్ బాగా పెరిగిపోతుంది. ఇక్కడ చలా హాస్పిటల్స్ తోపాటు, విద్యాలయాలు కూడా ఉన్నాయి7సీట్ల ఆటోలను ఇప్పటికే నిషేధించారు.

- షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

### మహిళా రిజర్వేషన్ అమలు వాయిదా!

**మహిళారిజర్వేషన్** చట్టం (106వ రాజ్యాంగ సవరణ, 2023) ఆమోదం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక మైలురాయి. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, ఢిల్లీ అసెంబ్లీలలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలని ఈ చట్టం నిర్దేశించినప్పటికీ, దాని అమలుకు అవసరమైన జనగణన, నియోజకవర్గ పునర్విభజన (డిలిమిటేషన్) ఇంకా పూర్తికాలేదు. చట్టం అమలును వాయిదా వేస్తున్న పరిస్థితుల నేపథ్యంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని సమాధానం కోరుతూ నోటీసులు జారీ చేయడం, ఈ వ్యవహారానికి ఉన్న అత్యవసరతను మళ్లీ ముందుకు తెచ్చింది. భారతీయ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం ఇంకా పరిమితంగానే ఉంది. పార్లమెంటులో సగటు మహిళా ప్రాతినిధ్యం 15 శాతం కంటే తక్కువగా ఉండటం,జనాభాలో సగంమంది మహిళలున్న దేశానికి అసంబద్ధం. డిలిమిటేషన్ పూర్తయ్యాకే రిజర్వేషన్ అమలు చేయాలన్న నిబంధనం సాంకేతికంగా సరైనదే కానీ, దీన్ని అనంతంగా వాయిదా వేయడం ప్రజాస్వామ్య సమానత్వానికి నష్టం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చిరుద్యోగులకు ఓ గొప్పవరం

**రాష్ట్రంలోని** కూటమి ప్రభుత్వం ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణ పథకం వల్ల పేద, మధ్యతరతగి మహిళలు రవాణా ఛార్జీలకు అయ్యేమొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారు. ప్రయాణాల సమయంలో ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల బేరమాడే అవసరం ఉండదు. దినసరి కూలీ పనులకు వెళ్లే మహిళలు, వివిధ షాపుల్లో, చిన్నచిన్న వ్యాపార సంస్థల్లో చిరుద్యోగులుగా చేసే మహిళలు, ఇలా పేద మధ్యతరగతి వర్గాల వారికి రవాణా ఖర్చులు లేకుండా ఈ పథకం ఎంతో ఉపయుక్తంగాఉంది.తద్వారాఆర్థికంగా కొంత ఆదా అవుతుంది.

-కాట్రగడ్డ వెంకట్రావు నాయుడు, మచిలీపట్నం

### డిజిటల్ ఐడి తప్పనిసరి

**యునైటెడ్** కింగ్డంలో ప్రజలు డిజిటల్ ఐడిని వ్యతిరేకిస్తూ ఉద్యమం చేయడంతో ప్రభుత్వం డిజిటల్ ఐడి ఐచ్ఛికమని ప్రకటించడం జరిగింది. ఉద్యోగస్తులు మాత్రం తప్పనిసరిగా డిజిటల్ ఐడి తీసుకోవాలి. ప్రజలు సంఘటితంగా ఉద్యమించడం ద్వారా ప్రభుత్వ విధానాలను మార్చగలరని ఈ సంఘటన నిరూపించింది. డిజిటల్ ఐడి తప్పనిసరి. ప్రజలు ఐక్యంగా ఉద్యమిస్తే ఏదైనా సాధించవచ్చు.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తరగతి గదికి దూరమవుతున్న ఉపాధ్యాయుడు!

**సాంకేతికతపై అతిగా ఆధారపడుతున్నారు. డిజిటల్ టూల్స్,యాప్‌లు, స్మార్ట్ బోర్డులు, స్మార్ట్‌క్లాస్ రూములు దర్శనమిస్తున్నాయి. మానవ స్పర్శ లోపించి యాంత్రికత కేంద్రీకృతమైంది. బోధనలో స్వేచ్ఛ కల్పించనంత కాలం ఉపాధ్యాయుడి బోధనాకౌశల్యం పెరిగే అవకాశం లేదు. అతడు అనేక ప్రయోగాలు చేస్తూ వాటిలో ఉత్తమమైన దానిని తానే గుర్తించి ఉపయోగించి విద్యార్థులకు మరింత నేర్పుతో, కౌశల్యంతో, పట్టుదలతో ప్రభావవంతంగా బోధించగలుగుతాడు కానీ ఉన్నతాధికారులు అందుకు ఒప్పుకోరు. తమ ఫార్మాట్‌లోనే తమ మూసలోనే బోధించాలనేదే వారి సూత్రం. ఈ ప్రయోగాలు ఉపాధ్యాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అతని స్వేచ్ఛను హరిస్తున్నాయి. మొత్తంగా అతడికి బోధనపై ఉన్న ఆసక్తిని తగ్గిస్తున్నాయి.**

శ్రీ శ్రీ కుమార్

ఉపాధ్యాయుడిని బోధనను విడదీసి చూడలేము. బోధన అతడి ప్రాథమిక విధి. బోధనలోనే ఉపాధ్యాయుడికి నిజమైన సంతోషం లభిస్తుంది. సమాజమే అతడి సర్వస్వం, పాఠశాల అతడి ప్రపంచం తరగతి గది అతడి తరగని నిధి. విద్యార్థులే విడదీయలేని లోకం. వారి అభివృద్ధి మాత్రమే అతడి పరమావధి. వారు ప్రయోజకులైతే అతడి సంతృప్తికి అవధులు ఉండవు. అతడి అంతరంగం నిండా విద్యార్థులు నిండి ఉంటారు. ఇలాంటి ఉపాధ్యాయుడు నేడు బోధనకు ఒక రకంగా చెప్పే వృత్తికి కూడా దూరం అవుతున్నాడు. ఇది మనం చూస్తున్న వాస్తవం, చేదు నిజం. ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టమైన విషయం. ఆ వృత్తిని ఇష్టపడి చాలామంది ఎన్నుకుంటున్నారు. కానీ కొద్ది కాలానికి వారు ఆ వృత్తిని వీడిపోతున్నారు. నిరుద్యోగులుగా కూడా ఉండటానికి జీవితంలో అనిశ్చితిని ఎదుర్కొనడానికైనా వారు సిద్ధపడుతున్నారు కానీ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడంలేదు. రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. అంటే ఏదో అలసట, అసంతృప్తి, నిరాశ వారిని ఆవహించినట్లు స్పష్టం అవుతుంది. ఈ రకమైన పరిస్థితులు ఎందుకు నెలకొన్నాయో ఒక లోతైన అధ్యయనం చేయవలసి ఉంది. యునెస్కో తన అధికారిక పత్రిక 'ప్రాస్పెక్ట్స్' లో విద్యపై జరిగే త్రైమాసిక సమీక్షలో 'ఉపాధ్యాయులు ఎటు పోతున్నారు?' అంటూ ప్రశ్నించింది. యునెస్కో ఈ రకమైన ఉపాధ్యాయ వలస ధోరణిని రెండు దశాబ్దాల క్రితమే గమనించింది. ప్రపంచంలోని అనేక ఖండాల్లో జరిపిన సర్వేల్లో గొప్ప అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు ఈవృత్తిపై ఉన్న అసంతృప్తి, ఇందులోని శూన్యతను గూర్చిన ఫలితాలను చర్చించింది. వారు ఈ వృత్తితో రాజీపడలేక రాజీనామా చేస్తున్నారు. ఈ సర్వే ఈ వృత్తిలోని నిశ్శబ్ద సంక్షోభానికి రకరకాల కారణాలను గుర్తించింది. అందులో కొన్ని అంశాలు పాఠశాల తరగతిగది పరిస్థితులకు సంబంధించినవి అయితే మరికొన్ని పాఠశాలలో విద్యార్థి ప్రవర్తనను ప్రభావితం చేసే గృహ వాతావరణం వంటివి. భారతదేశంలో ఈ దిశగా అర్థవంతమైన అధ్యయనాలేవీ జరిగిన దాఖలాలు లేవు. ఉపాధ్యాయులు ఎంతసేపు తమ వృత్తిపరమైన జీవితాలను ఇబ్బంది పెడుతున్న అంశాల గురించి మాత్రమే చర్చించుతారు. వారి నుండి వచ్చే ముఖ్యమైన ఫిర్యాదు ఉన్న తాధికారుల ఒత్తిడికి, ఆగ్రహానికి తాము నిస్సహాయంగా పనిచేస్తున్నామని భావన. కొంతమంది ఈ విషయమై తప్పుగా అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతాధికారుల ఒత్తిడి ఆకాంక్షలు ఉన్నాయనుకుంటే పొరపాటు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో యాజమాన్యాల ఒత్తిడి వారికుండే ఫలితాలపై ఆశలు ఉపాధ్యాయుల మనసులపైపనిచేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వృత్తిపరమైన స్వయం ప్రతిపత్తిని కోరుకోవడం అత్యాశ అవుతుంది. అది అన్ని యాజమాన్యాలలో కూడా తిరస్కరించబడుతుంది. అంటే ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేదు లేదా ఇవ్వరు అనేది వాస్తవం. అది యాజమాన్యాలకు లేదా ఉన్నతాధికారులకు ఇష్టం లేని విషయం. ఇంతవరకు మనం యాజమాన్యాల కోణం నుండి చూడగా ఉపాధ్యాయుల పరిస్థితిని ఇతర కోణాల నుండి కూడా అధ్యయనం చేయాలి. వారిని తరగతి గదికే పరిమితం చేస్తే వారు విద్యార్థి బౌద్ధిక వికాసానికి బాధ్యత వహిస్తారు. కానీ వారిని బోధనేతర పనులకు వినియోగించడం సర్వసాధారణమై పోయింది. బోధన వారి వృత్తిపరమైన జీవితంలో అతి చిన్నభాగం కాగా ఇతర పనులు సింహభాగాన్ని ఆక్రమించాయి. తరచుగా పై అధికారుల నుండి వచ్చే రకరకాల ఫార్మాట్లు నింపి పంపడం వారికి నిత్యకృత్యమైపోయింది. ఉపాధ్యాయులు బోధన కంటే నివేదికలు ఫారంలో డేటాను అప్లోడ్ చేయడంలో ఎక్కువగా నిమగ్న



మవుతున్నారు. ఫొటోలు పంపడం, సాక్ష్యం ఇవ్వడం లాంటివి వారి దైనందిన జీవితంలో భాగమయ్యాయి. తరగతి గదిలో కంటే కంప్యూటర్ స్క్రీన్ ముందు గడిపే సమయం పెరిగింది. అర్థంపర్థం లేని శిక్షణలు అవి కూడా పాఠశాలలు చాలా చక్కగా జరుగుతున్న కాలంలో ఉపాధ్యాయులు ముఖ్యంగా సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో నిమగ్నమైనప్పుడు వారిని శిక్షణల పేరుతో శిక్షలకు గురిచేస్తారు. అందులో కొత్తగా నేర్పేదిఏమీ ఉండదు, నేర్చుకునేది అంతకన్నా ఉండదు. శిక్షణా కాలం చివరన ఫీడ్ బ్యాక్ పేరున ఇచ్చే ఫారాలలో చాలా గొప్పగా ఉపయోగపడే శిక్షణగా బలవంతంగా రాయించుకుని పంపిస్తారు. ఇక ప్రభుత్వాలకు గుర్తొచ్చినప్పుడల్లా సర్వేలు నిర్వహించాలి. అందుకు ఉపాధ్యాయులే తగిన వ్యక్తులు. సర్వేలు ఎలా నిర్వహించాలో శిక్షణ సర్వేలకు కూడా అంతుండదు. ఇక ప్రజాస్వామ్య పరిరక్షణ మూల స్తంభాలలో ముఖ్యమైనది ఎన్నికలు. ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయులు అత్యవసరం. ఎందుకంటే వీరికి సహనం ఎక్కువ.నోరు మూసుకొని తిండి తిప్పలు మాని ఉద్యోగ ధర్మం పేరు మీద అర్ధరాత్రి వరకు ఎన్నికల డబ్బాలు అప్పగించడానికి గంటల తరబడి క్యూలో నిలబడి కనీసం మంచినీళ్లకుకూడా నోచుకోని అభాగ్యులు. ఆ ఏర్పాట్లు ఎలా ఉంటాయో ఉపాధ్యాయులందరికీ అనుభవమే. నిత్యం విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో వీరికి ఏదో విధమైన సంబంధ బాంధవ్యాలు ఉంటాయి. ఆ ఎన్నికలను సాధ్యమైనంత వరకు పని దినాల్లోనే నిర్వహించడం రివాజు, వాటికి శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తారు. విద్యార్థులకు ఎంత నష్టమైనా ఉపాధ్యాయులకు ఎంత కష్టమైనా అధికారులకు ఏమీ పట్టదు. కొన్నిసార్లు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకునే అవకాశం కూడా లేకుండా పండుగలు, పబ్బాలు లేకుండా కూడా ఎన్నికల కమిషన్ ప్రవర్తిస్తుంది. ఇక భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు ఒక గుదిబండగా తయారైంది. ఆశయం మంచిదే, ఆచరణలోనే ప్రభుత్వ అయిష్టత,అలసత్వం అందుకు క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు మూల్యం చెల్లించుకుంటున్న పరిస్థితినెలకొన్నది. దీనికి సంబంధించిన లెక్కల సమర్పణ ఇవన్నీ బోధనా సిబ్బంది బాధ్యత కాదు, విధిగా మారడం దారుణం. ప్రతి రోజును ఏదో ఒక దినోత్సవంగా జరుపుకోవడంఎక్కువైంది. ప్రమాణాల కంటే ప్రదర్శనలు ఎక్కువైనాయి. అంటే ప్రభుత్వమే ఒక పథకం ప్రకారం ఉపాధ్యాయులను తరగతిగదికి దూరం చేస్తున్నది. ఇవన్నీ చాలవన్నట్టు పుస్తకాల పంపిణీ, యూనిఫామ్స్ పంపిణీ, రవాణా వాటిలెక్కలు లాంటి బోధనేతర పనులు బోధనా వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. ఉపాధ్యాయుడి ఆసక్తి దారి తప్పుతున్నది. ఇంకా డిజిటల్ అభ్యసనం, ఆన్లైన్ అభ్యసనం లాంటివి కూడా టీచర్ స్థానాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాయి. సాంకేతికతపై అతిగా ఆధారపడుతున్నారు. డిజిటల్ టూల్స్,యాప్‌లు, స్మార్ట్ బోర్డులు, స్మార్ట్‌క్లాస్ రూములు దర్శనమిస్తున్నాయి. మానవ స్పర్శ లోపించి యాంత్రికత కేంద్రీకృతమైంది. బోధనలో స్వేచ్ఛ కల్పించనంత కాలం ఉపాధ్యాయుడి భోదనాకౌశల్యం పెరిగే అవకాశం లేదు. అతడు అనేక ప్రయోగాలు చేస్తూ వాటిలో ఉత్తమమైన దానిని తానే గుర్తించి ఉపయోగించి విద్యార్థులకు మరింత నేర్పుతో, కౌశల్యంతో, పట్టుదలతో ప్రభావవంతంగా బోధించగలుగుతాడు కానీ ఉన్నతాధికారులు అందుకు ఒప్పుకోరు. తమ ఫార్మాట్‌లోనే తమ మూసలోనే బోధించాలనేదే వారి సూత్రం. ఈ ప్రయోగాలు ఉపాధ్యాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అతని స్వేచ్ఛను హరిస్తున్నాయి. మొత్తంగా అతడికి బోధనపై ఉన్న ఆసక్తిని తగ్గిస్తున్నాయి. ఇంకా ఇతర పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బోధనను పర్యవేక్షి ంచడానికి కూడా ఉపాధ్యా యులను వినియోగించుకుంటున్నారు. వారిని టీములుగా తయారు చేసి ఇతర పాఠశాలలకు పంపుతున్నారు.మంచిది కానీ వారిని తమ తరగతి గదికి దూరం చేస్తున్నారు. మరో పక్క కంప్యూటర్ స్కిల్స్ ఉండి అర్హతలు సంపాదించిన ఉపా ధ్యాయులు ఈ రొటీన్ బోధనను విడిచిపెట్టి ఇతర వృత్తుల ను ఆశ్రయిస్తున్నారు. మంచి వేతనాలతో సాఫ్ట్‌వేర్. ఉద్యో గాలు వారిని ఆకర్షిస్తున్నాయి. కొంతమంది గ్రూప్ సర్వీసు ల్లోకి వెళ్లిపోతున్నారు.పర్యవసానంగా తరగతి గదిలోబోధన కుంటుపడుతున్నది.పాఠశాల నిలబడాలి. విద్య కొనసాగాలి. అభ్యసనం నిరంతరంగా సాగాలి. నేర్చుకోవడానికి, బోధించడానికి వయస్సుతో నిమిత్తం లేదని తరగతిగదిని బ్రతికించా

# అభివృద్ధికి ఓటరు దిక్సూచిగా ఉండాలి!

డా.పోలం సైదులు


తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు నవంబర్ 25,2025న గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి 12,728 గ్రామాలలో నూతన సర్పంచులను ఎన్నుకునేందుకు డిసెంబర్ 11,14,17న మూడు విడుతలలో ఎన్నికలను నిర్వహించేదుకు సిద్ధమైంది.ఈ ఎన్నికలో భాగంగా వివిధ గ్రామాలలో జరగబోతున్న పరిణామాలు,వాటితీరు సగటు మానవున్ని ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుందని చెప్పవచ్చు. మిగతా ఎన్నికలతో పోలిస్తే పంచాయతీ ఎన్నికలు ప్రత్యేకం.ఎందుకంటే గ్రామాలలో 500 నుండి 25000 జనాభాకు 5నుండి 21 వార్డులుగా విభజింపబడి ఉంటుంది.పంచాయతీ రిజర్వేషన్ ప్రకారం ఇప్పటికే ఆశవాహులు ఓటరులిస్టు ముందర పెట్టుకొని ప్రచారం చేసుకుంటూ,తమ ఓట్లను లెక్కబెట్టుకుంటూ తమగెలుపుకోసం ఏమేమి చేయాలో,ఎలా చేయాలో విశ్లేషణతో ఒక అంచనా వేసుకుంటుంటారు. గ్రామాలలో కొంతమంది ప్రజలు ఒక వర్గానికి బహిరంగంగా మద్దతునిస్తూ ప్రచారంలో సైతం పాలుపంచుకుంటారు. ఇలాంటి వాళ్ళతో అభ్యర్థులకు ఎలాంటి అనుమానం లేదు. అయినప్పటికీ అభ్యర్థులు వారికి వివిధ ప్రోత్సహకాల ఆశచూపో, ఇంకేమైనా అవకాశాలు కల్పించో, రహస్యంగా మంతనాలు జరుపుతూ,తమవైపుకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తుంటారు .మరొక వర్గం బరిలోనున్న అందరితో మంచిగా నడుచుకుంటూ ఎవ్వరు వచ్చి ఓటు అడిగినా సరేనని తల ఊపుతూ వుంటారు. వీరు ఎవ్వరికి ఓటు వేస్తారో తెలుసుకోలేక అభ్యర్థులు తలలు పట్టుకుంటారు.వీరిని తమవైపు తిప్పుకోవడానికి భారీ ప్రోత్సహకాలను, బహుమతులను, వివిధ రకాల హామీలిస్తూ,విందు వినోదాలతో ఎక్కువ సమయం గడుపుతుంటారు. అలా గడిపి హమ్మయ్యా ! వీరి ఓట్లను సాధించాను అనుకునేలోపే మరుసటి రోజు మరొక అభ్యర్థితో రహస్యంగా ఇలాంటి తంతే జరుగుతుంది. ఒకవేళ తెలిసి ఏం ఇలా జరిగిందని ప్రశ్నిస్తే ?నా ఓటు నీకే కానీ ! అతను పిలిస్తే వెళ్ళాను, ఏదో అలా వారు చెప్పింది విని వచ్చానని చెప్పడం. ప్రత్యేకంగా గ్రామాలలో ఒక వింత ఆచారం కొనసాగుతుంది. ఓట్లకోసం ప్రమాణాలు చేయించడం,వివిధ దేవుళ్లపై ఒట్లు పెట్టించడం,డబ్బులు పంచడం,మద్యం పంచడం లాంటివి చేస్తుంటారు.ఒక అభ్యర్థి గెలవడానికి పెట్టే మొత్తం ఖర్చులో సగానికిపైగా మద్యం కొరకే పెడుతున్నారన్న ఆశ్చర్యబోనక్కరలేదు.ఇలాంటి పరిస్థితి కేవలం గ్రామాలల్లో జరుగుతుందని తేలికగా తీసివేయడానికి వీలులేదు.గ్రామాలలో సైతం ఉన్నత చదువులు చదివిన యువత ఉండికూడా ప్రజలలో మార్పును తీసుకరాకపోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే, అన్నీ విషయాలలో సంపూర్ణ జ్ఞానమున్నవారే ఈ అలవాటుకు కారకులవుతున్నారన్నది ముమ్మాటికీ నిజం. నేను నా దేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు.ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను.పోరాడి రాజులవుతారో అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. ఓటరు అంటే అభివృద్ధికి దిక్సూచీ. ఓటరు ఎలాంటి ప్రోత్సాహకాలను ఆశించకుండా,నిష్పక్షపాతంగా ఉంటూ,ఓటు విలువను పలువురికి తెలియబరుస్తూ,ప్రోత్సహిస్తూ,అభివృద్ధికి పాటుబడే అభ్యర్థి పక్షాననిలిచి,బలపరుస్తూ, విజయంలో కీలకపాత్ర వహించి, గెలుపుకు పాటుబడుతూ ఆతర్వాత కావల్సిన అభివృద్ధిని చేయించుకోవడానికి, ప్రశ్నించడానికి ప్రతిఒక్కరికి ధైర్యంగా ఉంటుంది.కావున ప్రతిఒక్కరు ఆ విధంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఓ ఓటరు మహాశయా ! ఈ ప్రజాస్వామ్యంలో,రాజ్యాంగ బద్ధంగా నీకే అభివృద్ధికి బాటలువేసే మార్గాన్ని సూచించి వెళ్లారు మహనీయులు. ఓటర్లందరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మనం మారకుంటే మనల్నీ మార్చేవారు సైతం మనదగ్గరకు రాలేరు. ఆలోచించి మంచినిర్ణయాన్ని తీసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ,సమాజాభివృద్ధిలో భాగం పంచుకోవాలి.

# సినీ రంగం వారివి మేడిపండు నీతులేనా?



అన్నవరపు బ్రహ్మయ్య

ఐబొమ్మ వ్యవహారంలో ఇమ్మడి రవి నేరస్థుడా? శిక్ష పడుతుందా? లేదా అనే అంశాలనుపక్కన పెడితే సినిమా రంగానికి చెందిన ప్రముఖులు ప్రజల దృష్టిలోవిలన్ల మారారనిపిస్తోంది. ఇమ్మడి రవి అరెస్టు అయిన సందర్భంగా ఏదో ఘనకార్యం సాధించినట్టు సినిమా నటులు, దర్శకులు, నిర్మాతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం, సమావేశంలో వారు మాట్లాడిన తీరు చాలా చౌకబారుగా వుంది. అంతేకాకుండా సినిమా ప్రముఖుల పుణ్యమా అని పోలీసు అధికారులను కూడా ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలలో కొద్దిగా విలువలు కలిగిన హీరో చిరంజీవి. విలేకరుల సమాశంలో పాల్గొనకుండా వుంటే బాగుండేదనే అభిప్రాయపడుతున్నారు. నిర్మాత చిల్లర కళ్యాన్ మరో అడుగుముందుకు వేసి రవిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాలంటూ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి సమాజం పట్ల, చట్టం పట్ల వారికున్న పరిజ్ఞానం ఏపాటిదో అర్థం అవుతోంది. అంతేకాకుండా కళ్యాన్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేయకపోతే సినిమారంగానికి చెందిన మనమే అతనిని ఎనౌంటర్ చేయాలంటూ ఆవేశంగా మాట్లాడారు. ఆయన దృష్టిలో ఎన్‌కౌంటర్ చేయడం అంటే హత్య చేయడం. ఒక వ్యక్తి బహిరంగంగా హత్య చేస్తామని ప్రకటించడం భారతీయ శిక్షాస్మృతి ప్రకారం నేరమవుతుంది. సినిమా రంగానికి చెందిన వ్యక్తులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ప్రస్తావించిన అంశాలన్నింటిని ప్రజలు సోషల్ మీడియా ద్వారా తూర్పారపడుతున్నారు. వందలు, వేల కోట్ల రూపాయల పెట్టుబడితో సినిమాలుతీస్తున్నామని, పైరసీ కారణంగా నష్టపోతున్నామని, సినిమా పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతింటోందని వారు చెప్పడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అసలు వందలు, వేల కోట్ల రూపాయలతో సినిమాలు ఎవరు తీయమన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కథాబలం, తగినవిధంగా చిత్రీకరణ చేసిన కోటి, రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎర్రదండూ, ఒరేయ్ రిక్షా వంటి సినిమాలే కాకుండా 'ఈ నగరానికి ఏమైంది? వంటి సినిమాలు ఆర్థికంగా ఎంతో ఘన విజయం సాధించాయి. 'అత్తారింటికి దారేది' అనే సినిమా విడుదలకు ముందే పైరసీకి గురైన, విడుదలైన తర్వాత ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలుసు. నిజంగా సినిమా మెచ్చే విధంగా వుంటే భారీ సినిమానా,చిన్న సినిమానా అని చూడరు. ప్రస్తుతం సమాజంలో వివిధ రంగాలలో పని చేస్తున్న వృత్తిదారులు, ఒక హీరో పడే కష్టం కంటే సాంకేతిక నిపుణులు పడే కష్టం అగ్రభాగంలో ఉంటుంది. నిజానికి గ్రాఫిక్స్, యానిమేషన్ అభివృద్ధి చెందిన తర్వాత హీరోల కష్టం నామ మాత్రంగా మారింది. హీరో, హీరోయిన్లకు, దర్శకులకు వందల కోట్ల రూపాయల పారితోషికం ఇచ్చి భారీ సినిమాలంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. భారీ పెట్టుబడుల పేరు చెప్పి ప్రభుత్వం నుంచి రాయితీలు పొందడం, 100 రూపాయల సినిమా టిక్కెట్టును 1000 నుంచి 3000 రూపాయలకు పెంచి, నిర్మాతలు పేదల ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ సినిమా థియేటర్ తొక్కిసలాట జరిగిన సందర్భంలో ఎట్టిపరిస్థితుల్లో సినిమా టిక్కెట్ల ధరలను పెంచడానికి అనుమతించమని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కూడా దాటకుండానే టిక్కెట్ రేటు పెంచడానికి అనుమతించించడానికి వెనుక వున్న రహా స్యం ఏమిటని కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సినిమా టిక్కెట్ల రూపంలో చేసే దోపిడి చాలదన్నట్టుగా సినిమా థియేటర్ల యజమానులు ప్రజల జేబులను కొల్లగొడుతున్నా రు. 20 రూపాయాల పాప్కార్న్ 200 రూపాయలు, 20 రూపాయల వాటర్ బాటిల్ 150 రూపాయలు, 40 రూపాయల కూల్డ్రింక్ బాటిల్ 120 రూపాయలు, 10 రూపాయల చాక్లెట్ 100 రూపాయల వంతున అమ్ముతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వపరంగా వందల కోట్ల రూపాయలు రాయితీ పొందే నిర్మాతలు, వందల కోట్ల పారితోషికం తీసుకొనే హీరోలు సినిమా విజయం తర్వాత కిందిస్థాయి కార్మికులకు ఎటువంటి మేలు చేయడం లేదు.కొంత మంది పెద్ద హీరోలకు చెందిన సంస్థలకు చెందినవారు 'మాలాంటి సంస్థలలో మీకు వేషం ఇవ్వడమే ఎక్కువ అంటూ చిన్ని చిన్న నటులకు జూనియర్లకు సరిగా పారితో షికం కూడా చెల్లించరనేది బహిరంగ రహస్యం 'కమిట్మెంట్' వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సమయంలో గెస్ట్ అరిస్టులు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తే అర్థమవుతుంది. బొమ్మ రవిపై పెట్టిన కేసులలో బెట్టింగ్ యాప్లను ప్రమోటీకు సంబంధించినది కూడా వుంది. ప్రముఖ సినిమా నటులు కొందరు బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేశారు. ఒక ప్రముఖ సినిమా నిర్మాతకు చెందిన ఓటిటి సంస్థ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన యాడ్లను కూడా ప్రసారం చేసింది. అయినా ఆ నటులందరూ దర్జాగా బయట తిరుగుతూనే వున్నారు. అదే విధంగా మాదక ద్రవ్యాల వినియోగం, వ్యాపారాలకు సంబంధించి కూడా సినిమా నటులపైకేసులు వున్నాయి. వంద కోట్ల రూపాయలు గడిస్తున్న సినిమా స్టూడియో యజమానులు కొందరు కనీసం పన్నులు కూడా సకాలంలో చెల్లించకుండా నీతులు చెప్పడం ఆశ్చర్యం అనిపిస్తోంది. ఇతర దేశాలకు చెందిన సినిమా కథలను కాపీచేసి సినిమాలు నిర్మిస్తున్న కొంతమంది ప్రముఖ నిర్మాతలు, దర్శకులు పైరసీ గురించి నీతులు చెప్పడం మరీ వింతగా వుందంటున్నారు. 'మేడిపండు చూడు మేలిమై వుండు పొట్ట విప్పి చూడు పురుగులుండు' అన్న శతకకారుని పద్యంవీరికి కచ్చితంగా సరిపోతుంది. అన్నింటికి మించి ప్రస్తుతం భారతదేశ పౌరసత్వం వదులుకొని, ఇతర దేశంలో పౌరసత్వం తీసుకున్న ఇమ్మడి రవిపై పోలీసులు కేసులు ఏ మేరకు ప్రభావం చూపిస్తాయో వేచిచూడాలి.



28-11Pg5exR.qxd:28-11Pg5exR.qxd 1/1/02 6:09 AM Page 1



# శుద్ధమైన గాలికోసం ఏమని ఆదేశించాలి?

## ఢిల్లీ కాలుష్యంపై సిజెఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. కాలుష్యం కారణంగా నగరవాసులు బెంబేలెత్తి పోతున్నారు. రోజురోజుకు గాలి నాణ్యత కోల్పోతున్నది. ఈ నేపథ్యంలో బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ కాలుష్యంపై అత్యవసరంగా కేసు విచారణ జరపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేస్తూ.. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని.. వెంటనే శుద్ధమైన గాలి వచ్చేలా మేం ఏమని ఆదేశించగలమని వ్యాఖ్యానించారు. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు కోర్టులు ఎటువంటి అద్భుతాలు చేయలేవన్నారు. 'ఢిల్లీ కాలుష్య సమస్య ఏమిటి అన్నది అందరికీ తెలుసు. అన్ని కారణాలను గుర్తించాలి. ప్రతి ప్రాంతంలో ఏ పరిష్కా రాలు సాధ్యమో అధ్యయనం చేయాల్సి న అవసరంఉంది. ఢిల్లీలోని వాయు కాలుష్యం నేపథ్యంలో బయటికి వెళ్లడం, వాకింగ్ చేయడం మానేశాను' అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. వచ్చే సోమవారం మరోసారి విచారణ జరుతామని తెలిపారు.

# ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాలి

## 'సుప్రీం' ఘాటు వ్యాఖ్యలు..కేంద్రానికి నాలుగు వారాల గడువు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానెళ్లు ప్రారంభించి.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వింతగా ఉందని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. గురువారం యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంగురించి ప్రశ్నించడంద్వారా యూట్యూబర్ రణవీర్ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. తాను సొంతంగా ఛానెల్‌పెట్టాను. తాను ఎవరికీ జవాబు దారీగాఉండను అనే సంకేతాలువెళ్తున్నాయని.. ఇది సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. సోషల్‌మీడియా కంటెంట్‌నునియంత్రించేలా నిబంధనలు తీసుకురావాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం కేంద్రానికి సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది.



# ఇండొనేసియాలో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.3గా నమోదు

## 28 మంది మృత్యువాత

**జకార్తా, నవంబరు 27:** ఇండోనేసియాలోని సుమత్రా దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం ఆషే ప్రావిన్స్‌కు సమీపంలో భూ ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతున నమోదైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇపట్పికే కొండచరియలు, ఆకస్మిక వరదలతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ఆ దేశాన్ని ప్రకృతి విపత్తు వణికించింది. సైక్లోన్ సెన్యార్ కారణంగా సుమిత్రా దీవుల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. దాంతో ఇప్పటివరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పదులు సంఖ్యలో ప్రజల ఆచూకీ లభ్యమైంది. ఈ వరదల వల్ల బ్రిడ్జ్ కూలిపోవడంతో పాటు రోడ్లు దెబ్బతిన్నాయి. దాంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు వెల్లడించారు. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌కు సమీపంలో ఉండే ఇండోనేసియా తరచూ భూకంపాలు, సునామీ వంటి విపత్తులను ఎదుర్కొంటోంది.

ఈ రింగ్‌అనేది పసిఫిక్ మహాసముద్ర తీరం వెంట విస్తరించిఉన్న భారీ టెక్టోనిక్ బెల్ట్. ఇక్కడే 90 శాతం భూకంపాలు సంభవిస్తుంటాయి. జపాన్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్, అలస్కాలోని అల్యూటియన్ ద్వీపాలు దీని పరిధిలోకి వస్తాయి.

# డెంగ్యూకి సింగిల్ డోస్ వ్యాక్సిన్

## ప్రపంచంలోనే తొలిసారి



**న్యూఢిల్లీ, నవంబరు 27:** డెంగీనివారణలో ప్రపంచం ఒక చారిత్రక ముందడుగు వేసింది. ప్రపంచంలోనే తొలిసింగిల్‌డోస్‌డెంగీ వ్యాక్సిన్‌కు బ్రెజిల్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా డెంగీ కేసులు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. సావో పాలోలోని ప్రఖ్యాత బుటాంటన్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసిన 'బుటాంటన్ డివీ' అనే ఈ వ్యాక్సిన్‌ను 12 నుంచి 59 ఏళ్ల వయసు వారికి అందించనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డెంగీ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా తీసుకోవాల్సి ఉండగా, ఈ కొత్త వ్యాక్సిన్ ఒక్క డోసుతోనే సరిపోతుంది. బ్రెజిల్‌లో 16,000 మంది వలంటీర్లపై ఎనిమిదేళ్ల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లో ఈ వ్యాక్సిన్ తీవ్రమైన డెంగీపై 91.6 శాతం సమర్థత చూపింది. మనిషిని కుదురు లేకుండా చేసే ఈ వ్యాధి లక్షణాల కారణంగా 'బ్రేక్‌బోన్ ఫీవర్' అని కూడా డెంగీని పిలుస్తారు. ఇది కొన్ని సందర్భాలలో అంతర్గత రక్తస్రావానికి కారణమై ప్రాణాం తకంగాకూడా మారుతుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 1.46కోట్లకేసులు, 12,000 మరణాలు నమోదయ్యాయని, వీటిలో సగం మరణాలు బ్రెజిల్‌లోనే సంభవించాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2026 ద్వితీయార్థంలో సుమారు 30 మిలియన్ల డోసుల వ్యాక్సిన్‌ను అందించేందుకు చైనాకు చెందిన వుసీ బయోలాజికల్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బ్రెజిల్ ఆరోగ్య మంత్రి తెలిపారు.

# పూర్తి ఆరోగ్యంతో ఇమ్రాన్

## జైలు అధికారులు వెల్లడి



**ఇస్లామాబాద్, నవంబరు 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ జైల్లో మరణించారంటూ సోషల్ మీడియాలో వ్యాపించిన వదంతులపై రావల్పిండిలోని అడియాలా జైలు అధికారులు స్పందించారు. ఆవార్తల్లో ఎలాంటి నిజంలేదని, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని గురు వారం స్పష్టంచేశారు. ఆయన్ను ఎక్కడికీ తరలించలేదని, ప్రస్తుతం తమ వద్దే ఉన్నారని తెలిపారు. జైలు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో, ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి తరలించారనే కథనాల్లో వాస్తవం లేదు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు, అవసర మైన పూర్తి వైద్య సంరక్షణ అందిస్తున్నాం అని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ వదంతులపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ తీవ్రఆందోళన వ్యక్తంచేసింది. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, ఇమ్రాన్‌తో ఆయన కుటుంబ సభ్యుల భేటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ సోదరీమణులను ఆయన్ను కలిసేందుకు అనుమతించకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. తమ సోదరుడిని కలిసేం దుకు అనుమతించకపోవడంతో ఇమ్రాన్ సోదరీ మణులు అలీమా ఖాన్, నూరీన్‌ఖాన్, ఉజ్మాఖాన్ అడియాలా జైలు బయట గంటలతరబడి నిరసన చేపట్టారు. లోపల ఏంజరుగుతోందో ఎవరికితెలుసు? బహుశా ఇమ్రాన్‌ను వేరేచోటుకు తరలించి ఉండవచ్చు. అందుకే మమ్మల్ని కలవనివ్వడం లేదు అని అలీమా ఖాన్ అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో అరాచకపాలననడుస్తోందని ఆమె విమర్శించారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో అధికారం కోల్పోయిన ఇమ్రాన్‌ఖాన్, అవినీతి, ఉగ్రవాదంవంటి పలు కేసుల్లో 2023 ఆగస్టు నుంచి జైలుశిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే.

# చైనాలో రైల్వే కార్మికులపైకి దూసుకెళ్లిన రైలు



## 11 మంది దుర్మరణం.. మరో ఇద్దరికి గాయాలు

**బీజింగ్, నవంబరు 27:** రైలు పట్టాల వద్ద పనిచేస్తున్న రైల్వే కార్మికులపైకి రైలు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 11 మంది కార్మికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైరుతి చైనాలోని యూనాన్ ప్రావిన్స్‌లో ఈ దుర్ఘటన జరిగింది. గురువారం తెల్లవారుజామున 'భూకంప పరికరాల పరీక్ష కోసం ఉపయోగించే' టెస్టింగ్ ట్రైన్ కున్మింగ్‌లోని లుయోయాంగ్ టౌన్ స్టేషన్‌లో ప్రయాణించింది. కాగా, వంపుగా ఉన్న రైలు పట్టాలవద్ద కొందరు కార్మికులు పని చేస్తున్నారు. అయితే ఆ పట్టాలపై ప్రయాణించిన ఆ రైలు వారి మీదకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 11 మంది రైల్వే కార్మికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు చైనాలో దశాబ్దానికి పైగా జరిగిన అత్యంత ఘోర ప్రమాదంగా ఆ దేశ రైల్వే అధికారులు అభివర్ణించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నానికి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

# కుమార్తెను వ్యభిచార కూపంలోకి దింపేందుకు తల్లి యత్నం

**ముంబై, నవంబరు 26:** ముంబై మహానగరంలోని ఘట్‌కోపర్ ప్రాంతంలో ఓ దిగ్భ్రాంతికరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పదో తరగతి చదువుతున్న కుమార్తెను కన్నతల్లే వ్యభిచార కూపంలోకి దించేందుకు ప్రయత్నించింది. పొరుగింటి వ్యక్తితో కలిసి డబ్బుల కోసం తనను వ్యభిచారం చేయాలని బలవంతం చేస్తున్నారంటూ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వ్యభిచారం చేయాలని ఏప్రిల్ నుంచి తన తల్లి, పక్కింటి వ్యక్తి ఒత్తిడి తెస్తున్నారని బాధితురాలు తెలిపింది. డబ్బులు సంపాదించేందుకు ఇదే సరైన మార్గమని చెప్పేవారని బాధిత బాలిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తల్లి నుంచి రోజురోజుకు ఒత్తిడి పెరుగుతుండటంతో తన బాధను స్నేహితురాలితో పంచుకుంది. ఆమె ఇచ్చిన ధైర్యం, ప్రోత్సాహంతో స్కూల్ టీచర్‌కు చెప్పింది. ఈ వేధింపుల తాళలేక ఒకసారి ఇంటి నుంచి పారిపోయి మూడు రోజుల పాటు స్నేహితురాలి ఇంట్లో దాచుకున్నట్లు వివరించింది. తిరిగి ఇంటికి వచ్చాక నిందితులు తనను కొట్టి, బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. బాలిక చెప్పింది విన్న ఉపాధ్యాయురాలు వెంటనే ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్యానికి తెలియజేసింది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన యాజమాన్యం వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# హాంకాంగ్ అగ్నిప్రమాదంలో 16వ అంతస్తు నుంచి వ్యక్తిని రక్షించిన సిబ్బంది

**లండన్, నవంబరు 27:** హాంగ్‌కాంగ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. అయితే ఈ పెను విషాదం మధ్య ఓ అద్భుతం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన 24 గంటల తర్వాత ఒకవ్యక్తిని సహాయక సిబ్బంది ప్రాణాలతో కాపాడారు. గురువారం మధ్యాహ్నం 32 అంతస్తుల ఈ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో మంటలు చెలరేగాయి. సుమారు 1,200 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే నిన్న సాయంత్రం 16వ అంతస్తులో చిక్కుకుపోయిన వ్యక్తిని 24 గంటల తర్వాత ప్రాణాలతో బయటకు తీశారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉంది.

# అమెరికా ఆంక్షల వేళ రష్యా చమురు భారీగా దిగుమతి

## రోజుకు 1.9 మి.బ్యారెల్స్



**అహ్మదాబాద్, నవంబరు 27:** రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ఆపేయాలనే లక్ష్యంతో రష్యా చమురు సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. అలాగే రష్యా సంస్థల నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా తదితర దేశాలపైనా అగ్రరాజ్యం ఆర్థిక ఆంక్షలు పెట్టింది. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపకపోతే, భారత్‌పై 500శాతం సుంకాలు కూడా విధించే అవకాశముందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, నవంబర్ నెలలో భారత్ భారీగా రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంది. రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు రోజుకు సగటున 1.9 మిలియన్ బ్యారెల్స్‌తో రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

గ్లోబల్ రియల్ టైమ్ డేలా అనలిటిక్స్ ప్రొవైడర్ కెప్లెర్ నివేదిక ప్రకారం... నవంబర్‌లో ఇప్పటివరకు రష్యా అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారుగా భారత్ నిలిచింది. ఈ నెలలో ఇప్పటిదాకా కార్గోలు సగటున రోజు 1.886 మిలియన్ బ్యారెల్స్ చమురు దిగుమతి చేసుకున్నాయి. అక్టోబరు నెలతో పోలిస్తే 17శాతం పెరిగాయి. 2024లో ఇదే నెలతో పోలిస్తే దాదాపు 6శాతం అధికమయ్యాయి. కొనుగోళ్లు పెరగడంతో భారత్‌కు రష్యన్ చమురు దిగుమతి 5నెలల గరిష్టానికి చేరుకుంది.

నవంబరు 21 నుంచి రష్యా చమురు సంస్థలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై అమెరికా అంక్షలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అంతకుముందే భారీగా క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ఆంక్షలు అమల్లోకి వచ్చినందున భారత్ చమురు దిగుమతులు తగ్గుముఖం పట్టే అవకాశముంది. అయితే, అది తాత్కాలికంగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది సరఫరా గొలుసులను పునర్ వ్యవస్థీకరించడానికి వీలు కల్పిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వైట్‌హౌస్ సమీపాన కాల్పులు

## ఇద్దరు నేషనల్ గార్డ్ పరిస్థితి విషమం

## నిందితుడు అఫ్ఘాన్ జాతీయుడిగా గుర్తింపు


## ఉగ్రదాడిగా అభివర్ణించిన అధ్యక్షుడు

**వాషింగ్టన్, నవంబరు 27:** వాషింగ్టన్‌లో కాల్పుల కలకలం రేగింది. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌కు సమీపంలో బుధవారం జరిగిన కాల్పుల ఘటనలో ఇద్దరు వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని అధికారులుతెలిపారు. బుధవారంమధ్యాహ్నం వైట్‌హౌస్‌కు కొన్ని బ్లాకుల దూరంలోనే ఈ దాడి జరిగింది. వెస్ట్ వర్జీనియాకు చెందిన నేషనల్ గార్డ్ సైనికులు గస్తీ కాస్తుండగా, ఓ దుండగుడు అకస్మాత్తుగా వారిపై కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనతో భద్రతా దళాలు వెంటనే వైట్‌హౌస్ కాంప్లెక్స్‌ను లాక్‌డౌన్ చేశాయి. కాల్పుల సమయంలో ట్రంప్ ఫ్లోరిడాలోని తన మార్‌ఎలాగో క్లబ్‌లో ఉన్నారు. భద్రతా సిబ్బంది జరిపిన ఎదురుకాల్పుల్లో గాయపడిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని 29 ఏళ్ల రెహమానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. ఇతడు 2021లో తాలిబన్లు అధికారం చేపట్టాక ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అమెరికా సైన్యానికి సహాయం చేసిన అఫ్ఘన్లకు ఇచ్చే ప్రత్యేక వీసాపై వచ్చిన ఇతడు, వీసా గడువు ముగిసినా అక్రమంగా దేశంలోనే ఉంటున్నట్లు తెలుస్తోంది.

ఈ ఘటనపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. 'హేయమైన చర్య', 'ఉగ్రవాద దాడి'గా అభివర్ణించారు. భద్రతను కట్టుదిట్టం చేసేందుకు తక్షణమే వాషింగ్టన్‌కు అదనంగా 500 మంది సైనికులను పంపాలని పెంటగాన్‌ను ఆదేశించారు. "సైనికులపై కాల్పులు జరిపిన నిందితుడికి తగిన మూల్యం తప్పదు. మన సైనికులకు, భద్రతా సిబ్బందికి దేవుడు అండగా ఉండాలి" అని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గత బైడెన్ ప్రభుత్వమే నిందితుడిని దేశంలోకి అనుమతించిందని ఆరోపించారు. నరకంలాంటి అఫ్ఘనిస్థాన్ నుంచి అతడినితీసుకొచ్చారని విమర్శించారు. బైడెన్ హయాంలో ఆఫ్ఘన్ నుంచి వచ్చిన శరణార్థులందరి వివరాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. సైనికుల కోసం ప్రార్థించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రజలను కోరారు.

# డాక్టర్ షాహిన్ నా భార్య.. గర్ల్‌ఫ్రెండ్ కాదు..

## 'ఉగ్ర' డాక్టర్ ముజమ్మిల్ వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబర్ 27:** ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసులో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. నిందితురాలు డాక్టర్ షాహిన్ షహిద్ గర్ల్‌ఫ్రెండ్ కాదని, తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ విచారణలో భాగంగా వెల్లడించాడు. 2023లో తమ నిఖా జరిగిందని చెప్పాడు. అల్ ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశం అందుకు వేదికైందని తెలిపాడు. ఈ మేరకు దర్యాప్తు అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2023లో ఆయుధాలు కొనేందుకు ముజమ్మిల్‌కు షాహిన్ రూ.6.5 లక్షలు ఇచ్చిందని, 2024లో బాంబర్ ఉమర్ నబీకి ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు కొనేందుకు రూ.3లక్షలు ఇచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ క్రమంలో ముజమ్మిల్, షాహిన్ బంధం గురించి బయటకు వచ్చింది. దీని ద్వారా షాహిన్‌కు జైషే మహమ్మదు మాడ్యూల్‌తో ఉన్న సంబంధాలు వెల్లడవుతాయా? అనే దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఆ మాడ్యూల్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు సమీకరించుకునేందుకు ఆమె రూ.27 లక్షలు, 28 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. అయితే అది మతపరమైన విరాళమని ఆమె దర్యాప్తులో వెల్లడించినట్లు తెలుస్తోంది. జైషే మహిళా విభాగంలో షాహిన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇప్పటికే వెలుగులోకి వచ్చింది. భారత్ ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో జైషే చీఫ్ మసూద్ అజార్ కుటుంబం చిన్నాభిన్నమైంది. ఆ ఉగ్ర సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం కూడా ధ్వంసమైంది. ఈ క్రమంలో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ జమాత్ ఉల్ మొమినాత్ విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ విభాగంలో షాహిన్‌కు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. పాక్‌లోని ఉగ్రవాదుల నుంచి అందుతున్న ఆదేశాలతో భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి, వారి నియామకాలు చేపట్టడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. కాగా నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు వెనుక కుట్ర కోణాలను జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసింది.

# సంక్షిప్తంగా..

## డ్రెస్, లిప్‌స్టిక్‌ను నిందించొద్దు: ఐశ్వర్యారాయ్

**ముంబై, నవంబరు 27:** ప్రముఖ బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ సామాజిక సమస్యలపై తన గళాన్ని మరోసారి బలంగా వినిపించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు వేధింపుల (స్ట్రీట్ హరాస్‌మెంట్) ఘటనల్లో బాధితులనే నిందించే ధోరణిపై ఆమె తీవ్రంగా స్పందించారు. "జరిగిన దానికి మీ డ్రెస్సునో, మీరు పెట్టుకున్న లిప్‌స్టిక్‌నో నిందించవద్దు. వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు" అని పేర్కొన్నారు. మహిళలు ఇలాంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, తమ ఆత్మగౌరవాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించుకోవద్దని ఆమె పిలుపునిచ్చారు. "మీ శరీరం, మీ గౌరవం మీ సొంతం. మీ విలువ విషయంలో ఎప్పుడూ రాజీ పడకండి. మీ ఆత్మవిశ్వాసాన్ని ఎప్పుడూ శంకించకండి. మీ గౌరవం కోసం పోరాడండి. వేధింపులు ఎప్పటికీ మీ తప్పు కానే కాదు" అని ఐశ్వర్య స్పష్టం చేశారు.

## ఢిల్లీలో హిమాన్షు భావు ముఠా సభ్యుడి అరెస్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 27:** ఢిల్లీ నగరంలోని ద్వారకలో గురువారం యాంటీ నార్కోటిక్స్ సెల్‌కు, హిమాన్షు భావు గ్యాంగ్‌కు చెందిన అంకిత్‌కు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో అంకిత్ కుడి కాలుకు బులెట్ తగిలింది. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అంకిత్‌ను యాంటీనార్కోటిక్స్ సెల్ అధికారులు అరెస్టు చేశారు. గత నెల చివర్లో రోహిత్ లాంబాపై నలుగురు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. హిమాన్షు భావు గ్యాంగ్ ఈవిషయంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేయగా, ఇద్దరు ప్రధాన షూటర్లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న నిందితులను అంకిత్, దీపక్ లుగా అధికారులు గుర్తించారు.

గురువారం నజాఫ్‌గఢ్‌లోని సాయిబాబా మందిర్ సమీపంలోకి అంకిత్ వస్తున్నట్లు ద్వారకాలోని యాంటీ నార్కోటిక్స్ సెల్ బృందానికి సమాచారం అందింది. దీంతో ఈరోజు ఉదయం 8:00 గంటల సమయంలో అంకిత్ బైక్ పై వస్తుండగా పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. అతను తప్పించుకోవడానికి ప్రయత్నించి పోలీసులపై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఒక బుల్లెట్ ఓ పోలీసు కానిస్టేబుల్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను తాకింది. ఆత్మరక్షణ కోసం పోలీసులు నిందితుడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడి కాలికి గాయమైంది. ఆ తర్వాత నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ముస్లింలు బిజెపికి ఓటేస్తేనే కేంద్ర కేబినెట్‌లో స్థానం

### కేరళ బిజెపి చీఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

**తిరువనంతపురం, నవంబరు 27:** ముస్లింలు బిజెపికి ఓటేయకపోవడం వల్లే కేంద్ర కేబినెట్‌లో వారికి ప్రాతినిధ్యం లభించడం లేదని కేరళ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కోజికోడ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ముస్లింలు బిజెపికి ఓటు వేస్తేనే ముస్లిం ఎంపిగా ఎన్నికవుతారు. ఎంపి లేనప్పుడు మంత్రి ఎలా ఉంటారు?" అని ఆయన ప్రశ్నించారు.

"బిజెపికి ఓటు వేయడానికి ఇష్టపడనప్పుడు, ప్రాతినిధ్యం ఎలా ఆశిస్తారు?" అని అన్నారు. ముస్లింలు బీజేపీకి ఓటేస్తే, ఆ ప్రాంతం నుంచి ఒక ముస్లిం ఎంపీ ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని, తద్వారా మంత్రి పదవి కూడా దక్కవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కేంద్ర మంత్రివర్గంలో ముస్లిం వర్గానికి చెందిన మంత్రులు ఎవరూ లేకపోవడం గమనార్హం. స్వాతంత్రం వచ్చిన తర్వాత కేంద్ర కేబినెట్‌లో ముస్లిం ఎంపీకి స్థానం లభించకపోవడం ఇదే తొలిసారి. 18వ లోక్‌సభలో ఎన్డీయే కూటమి తరఫున ఏ ముస్లిం అభ్యర్థి కూడా గెలవలేదు. గత మోదీ ప్రభుత్వంలో ముక్తార్ అబ్బాస్ నఖ్వీ ఏకైక ముస్లిం మంత్రిగా ఉన్నారు.

## మహిళా ప్రయాణికురాలిపై ఉబెర్ డ్రైవర్ వేధింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశ రాజధాని ఢిల్లీలో ఓ మహిళా ప్రయాణికురాలికి ఉబెర్ డ్రైవర్ నుంచి వేధింపులు ఎదురయ్యాయి. ఆసుపత్రికి బయలుదేరిన తనపై ఉబెర్ డ్రైవర్ దాడి చేశాడని, తన చేతిని మెలిపెట్టాడని బాధిత మహిళ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ సమయంలో పోలీస్ హెల్ప్ లైన్ కానీ ఉబెర్ హెల్ప్ లైన్ నుంచి కానీ తనకు ఎలాంటి సహాయం అందలేదని వాపోయారు. ఎలాగోలా తానే తప్పించుకుని బయటపడ్డానని, డ్రైవర్ దాడిలో తనకు స్వల్ప గాయాలయ్యాయని ఆమె వివరించారు. ఈ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారి చర్చకు దారితీసింది. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.

28-11Pg6exHMNWJQE.qxd:28-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



## పూర్వీకులు మనకు అందించిన వైద్య విధానం యోగా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, నవంబరు 27 (ప్రభాతవార్త) :** రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్ వద్ద గోదావరి జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణ వర్గ్ లో భాగంగా, గోదావరినది తీరాన నిర్వహించిన యోగా కార్యక్రమంలో కార్యకర్తలతో కలిసి ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు యోగా లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం రివర్ బేలో జరిగిన యోగా కార్యక్రమంలో మండలంస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ యోగా మన జీవనవిధానంలో ఒక భాగమని, యోగాను ప్రపంచ దేశాలలో ఒక దినోత్సవం నిర్వహిస్తున్న విషయాన్ని వివరిస్తూ ఇది మన పూర్వీకులు మనకు అందించిన ఒక వైద్య విధానమని పేర్కొన్నారు. యోగాను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వవ్యాప్తం చేసారన్నారని మాధవ్ కొనియాడారు. గోదావరి జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణవర్గలో భాగంగా తొలుత గోదావరి నది తీరాన ఇస్కాన్ టెంపుల్ వద్ద నూతన జెండా స్తూపాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, కేంద్ర భారీ పరిశ్రమల ఉప శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని విచారిస్తున్న సిట్ అధికారులు

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నర్రెడ్డి సునీల్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి వచ్చిన సునీల్ రెడ్డికి మద్యం కుంభకోణంలోని పలు అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నలు సంధించారు. మద్యం వ్యవహారంలో సునీల్ రెడ్డి నివాసంతోపాటు అతడి కంపెనీలపై సిట్ అధికారులు దాడులు చేసి.. కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 27వ తేదీన అంటే.. ఈ రోజు విచారణకు హాజరు కావాలంటూ సునీల్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు నర్రెడ్డి సునీల్ రెడ్డి సన్నిహితుడు. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సిట్ చేత దర్యాప్తు జరుపుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి.. కీలక విషయాలను సిట్ రాబట్టింది. వాటి ఆధారంగా పలువురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో పలువురికి చెందిన రూ.కోట్లాది ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేసింది.

## రాష్ట్రంలో కేన్సర్ రిజిస్ట్రీ, ట్యూమర్ బోర్డు ఏర్పాటుకు కేంద్రం సూచన

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ నియంత్రణ చర్యలకు ఊతమిస్తామన్న కేంద్రం.. రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ మరియు నివారణ దిశగా జరుగుతున్న కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం గురువారం పలు సహాయక చర్యలను ప్రకటించింది. ఢిల్లీలో నేడు జరిగిన ఎన్సీడీ(విదిదీ) మరియు క్యాన్సర్ కేర్ వర్క్‌షాప్ లో చర్చల సందర్భంగా ఈ నిర్ణయాలను కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ మందుల కొనుగోలులో ఆర్థిక తోడ్పాటుతో పాటు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరికరాల కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం 80 శాతం మేరకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) అందిస్తామని కేంద్రం ప్రకటించినట్లు సౌరభ్ గౌర్ వెల్లడించారు. క్యాన్సర్ వ్యాధి నియంత్రణ మరియు నివారణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల ద్వారా సత్ఫలితాలు సాధించేందుకు రాష్ట్రంలో క్యాన్సర్ రిజిస్ట్రీ మరియు ట్యూమర్ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించిందని, ఈ విషయంలో కూడా కేంద్ర సహాయం అందే అవకాశాలున్నాయని ఆయన వివరించారు.

# రాపిడోతో రాష్ట్ర పర్యాటక శాఖ జోడీ



సిఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఒప్పంద దృశ్యం

### దేశంలోనే తొలిసారిగా డ్రైవర్ కం గైడ్ సేవలు.. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ప్రారంభానికి సన్నాహాలు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అందాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడో సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా డ్రైవర్‌కం గైడ్ విధానాన్ని ఏపీ పర్యాటక శాఖ ఆవిష్కరించింది. సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి మరియు రాపిడో సహవ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి సమక్షంలో ఏపీ ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఇటీవల విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ గురువారం పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎంఓయూ ద్వారా రాపిడోలో మంచి రేటింగ్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసి, వారికి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆతిథ్యం, భద్రతపై వచ్చే నెల నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం కాగా, ప్రపంచవ్యాప్తంగా అరుదైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ఈ సేవలు ప్రారంభించనుంది. రాపిడో యాప్‌లోనే టూరిస్ట్ ఆటోలు/క్యాబ్‌లు, పర్యాటక సర్క్యూట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కో బ్రాండెడ్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి పర్యాటక సేవలను సులభతరం చేయనుంది. దీనివల్ల క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెక్నాలజీ సాయంతో పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, పర్యాటక రవాణాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు.

## అవమానకర ఉద్యోగ హోదాలకు స్వస్తి

### - గౌరవప్రదమైన హోదా పేర్లు సూచించాలంటూ ప్రభుత్వ ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత కాలానికి అనుగుణంగా లేని... అవమానకరంగా, విపక్ష చూపేలా ఉన్న ఉద్యోగుల హోదాల పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిన స్థానిక సంస్థలు,కార్పొరేషన్లు ఉన్న ఉద్యోగుల హోదాల పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, బోర్డులు,ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే ఫజట్టర్, చౌకీదార్, మసాల్చి, స్కావెంజర్, స్వీపర్ కంచౌకీదార్, హెల్పర్, అటెండర్, ప్లంబర్, ట్రైనర్, క్లీనర్, బట్లర్,దోభీ, మాలి,గేట్ కీపర్, ప్యాకర్, బోయ్,జూనియర్ వాచ్‌మెన్, హెడ్ యానిమల్ కీపర్,బ్లాక్‌స్మిగ్, బుకింగ్ క్లర్క్, లేబరర్ తదితర పేర్లు ఉన్నాయి. ఉద్యోగుల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా పేర్లు మార్చాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం,సుప్రీంకోరుట తీర్పులను అనుసరించి అందరికి గౌరవంగా జీవించే హక్కు ఉన్నందున,ప్రభుత్వ నియామకాల్లో ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగ విలువలకు, ఆధునిక పరిపాలన సూత్రాలకు విరుద్ధమని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకను గుణంగా గౌరవప్రదమైన కొత్త హోదా పేర్లు సూచిస్తూ వారం రోజుల్లో సంబంధిత శాఖలు పంపాలని పేర్కొంది. అన్ని శాఖల ప్రతిపాదనలు క్రోడీకరించి రాష్ట్రప్రభుత్వ బిజినెస్ రూల్స్ 2018 ప్రకారం మొత్తం పేర్ల మారుప ప్రక్రియను,నాలుగు వారాల్లో పూర్తి చేయాలని సిఎస్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

**మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరుకానున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ**

**- ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్**



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో గుంటూరు శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్న మూడవ వ ప్రపంచ తెలుగు మహా సభలకు భారత సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ హాజరు కానున్నారని, వారిని ఢిల్లీ లో వారి గృహంలో కలసి ఆహ్వానించామని, వారు 3 జనవరి 2026 తెలుగు మహా సభల ప్రారంభోత్సవానికి వారు సతీ సమేతంగా హాజరు కానున్నట్లు వారు తెలిపారని పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాషను అజరామరం చేయడానికి అన్ని సంస్థలు కలసిపని చేయాలని, సంస్థాగతమైన వ్యవస్థను ఏర్పరచుకొని మాతృభాష తెలుగును ఉద్యమ స్పూర్తిగా రాబోయే తరాల వారికి అందించేటట్లు అందరూ పని చేయాలని జస్టిస్ శ్రీ నరసింహ అభిప్రాయపడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు : మంత్రి నాదెండ్ల మనోహార్



**విజయవాడ, నవంబర్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహార్ అన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 202223 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 202324లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు. 75 కిలోల బస్తాకు 1792 రూపాయల మద్దతు ధర తాము ఇస్తామని ప్రకటిచారు. 30 వ తేదీ వరకు ఏపీలో వర్షాలు లేవని.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దళారులు చేసే మోసాలు నమ్మవద్దని.. వారిని తరిమికొట్టాలని రైతులను కోరారు. 24 వేల ట్రక్స్.. ధాన్యం తరలింపుకు జీపీయస్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు.

## పలాసలో రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల మృతి

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 27 ప్రభాతవార్త** పలాస మండలం గరుడఖండి గ్రామ సమీప పాత జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ఘటన స్థలంలో మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలు పాలయ్యారు. కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పలాస ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చేసిన ప్రాథమిక దర్యాప్తు ప్రకారం మృతులు పాతపట్నం మండలం సరళి గ్రామానికి చెందిన తలగాపు భీమారావు, తలగాపు వేణుగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన యువకుడు సుశాంత్ (23) ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా ఆర్ ద్రమగిరి బ్లాక్ దేరబా గ్రామానికి చెందిన యువకునిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు :మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధికి బాసటగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం నాడు తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ ట్రాన్స్ కో, ఏపీఎస్పీడీసీఎల్ కు చెందిన ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, తయారీ యూనిట్ల విస్తరణ, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో... పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న పరిశ్రమలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా ముఖ్యమైన విద్యుత్ ను అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమలతో పాటు గృహ వినియోగదారులు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా విద్యుత్ సంస్థలు ముందుగానే సిద్ధం కావాలని ఆయన సూచించారు. భవిష్యత్‌లో పెరుగనున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఉండేందుకు 132 కేవీ, 220 కేవీ, 400 కేవీ సామర్థ్యాలతో 29 కొత్త ఉప కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ ఉప కేంద్రాలు గ్రిడ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు కీలకంగా నిలుస్తాయని ఆశాభావంవ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం

### - తెలంగాణ జడ్జి నగేశ్‌బీమపాక



**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## యాంకర్ శివజ్యోతిపై చర్యలు లేవు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శనార్థం క్యూలైన్లో ఉన్న యాంకర్ శివజ్యోతి అన్నప్రసాదాలపై కాస్ట్లీ బిక్షగాళ్ళనే వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. దీనిపై టిటిడి తప్పుపడుతూ ఆమెపై చర్యలకు ఉపక్రమించేలా చూసింది. అయితే ఏకంగా ఆమె ఆధార్‌కార్డును తిరుమల దర్శనాలకు నిషేధం విధించిందనే పుకార్లు టిటిడి ఖండించింది. ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపింది.

## గొంతుకోసుకుని తిరుమలలో అన్యమతస్తుడు ఆత్మహాత్యాయత్నం

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** చాకుతో గొంతు,కడుపుపై కోసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులు,స్థానికుల సంచారం ఉండే ఆర్‌బి సెంటర్‌సమీపంలో జరిగింది. మానసికంగా బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అతను ఒక్కసారిగా చాకుతో గొంతు కోసుకున్నాడు. ఆ తరువాత కడుపులోకి గుచ్చుకున్నాడు. దీంతో పొట్టలోని మొత్తం బయటపడింది. పదునైనా చాకుతో ఈ దారుణానికి ఒడిగట్టాడు. అతని కుడిచేతిపై అన్యమతంకు సంబంధించి గుర్తు (శిలువ)ఉన్న పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో తిరుమల 2టౌన్ పోలీసులుఅక్కడకు చేరుకుని అతనిని తొలుత అశ్విని ఆస్పత్రికి ఆ తరువాత తిరుపతి రూయాకు తరలించారు. అయితే అతని వద్ద ఎలాంటి వివరాలు, ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. కుటుంబసమస్యలుగానీ, మానసికంగా ఇలా చేసుకునిఉంటాడనేది పోలీసులు సమాచారం.

## ప్రభుత్వ కార్యక్రమాల కార్యాచరణపై కలెక్టర్లకు సిఎస్ కీలకాదేశాలు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆర్టీజిఎస్,పాజిటివ్ పబ్లిక్ పెరస్పన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేసరాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, అంశాలపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఎపి సచివాలయం నుండి వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈసమావేశంలో ముందుగా ధాన్యం సేకరణపై సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో దక్షి ణ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి,కడప జిల్లాలు సహా మిగతా కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున కలెక్టర్లు ఎక్కడా ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనిపై రైతులను అప్రమత్తం చేసి ఎక్కడా ధాన్యం తడవకుండా చూడాలని చెప్పారు.ధాన్యం తడిసి పోయి మాయిశ్చర్ శాతం పెరిగిందనే ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు.ఈకారణంతో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని బయట విక్రయించినట్టు ఫిర్యాదులు వస్తే సంబంధిత జాయింట్ కలెక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎస్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.గన్నీ బ్యాగులు,టార్పాలిన్లు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మిగతా అజెండా అంశాలపై సమీక్షి స్తున్నారు. ఈసమావేశంలో సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖల కార్యదర్శి యం.యం.నాయక్,ఐఅండ్పిఆర్ డైరెక్టర్ కెఎస్ విశ్వనాధన్, ప్రణాళికా శాఖ జెఎస్ అనంత శంకర్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ గోవింద రావు తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,సియం కార్యదర్శి ఎవి రాజమోళి,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు, వివిధ జిల్లాల కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భార్యని చంపిన భర్తకు జీవిత కాల జైలుశిక్ష

### ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, నవంబర్ 27 ప్రభాతవార్త:** భార్యను హతమార్చిన కేసులో ముద్దాయి (జీరు వెంకట రమణ)కి శ్రీకాకుళం మొదటవ అదనపు న్యాయస్థానం జడ్జి పి.భాస్కరరావు జీవిత ఖైదు శిక్షను విధించారని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కర్ణపు నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీరు వెంకట రమణ తన భార్య జీరు రమణమ్మ (24) వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఒక సంవత్సరంగా ఆమె తన కన్న వారి ఇంటిలో నివసిస్తుంది. అనంతరం వెంకటరమణ తండ్రి మరణంతో, అంత్యక్రియల నిమిత్తం భార్య జీరు రమణమ్మ ఇంటికి వచ్చినది. అదే రోజున సాయంత్రం 17.30 గంటలకు బాణం గ్రామంలోని వెంకటరమణ ఇంటి వద్ద వెంకటరమణ మరియు రమణమ్మల మధ్య వాగ్వాదం జరిగి, ఆమె 'తనతో కలిసి ఉండను' అని స్పష్టం చేయడంతో, ఆగ్రహంతో ముద్దాయి పదునైన కత్తితో ఆమె మెడపై విచక్షణా రహితంగా దాడి చేయగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అధికారి అయిన అప్పటి సిఐ, జేఆర్‌పురం సర్కిల్ వై.రామకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. తరువాత ముద్దాయి బెయిల్‌పై విడుదలై కొన్ని వాయిదాలకు హాజరై, అనంతరం గత ఐదేళ్లుగా కోర్టుకు హాజరు కాకపోవడంతో జిల్లా మొదటి అదనపు జడ్జి కోర్టు శ్రీకాకుళం వారు ముద్దాయిపై నాన్ బెయిల్‌బుల్ వారంట్ జారీ చేశారు. శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సూచనలు మేరకు ఆందోళన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ముద్దాయి ఉన్నచోట విచారణ జరిపి, గుంటూరు పట్టణంలో అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తదుపరి కోర్టు కేసును త్వరితగతిన విచారణ కోసం ట్రయల్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఆమదాలవలస సర్కిల్ మరియు ఎస్సై, పొందూరు పోలీస్ స్టేషన్ వారు సమన్వయంతో సాక్షులను పక్కాగా హాజరుపరిచారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కింజరాపు శ్రీనివాసరావు వాదనలు వినిపించగా, కోర్టు ట్రయల్‌ను వేగవంతంగా పూర్తి చేసింది. తీర్పు ప్రకారం ముద్దాయిపై నేరాలు పూర్తిగా రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ, సెక్షన్ 498-ఎ ఐపీసీ క్రింద జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.2,000/ జరిమానా విధిస్తూ, గురువారం మొదటి అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు తీర్పు వెలువరించారు. జిల్లాలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇలాంటి కేసుల్లో చట్టపరమైన చర్యలను వేగవంతం చేసేందుకు పోలీసులు కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## విజయవాడ జిజిహెచ్‌లో కేన్సర్ లీనాక్ పరికరం ఏర్పాటు : మంత్రి సత్యకుమార్‌యాదవ్

**నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ సర్వజనాస్పత్రి (జీజీహెచ్) లో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన లినాక్ పరికరం ఏర్పాటుకు అన్ని స్థాయిల్లో కృషి జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి,హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేసారు.ఆస్పత్రిలో సేవల వినియోగం బాగా పెరిగిందన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో విజయవాడ లోక్ సభ సభ్యులు కేశినేని శివనాథ్, నగర ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావులతో మంత్రి సత్యకుమార్ గురువారం ప్రత్యేకంగా సమావేశమై విజయవాడలోని జీజీహెచ్ అభివృద్ధి గురించి చర్చించారు.విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో క్యాన్సర్ వైద్య సేవలు మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా లీనాక్ (లీనియర్ యాక్సిలరేటర్) పరికరాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ ఉన్నతాదికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న సత్యకుమార్‌తో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ క్యాన్సర్ వెద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. విజయవాడ జీజీహెచ్లో లినాక్ ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి (సామాజిక బాధ్యత) ఆర్థిక సహకారం అందేందుకు ఉన్న మార్గాలను పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చర్చల్లో పాల్గొన్న డైరెక్టరేటు అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు.




విజయవాడ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమావేశమైన మంత్రి సత్యకుమార్

28-11pg7exHMNWJQE -ff.qxd:28-11pg7exHMNWJQE -ff.qxd 1/1/02 7:28 AM Page 1



## జీర్ణోద్ధరణ ఆలయాలకు

# పూర్వ వైభవం



**ప్రధాన దేవాలయాల్లో తిరుమల తరహా విధానాలు**

**శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులకు అవకాశం**

**టిటిడి సమీక్షలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచం నలుచెరగులా తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు రూపొం దించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీని ఆదేశించారు. ఆధ్యాత్మికం, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా తిరుమల తిరుపతి దేవస్థానం మారాలని సూచిం చారు. గురువారం సచివాలయం లో దేవాదాయశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో అనుసరించే అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో అమలు చేసేందుకు ఆలోచన చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రసాదం తయారీ, క్యూ మేనేజ్మెంట్ సిస్టం సహా వివిధ అంశాల్లో ఈ విధానాలను అను సరిం చాలని దేవాదాయశాఖకు సూచనలు చేశారు. ప్రసాదాల తయారీ కోసం ఆర్గానిక్ ఉత్పత్తులను ఎంచుకోవాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల నిర్వహణకు సంబంధించి సాంకేతికతను వినియోగించాలని పేర్కొన్నారు. భక్తులకు దర్శన సౌలభ్యం కల్పించటమే ప్రధాన లక్ష్యంగా ప్రణాళికలు ఉం డాలని సూచనలు చేశారు. టీటీడీ భక్తుల పోర్టల్ ను ఆర్టీజీఎస్ తో అనుసం ధానిం చాలని ఆదేశిం చారు. తిరుపతిలో ఉన్న ఆస్పత్రులన్నీ ఓ మోడల్ గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానిస్తూ మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలోనే వీటి నిర్వహణ కూడా చేపట్టాలని సీఎం సూచించారు. అత్యుత్తమ వైద్య నిపుణులైన డాక్టర్లను కూడా శ్రీవారి సేవకులుగా ఆహ్వానించి ఈ ఆస్పత్రుల ద్వారా వైద్య సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి టీటీడీని ఆదేశించారు. అలాగే నేరుగా ఉత్పత్తిదారుల నుంచే ఔషధాలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను వేగంగా ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తిరుమల లో కాలుష్య నివారణకు ఈవీ వాహనాలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అన్ని సేవల్నీ వాట్సప్ గవర్నెన్స్ లోకి తీసుకువచ్చి భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు. వైకుంఠ ఏకాదశికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని టీటీడీకి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వైకుంఠ ఏకాదశికి అన్ని భాషల్లోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచనలు చేశారు. వీలైనంత మంది ఎక్కువ భక్తులు దర్శనాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. తిరుమలలో దివ్య ఔషధవనం, బయోడైవర్సిటీ కాపాడేలా చర్యలు చేపట్టాల న్నారు. తిరుమల కొండలపై వివిధ రకాల పుష్పజాతుల మొక్కలు నాటాలన్నారు. రాష్ట్రం లో కొత్తగా నిర్మించనున్న 5 వేల దేవాల యాలను రీడిజైన్ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఆ దేవాలయాల్లో ఆధ్యాత్మికత, ప్రశాం తత ఉట్టిపడేలా ప్రత్యేకంగా ప్రణాళిక చేయాలని సూచించారు. వీటి నిర్మాణాన్ని పాలకమండలి సభ్యుల కమిటీ పర్యవేక్షించేలా చూడాలన్నారు. కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ పై కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు.

# పరకామణి కేసులో మరిన్ని మలుపులు!

## - సుబ్బారెడ్డి, భూమన మళ్లీ విచారణ?



**తిరుపతి,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు ముడుపులుగా చెల్లించే హుండీ కానుకలు లెక్కించే పరకామణిలో జరిగిన చోరీ కేసు మరిన్ని మలుపులు తిరగనుందనే సంచలనం టిటిడిలో పెద్ద దుమారాన్ని రేపుతోంది. కోట్లరూపాయలు విలువైన ఈ చోరీ కేసులో సిఐడి అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టడం, అందులో భాగంగా నిందితుడు సివి రవికుమార్‌ను అతని కుటుంబసభ్యులను, మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిలను విచారణకు పిలిచి పలు కోణాల్లో వివరాలు రాబట్టినట్లు తెలిసిందే. మళ్ళీ బుధవారం విజయవాడలోని సిఐడి కార్యాలయంలో డిజి రవిశంకర్‌అయ్యన్నార్ మాజీ ఇఒ ధర్మారెడ్డిని, మాజీ సివిఎస్ఒ,ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిశోర్‌ను నాలుగుగంటలపైగా లోతైన విచారణ చేపట్టారు. అధికారులుగా తమ పరిధిలోనే ఈ కేసులో వ్యవహరించామని, కీలకం అప్పటి టిటిడి పాలకమండలియేనని, వాళ్ళు ఎలా చెబితే అలా చేశామని మాజీ ఇఒ వెల్లడించినట్లు సమాచారం. అప్పటి సివిఎస్ఒ కూడా విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం చోరీని కనుగొని పై అధికారులకు సమాచారం ఇవ్వడం, ఆ పై పోలీసులకు అప్పగించడం వరకే తమ బాధ్యత ఉంటుందనే కీలక వాదనలు విని పించారు. ఇప్పుడు మళ్ళీ పరకామణి చోరీ కేసు లో చోరీ జరిగిన విషయం, ఆ తరువాత కేసులో అరెస్ట్ గాకుండా చేయడం, చివరకు కేసును లోక్అదాలత్‌లో రాజీచేసుకోవడం వంటి బాగోతం వెనుక కీలక సూత్రధారులను సిఐడి గుర్తిం చింది. ఇప్పుడు కొత్తమలుపులు తిరిగే సూచనల్లో మళ్ళీ మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని శుక్రవారం(నేడు) విజయవాడలోని సిఐడి కార్యాలయంలో విచారణ చేయనుంది. ఇప్పటికే మరో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని పలు ప్రశ్నలడిగి సమాచారం రాబట్టిన సిఐడి తదుపరి చర్యలకు సిద్ధమవుతోందనేది కలకలంరేపుతోంది. తిరుమల పరకామణిలో ఉద్యోగికూడా కాని జీయంగారిమఠంలో గుమస్తా సివి రవికుమార్‌ను పరకామణిలో ఎవరు నియమించారు, అక్కడ విధులు నిర్వహించడం వెనుక ఎవరి పాత్ర ఉందనేది సమాచారం రాబట్టినా ఇంకా ఓ కొలిక్కి తీసుకురాలేక పోతున్నారు. ప్రతిరోజూలాగే హుండీ కానుకలను తిరుమల పరకామణిలో లెక్కిస్తారు. లెక్కించిన కరెన్సీ నోట్లు,చిల్లర నాణేలు, బంగారు ,వెండి ఆభరణాలను, విదేశీ కరెన్సీ వివరాలను గుమస్తా రవికుమార్‌కు సిబ్బంది తెలియజేస్తారు. ఆ సమయంలో రవికుమార్ ఎలాంటి అక్రమాలకు. తప్పుడు చేశారనేది గుర్తించలేదు. అయితే 2023 ఏప్రిల్‌లో భక్తు లు సమర్పించిన హుండీ కానుకల్లో 920 వరకు విదేశీ కరెన్సీని అతను చేతివాటం చూపి చోరీచేశాడనే విషయాన్ని సిసికెమెరాల్లో అప్పటి పరకామణి ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ కనిపెట్టి పట్టుకున్నారు. తదుపరి అతన్ని పై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్‌పోలీసులకు అప్పగించాడు. చోరీ జరిగిన ఉదంతంపై అప్పట్లోనే ఏవిఎస్ఒ చేసిన ఫిర్యాదుపై తిరుమల పోలీసులు 24/2023 ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ కేసులో తదుపరి చట్టప్రకారం చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాల్సిన నిందితుడ్ని తప్పించి ఏకంగా లోక్‌అదాలత్‌లో అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగించి రాజీ చేసేశారు. ఇందుకుగాను రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను శ్రీవారికి కానుకగా అప్పటి బోర్డు పెద్దలు రాయించుకుని స్వాధీనం చేసుకున్నారు.

## ఉంగుటూరులో 1న ముఖ్యమంత్రి పర్యటన

**ఏలూరు, నవంబర్, 27 :** డిసెంబర్,1వ తేదీన ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారని, అందుకు సంబంధించి ఆయా ప్రదేశాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ, బంగారు కుటుంబాలను కలిసి, మార్గదర్శకులతో సమావేశమయ్యే అవకాశం ఉందని, . అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. గొల్లగూడెం, గోపీనాథపట్నం లలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్, సిపి, లకు ఏర్పాట్లు ఆటోక్యాడ్ ద్వారా వివరిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జరగబోయే భవానీ దీక్షల మాల విరమణల ఏర్పాట్లను కలెక్టర్ లక్ష్మీషా, సిపి రాజశేఖర్ బాబు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆటోక్యాడ్ ద్వారా రూపొందించిన మ్యాప్ ద్వారా ఇఓ వికె శీనా నాయక్ కలెక్టర్, సిపిలకు ఏర్పాట్లను, రూట్ మ్యాప్‌ను వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్లు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళాలు : దుర్గమ్మవారి ఆలయం లో నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళం గురువారం హైదరాబాద్‌కు చెందిన సాత్విక్, సంహిత దంపతులు అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన ఎం నారాయణస్వామి పేరిట వారి కుటుంబభ్యులు విరాళంగా రు.1,01,116లను అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు. - వెబ్‌సైట్ ద్వారానే సేవాదారుల రిజిస్ట్రేన్లు :ఇకనుండి దుర్గమ్మవారి ఆలయంలో సేవలను సేవాదారులు హెచ్‌టిటిపిఎస్://దుర్గమల్లేశ్వరస్వామి.కాం/రిజిస్ట్రేషన్ ద్వారా రిజిస్రేషన్‌లు చేసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారానే సేవలను నిర్వహిస్తామన్నారు.

# బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిసెంబరు 14 నుంచి ఉచిత సివిల్స్ కోచింగ్ : మంత్రి సవిత

## - 7న అర్హత పరీక్ష ,11న ఫలితాలు వెల్లడి - గతేడాది శిక్షణ పొందిన వారూ అర్హులే



**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డల ఉన్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్ లో ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11వ తేదీన అర్హత పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ భవన్ లో రిపోర్టు చేయాలని తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులన్నారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవొచ్చునని తెలిపారు. ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణకు బీసీ అభ్యర్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకూ అవకాశమిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. 100 సీట్లలో బీసీలకు 66 సీట్లు, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 సీట్లు కేటాయిస్తున్నామన్నారు. మహిళలకు 34 శాతం రిజర్వేషన్లు అమలుచేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ రామచంద్రరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు అండగా ఉంటాం

**- మంత్రి అచ్చెన్నాయుడు**

**న చివాలయం,నవంబర్ 27,ప్రభాతవార్త :** మొక్కజొన్న కొనుగోలు అంశంపై వ్యవసాయశాఖ ఉన్నతాధి కారులు, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడ క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్నరైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యక చర్యలు చేపడుతుందని స్పష్టంచేశారు. పౌల్ట్రీ,ఫార్మా రంగం,ఈతనల్,స్టార్చ్,ట్రేడర్ల రేట్లు తగ్గించకుండా,క్వాంటిటి తగ్గించకుండా కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించారు. పరిశ్రమలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ఖరీఫ్ 2025కనీస మద్దతు ధర కింద మొక్కజొన్న సేకరణకు అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సీజన్‌లో ముఖ్యమైన జిల్లాల్లో 2,32,301హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరగగా, రైతులను రక్షించేందుకు, ఈ క్రమంలో రూ.780.30కోట్ల బడ్జెట్‌ను విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు పేర్కొన్నారు. అదనంగా నంధ్యాల జిల్లాలో ఏపి మార్క్‌ఫెడ్, ఫార్‌మార్ట్ అగ్ టెక్ ప్లాట్‌ఫార్మ్ మరియు ఐఎఫ్‌సి మద్దతుతో కొత్త మార్కెట్ అనుసంధాన పైలట్ ప్రాజెక్టు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు లాజిస్టిక్స్,నిల్వ,డిజిటల్ ట్రేసబిలిటి వంటి సౌకర్యాలు అందించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో పౌల్ట్రీ,పశువుల దాణా తయారీదారులు,స్టార్చ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,డిస్టిలరీలు,ఏథనాల్ బయో ఫ్యూయల్ యూనిట్లు,వాణిజ్య సంస్థలతో పెద్దస్థాయి సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న వినియోగించే అన్ని పరిశ్రమలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా రైతులకు మార్కెట్ అవకాశాలు పెంచడం లక్ష్యమని చెప్పారు. మొక్కజొన్న రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతుల నష్టపోకుండా, మార్కెట్‌ను స్థిరపరిచే అన్ని చర్యలు ప్రభుత్వం వేగంగా చేపడుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# మతం ఏదైనా మానవత్వం మరువకూడదు

**భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**మంగళగిరిలో నూర్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** మతం ఏదైనా మానవత్వం ముఖ్యమని, భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆర్టీసీ డిపో వద్ద పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన నూర్ మస్జిద్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు దక్కింది. నాకున్న అవకాశాల మేరకు సేవ చేస్తున్నా. సీఎం చంద్రబాబునాయుడు గారికి రాష్ట్రానికి సేవ చేసే అవకాశం దక్కింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు. కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించాలి. సమాజంలో ఇంకా పేదరికం ఉంది. పేదరికంలో ఉన్నవారిని అందులో నుంచి బయటకు తీసుకురావాలి. భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, పట్టుదల చాలా అవసరం. 2019లో దేవుడు నాకు పరీక్ష పెట్టాడు. నన్ను అనేక మంది ఎగతాళి చేశారు. అదే దేవుడు నాకు శక్తి కూడా ఇచ్చాడు. క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తే విజయం దక్కుతుంది. మనందరికీ దేవుడు శక్తి ఇచ్చాడు. దానిని వినియోగించుకోవాలి. కష్టాలు అందరికీ ఉంటాయి. వాటిని అధిగమించాలి. అందరూ రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. కాలం మారింది. అందరూ చదువుకోవాలి. భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి." అని పేర్కొన్నారు. "2047 నాటికి దేశాన్ని అగ్రపథాన నిలిపేందుకు ప్రధాని మోడీ కృషిచేస్తున్నారు. మెరుగైన సమాజం కోసం నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉంది. మహిళలను గౌరవించాలి. దేవుడు నాపై పవిత్ర బాధ్యత పెట్టాడు. దానిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. మన మధ్య చిచ్చుపెట్టేందుకు చాలా మంది ప్రయత్నిస్తారు. ప్రశాంతంగా ఉండాలి. బాగా పనిచేశారని ప్రజలు గుర్తించినప్పుడు నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటా. కలిసికట్టుగా పనిచేద్దాం" అని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హాజీ షేక్ నాగుల్ మీరా, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, మసీదు కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ, మహమ్మద్ ఫిరోజ్, షేక్ సౌఖత్ అలీ, షాహిద్ అలీ, జాఫర్, నజీర్, ఆసిఫ్, అబ్దుల్లా కుట్టి, పలువురు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## కుప్పంలో పుదుచ్చేరి పోలీసుల సోదాలు

**- అదుపులో ముగ్గురు అంతరాష్ట్ర దొంగలు**

**- ఏడు లక్షల నగదు..బంగారం రికవరీ !!**

**కుప్పం,నవంబర్ 27 ప్రభాతవార్త** పుదుచ్చేరి రాష్ట్రంలో చోరీలకు పాల్పడి చిత్తూరు జిల్లా కుప్పం మండలం కొత్తిండ్లు గ్రామంలో తలదాచుకుంటున్న ఓ అంతరాష్ట్ర దొంగల ముఠాను గురువారం పుదుచ్చేరి పోలీసులు అదుపులో తీసుకున్నారు. వీరినుంచి సుమారు ఏడు లక్షల నగదు, పన్నెండు తులాల వరకు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. స్థానిక పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మండలం మల్లానూరుకు చెందిన తిరుమలేష్, శారద, వల్లి అనే ముగ్గురు కొత్తిండ్లు గ్రామంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వీరు పుదుచ్చేరి, ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల శారద, వల్లి పుదుచ్చేరిలో కాశీకి వెళ్లి వచ్చిన ఓ వృద్ధురాలు తమ బంధువుల ఇంట్లో దాచి ఉంచిన సుమారు 22సవర్ల బంగారం, 1.10లక్షల నగదు ఓ సంచిలో పెట్టుకుని రోడ్డు దాటుతుండగా శారద, వల్లి కలసి తాము రోడ్డుదాటిస్తామంటూ చెప్పి రోడ్డు దాటించాక వృద్ధురాలినుంచి నగదు, బంగారం కొట్టేశారన్నారు. దీంతో వృద్ధురాలు పుదుచ్చేరి పోలీసులను ఆశ్రయించింది. అక్కడ సిసి టివి ఫుటేజ్‌లో ఇద్దరు కి'లేడీ'లను పోలీసులు గుర్తించి వారి ఆచూకీ తెలుసుకుని కొత్తిండ్లు చేరుకుని సోదాలు చేసి ఏడు లక్షల నగదు, సుమారు 12తులాల బంగారాన్ని స్థానిక పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం కుప్పంలో కలకలం రేకెత్తించింది.

# రూ.48.50 లక్షలతో ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి:మంత్రి కొలుసు పార్థసారథి**

**ఏలూరుస్రూజివీడు, నవంబరు 27: ప్రభాతవార్త** నూజివీడు మండలం, నూజివీడు యంపిడివో కార్యాలయ ప్రాంగణం లో గురువారం రూ 20 లక్షలుతో ఆధునికరించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రారంభోత్సవం, రూ 25 లక్షలుతో సమావేశ మందిరంకు శంకుస్థాపన, రూ 3.50 లక్షలతో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కార్యాలయం ప్రారంభోత్సవాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కార్యాలయంలో ఆంధ్ర 2047 యాక్షన్ ప్లాన్, ప్రజా ధర్బార్ పిజిఆర్ యస్ అర్జీలుపై సంబంధిత అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్న "స్వర్ణ ఆంధ్ర 2047" అనే ప్రభు త్వ దార్శనికతను అమలు చెయ్యడానికి ఉద్దేశిం చిన ప్రణాళిక అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో "విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్" కార్యాలయాలను ఏర్పాటు చేశామని, ఈ ప్రణాళిక ఆర్థికాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం, సామాజిక పురోగతి మరియు సుపరిపాలన వంటి వాటిపై దృష్టి సారిస్తుందని తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, తలసరి ఆదాయాన్ని 55 లక్షలకు పెంచడం ప్రధాన లక్ష్యం అన్నారు. నియోజకవర్గ స్థాయిలో అమలును పర్యవేక్షించడానికి మరియు పురోగతిని ట్రాక్ చేయడానికి "విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్" లను ఏర్పాటు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలతో సమన్వయం చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించడం జరుగుతుందన్నారు. రాబోయే తరాలు వారికి జీవన ప్రమాణాలు విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించడానికి ముందుగానే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మన భూములు ప్రాణపదంగా చూసుకుంటామని ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉంటేనే మనకు ఉపయోగ పడతాయని అన్నారు. వారం వారం ప్రజా ధర్బార్ నిర్వహిస్తామని, ప్రజలు నుండి వచ్చిన ప్రతి అర్జీకి నిర్ణీత సమయంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. 60 రోజులు దాటినను పరిష్కారం కాకపోతే నేను స్వయంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డియల్డివో పి.వెంకట రత్నం, తహాశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.

## వైకుంఠ దర్శనాల ఇ డిప్ రిజిస్ట్రేషన్‌కు అనూహ్యస్పందన

**- ఒక్కరోజే 4,63,111మంది నమోదు**

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాల్లో డిసెంబర్30,31,జనవరి 1తేదీలు మూడురోజుల ఇ డిప్ రిజిస్ట్రేషన్‌కు అనూహ్యస్పందన కనిపించింది. తొలిసారిగా టిటిడి అమలుచేసిన ఆన్‌లైన్ ఇ డిప్ విధానంలో గురువారంఉదయం 10గంటలకు మొదలైన రిజిస్ట్రేషన్ సాయంత్రం 6గంటలవరకు 4,63,111మంది భక్తులు నమోదు చేసుకున్నారు.ఇందులో వాట్సాప్‌ద్వారా2,60,665మంది, వెబ్‌సైట్‌ద్వారా 1,73,651మంది భక్తులు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఇలా డిసెంబర్1వతేదీ వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ 2వతేదీ మధ్యాహ్నం 2గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు భక్తులకు అందించబడతాయి. ఈ టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే తొలిమూడురోజులు తిరుమల ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు.

ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే విడుదలచేస్తున్న విషయం విదితమే. మొత్తం 182 గంటల్లో 164గంటలు సామాన్యభక్తులకు దర్శనం కల్పిస్తారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిన వీఆర్వో

**- తహాశీల్దార్ కార్యాలయం వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాత వార్త :** లంచం తీసుకుంటూ ఒక వీఆర్వో ఏసీబీ అధికారులకు చిక్కారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ఏసీబీ దాడుల్లో మారేడుపూడి, అక్కిరెడ్డిపాలెం గ్రామాల వీఆర్వో మాణిక్యం సూర్యనారాయణ రైతు నుంచి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. విశాఖపట్నం ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సాలాపు శ్రీనివాసరావు తన తండ్రి సంజీవరావు ఈ ఏడాది మే 30 న చనిపోవడంతో రెవెన్యూ రికార్డులను తన తల్లి దేముడమ్మ పేరున మార్చాలని సెప్టెంబర్ నెలలో మ్యూటేషన్ దరఖాస్తు చేసుకున్నారు. నేటివరకు పేరును మార్పు చేయకుండా వీఆర్వో ఆయనను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. చివరకు 50 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారని, 30 వేలకు ఒప్పందం చేసుకుని 20 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు.



# జనవరి 9 నుంచి డబ్ల్యూపీఎల్

## ముంబయి వేదికగా నెల రోజులు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని అతిపెద్ద మహిళా క్రికెట్ లీగ్‌లలో ఒకటైన డబ్ల్యూపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలైంది. సుమారు నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నమెంట్ జనవరి 9, 2026న తొలి మ్యాచ్ నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమై, ఫిబ్రవరి 5 న వడోదరలోని బిసిఎ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో (టైటిల్ పోరు)తో ముగుస్తుంది. ఈ టోర్నమెంట్ రెండు నగరాల్లో జరుగుతుందని బీసీసీఐ ప్రకటించింది. ఈ డబ్ల్యూపీఎల్‌లో జట్లు లీగ్ దశలో ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. లీగ్ దశలో మొదటి స్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండో, మూడో స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. సాధారణంగా డబ్ల్యూపీఎల్ సంప్రదాయం ప్రకారం, టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ గత సీజన్ ఛాంపియన్, రన్నరప్ జట్ల మధ్య జరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన గత సీజన్ విజేతలైన ముంబై ఇండియన్స్, రన్నరప్ అయిన ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జనవరి 9 న తొలి మ్యాచ్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఇక గత మూడు సీజన్లలో ఈ టోర్నమెంట్ క్రమంగా ప్రజాదరణ పొందుతోంది. 2023లో ముంబై ఇండియన్స్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్‌ను గెలుచుకుంది. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, 2025లో ముంబై ఇండియన్స్ మళ్లీ ఛాంపియన్‌గా నిలిచింది.

ఆట



# భారత్ విజయం

## 3-2 తేడాతో న్యూజిలాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, నాల్గవ పూల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. మలేషియాలోని ఇపోలో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు న్యూజిలాండ్‌తో తలపడింది. న్యూజిలాండ్ నుంచి తొలి ఒత్తిడి వచ్చిన తర్వాత, భారత్ దాన్ని అధిగమించి తమకు లభించిన ఏకైక అవకాశాన్ని గోల్‌గా మార్చుకుంది. ఫలితంగా మొదటి క్వార్టర్ ముగించే సమయానికి భారత్ జట్టు 1-0 ఆధిక్యం సంపాదించింది. బ్లాక్ స్టిక్స్ రెండవ క్వార్టర్‌ను అదే దూకుడుగా ప్రారంభించి పెనాల్టీ కార్నర్‌ను కూడా గెలుచుకుంది. అయితే దాన్ని గోల్‌గా మార్చడంలో న్యూజిలాండ్ విఫలమవ్వడంతో భారత్ తన ఆధిక్యాన్ని కొనసాగించింది. మూడవ క్వార్టర్‌లో పెనాల్టీ కార్నర్ లభించింది. కెప్టెన్ సంజయ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను గోల్‌గా మార్చడంతో భారత్ స్కోరు 2-0కి చేరుకుంది. గోల్ కీపర్లు ఇద్దరూ భారత్ జట్టులోని పవన్, న్యూజిలాండ్ యొక్క హేవార్డ్ తమ ఆటను వేగవంతం చేస్తూ రెండు జట్లకు బహుళ పెనాల్టీ కార్నర్ అవకాశాలను అడ్డుకున్నారు. చివరకు 43వ నిముషంలో జార్జ్ బేకర్ ఫీల్డ్ గోల్‌తో న్యూజిలాండ్ స్కోర్‌కార్డ్‌ను తెరవడంతో స్కోర్ 2-1గా చేరింది. 48వ నిముషంలో అద్భుతంగా లభించిన పెనాల్టీ కార్నర్‌ను జార్జ్ బేకర్ ఐదు నిమిషాల్లోనే గోల్‌గా మలిచాడు. దీంతో న్యూజిలాండ్ స్కోరు 2-2తో సమం అయింది.54వ నిముషంలో కార్తీ సెల్వం ఫీల్డ్ గోల్‌తో భారత్‌ను తిరిగి 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. చివరి క్వార్టర్ ప్రారంభంలోనే బేకర్ పెనాల్టీ కార్నర్ గోల్ చేయడం ద్వారా వారి 2 గోల్స్ తప్పాయి. చివరి 7 నిమిషాల్లో కార్తీ అద్భుత ప్రదర్శనతో భారత్ తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. చివరి విజిల్ వరకు ఆధిక్యంలో ఉండి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అంతకు ముందు ఆతిథ్య మలేషియాపై 4-3 తేడాతో విజయం సాధించిన భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని న్యూజిలాండ్‌పై తన విజయ జోరును కొనసాగించింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు 4 ఆటల్లో 9 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# డేంజర్‌లో టీమిండియా



## ఫైనల్ రేస్‌కు చేరేనా?

### పాయింట్ల పట్టికలో దిగజారిన ర్యాంక్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్ రేసుకు సంబంధించి టీమిండియా ప్రమాదంలో పడింది. దక్షిణాఫ్రికా చేతిలో దారుణంగా ఓటమి పాలైన టీమిండియా డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానం నుండి దిగజారిపోయింది. ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా ప్రస్తుత పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. అయితే, ఈ సిరీస్‌తో భారత జట్టు స్థానం మరింత దిగజారింది. ఇప్పుడు పాకిస్తాన్ కంటే దిగువకు పడిపోయింది. ఒక సంవత్సరం వ్యవధిలో టీం ఇండియా స్వదేశంలో రెండవ టెస్ట్ సిరీస్ ఓటమిని చవిచూసింది. కేవలం ఇది ఓటమి కాదు, రెండవ వైట్‌వాష్. 2024లో న్యూజిలాండ్, ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా భారత జట్టు పరువు తీసేసింది. గౌహతిలో జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా భారత్‌ను 408 పరుగుల భారీ తేడాతో ఓడించి, సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. టీం ఇండియా అవమానకరమైన ఓటమిని చవిచూడడమే కాకుండా, ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానానికి పడిపోయింది. మరోవక్క టీమిండియా పరిస్థితి దిగజారుతోంది. జూన్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు డబ్ల్యూటిసి 2025-27 సైకిల్ ప్రారంభమైంది. ఆ పర్యటన నుంచి టీం ఇండియా మొత్తం తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగు మాత్రమే గెలిచి, నాలుగు ఓడిపోయింది, ఒకటి డ్రా అయింది. తత్ఫలితంగా ఈ తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌లలో టీం ఇండియా 52 పాయింట్లను కలిగి ఉంది. అయితే ఈ పాయింట్ల శాతం 48.15కి తగ్గిపోయింది. ఫలితంగా, టీం ఇండియా నాల్గవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పడిపోయింది. ఈ టెస్ట్ సిరీస్‌కు ముందు, టీమిండియా మూడవ స్థానంలో ఉంది. కానీ, కోల్‌కతా టెస్ట్ ఓడిపోయిన తర్వాత, పాయింట్ల శాతం 54.17గా ఉంది. దీంతో నాల్గవ స్థానానికి పడిపోయింది. అయితే, గౌహతిలో గెలవలేకపోవడం వల్ల పాకిస్తాన్ 50 పాయింట్ల శాతంతో నాల్గవ స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా విషయానికొస్తే, 25 సంవత్సరాల తర్వాత భారతదేశంలో సిరీస్ గెలిచి క్లీన్ స్వీప్ పూర్తి చేసింది. టెంబా బావుమా నేతృత్వంలోని ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ జట్టు ప్రస్తుతం నాలుగు టెస్టుల్లో మూడు విజయాలతో రెండవ స్థానంలో ఉంది. 36 పాయింట్లు, 75 పాయింట్ల శాతం సంపాదించింది. ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా, శ్రీలంక 66.17 శాతం పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది.



# బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు తన్వి

**న్యూఢిల్లీ:** సయ్యద్‌మోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌ప్లేయర్లు విజయాలతో అదరగొట్టారు. గురువారం భారత బ్యాడ్మింటన్ సీజన్‌లో అత్యంత అద్భుతమైన ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. 16 ఏళ్ల తన్వి శర్మ మాజీ ప్రపంచ ఛాంపియన్ నోజోమి ఒకుహారాను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. మహిళల సర్క్యూట్‌లో అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణితో తలపడిన తన్వి, తొలి గేమ్‌ను 13-21తో కోల్పోయింది. కానీ రెండవ గేమ్‌లో దూకుడుగా నెట్ ప్లేతో గేర్లు మార్చిన తన్వి చివరి రెండు పాయింట్లను సాధించి 13-21, 21-16, 21-19 తేడాతో విజయాన్ని నమోదు చేసింది. అలాగే టాప్ సీడ్ ఉన్నతి హుడా, రక్షిత శ్రీ, శ్రీకాంత్, కిరణ్ జార్జ్, గాయత్రి తదితరులు గెలుపు బాటలో దూసుకెళుతున్నారు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి ప్రత్యర్థి ఆకర్షి కశ్యప్‌ను 21-13, 21-18 తేడాతో ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ సింగపూర్‌కు చెందిన టెహ్ 21-19, 21-17 తేడాతో భారత్‌కు చెందిన రిత్విక్ సంజీవిని ఓడించి 16వ రౌండ్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అలాగే శ్రీకాంత్ కవిన్ తంగంను 21-13, 21-10 తేడాతో ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఏడో సీడ్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ తన మహిళల సింగిల్స్ ఛాలెంజ్‌ను 21-12, 21-14 తేడాతో శ్రేయ లేలేపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ విభాగంలో కిరణ్ ఇజ్రాయెల్‌కు చెందిన డేనియల్ దుబోవెంకోను 21-17, 21-9 తేడాతో ఓడించాడు.

# కాసులు కురిపించిన వేలం

## అత్యధికంగా రూ.3.20 కోట్లకు అమ్ముడైన క్రికెటర్ దీప్తి

**న్యూఢిల్లీ:** డబ్ల్యూపీఎల్ 2026, నాలుగో సీజన్ వేలంలో స్టార్ ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. ఆక్షనీర్ మల్లికా సాగర్ నిర్వహిస్తున్న ఈ వేలంలో ఈమధ్యే ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో అదరగొట్టిన క్రికెటర్లు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఢిల్లీలో మెగా వేలం మొదలైంది. ఇటీవలే వరల్డ్ కప్‌లో అదరగొట్టిన దీప్తి శర్మ రూ.3.20 కోట్లు పలికింది. మ్యాచ్ విన్నర్ అయిన దీప్తిని ఆర్టీఎం ద్వారా యూపీ వారియర్స్ సొంతం చేసుకుంది. ప్రపంచకప్‌లో రెండు శతకాలతో రెచ్చిపోయిన లారా వొల్వార్డ్‌ను రూ.1.20 కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్ పట్టేసింది. అయితే ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీకి మాత్రం వేలంలో చుక్కెదురైంది. అలీసా, తంజిమ్ బ్రిట్స్ వంటి స్టార్ ప్లేయర్లను కొనేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు. భారత పేసర్ రేణుకా సింగ్ రూ.60 లక్షలకు గుజరాత్ జెయింట్స్ గూటికి చేరింది. సెమీఫైనల్లో టీమిండియాపై సెంచరీ బాదిన ఆస్ట్రేలియా అమ్మాయి ఫొబే లిచ్‌ఫీల్డ్ రూ. 1.20 కోట్లు, గత సీజన్‌లో ఢిల్లీని నడిపించిన మేగ్ లానింగ్‌ను రూ.1.9కోట్లకు యూపీ వారియర్స్, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సోఫీ ఎకిల్‌స్టోన్‌ను రూ.80 లక్షలకు యూపీ,




న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు సొంతం చేసుకున్నాయి. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డెవినె రూ.2కోట్లు పలికింది. ఆల్‌రౌండర్ అయిన డెవినె కోసం ఢిల్లీ, యూపి వారియర్స్ పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ భారీ ధరతో కివీస్ స్టార్‌ను కొన్నది. టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ శ్రీ చరణి కోటి కొల్లగొట్టింది.
గత సీజన్‌లో రూ.55 లక్షలకే తీసుకున్న ఢిల్లీ ఈసారి రూ.1.30 కోట్లకు సొంతం చేసుకుంది. వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయాల్లో కీలకమైన పేసర్ క్రాంతి గౌడ్ రూ.1.50 కోట్లు పలికింది. ఆల్‌రౌండర్ రాధా యాదవ్‌ను రాయల్ ఛాలెంజర్స్ రూ.65 లక్షలకు, స్పిన్నర్ ఆశా శోభనను యూపీ రూ.1.10 కోట్లకు దక్కించుకున్నాయి. లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లను ఇరుకున పెట్టే పేస్ గన్ ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్‌ను ఆర్సీబీ రూ.90 లక్షలకు దక్కించుకుంది.

# బిట్‌కాయిన్ 91,000 డాలర్లు

## వారం రోజుల్లో ఇదే తొలిసారి...

### పెద్ద ఇన్వెస్టర్ల మొగ్గు


### ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గుతాయనే అంచనాలతో మళ్లీ జోరుగా కొనుగోళ్లు

**న్యూయార్క్, నవంబరు 27:** బిట్‌కాయిన్ మళ్ళీ పుంజుకుంది. వారం రోజుల పతనం తర్వాత 91,000 డాలర్లు దాటింది. షార్ట్ సెల్లింగ్ క్లోజ్ అవ్వడం, పెద్ద ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, వడ్డీ రేట్లు తగ్గుతాయనే అంచనాలు దీనికి కారణాలు. ఇథేరియం, ఇతర క్రిప్టోలు కూడా జోష్‌లో ఉన్నాయి. మార్కెట్ కాస్త స్థిరపడినా, భవిష్యత్తులో పెద్ద కదలికలు ఉండొచ్చు. అతి పెద్ద క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ (బిటిసి)



చాలా రోజుల తర్వాత లాభాల్లోకి మళ్లింది. గత వారం రోజుల్లో మొదటిసారి ధర 91,000 డాలర్లు దాటింది. దీంతో నెల రోజుల డౌన్ ట్రెండ్ వల్ల భారీగా నష్టపోయిన క్రిప్టో ఇన్వెస్టర్లకు ఇప్పుడు కాస్త ఉపశమనం లభించినట్లు అయింది. మార్కెట్ స్థిరంగా ఉన్నందున ఇన్వెస్టర్లు మళ్లీ కొనుగోళ్లు ప్రారంభించారు. ఫలితంగా బుధవారం బిట్ కాయిన్ ధర 4 శాతానికిపైగా పెరిగింది.
అమెరికా మార్కెట్లో, బుధవారం ఇంట్రాడేలో బిట్‌కాయిన్ ధర 4 శాతం జంప్ చేసి 91,280 డాలర్లకు చేరింది. ఇథేరియం కూడా 4 శాతానికిపైగా పెరిగి 3,034 డాలర్లకు చేరింది. ఇతర క్రిప్టోల్లో కూడా జోష్ కన్పించింది. ఎక్స్ఆర్‌పి, బిఎన్‌బి, సొలానా, ట్రాన్, డోజ్ కాయిన్, కార్డనో, హైపర్ లిక్విడ్ కూడా ఇవన్నీ 4 శాతానికిపైగా ర్యాలీ చేశాయి.
కాగా, అక్టోబర్ మొదట్లో బిట్ కాయిన్ రికార్డు స్థాయిలో 1,26,000 డాలర్లకు చేరింది. ఆ స్థాయితో పోలిస్తే ఇప్పుడు 28శాతం తక్కువ ధర వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది భారీ పతనం కాదు. మళ్లీ నెమ్మదిగా రికవరీ అవుతోంది.
చాలా మంది క్రిప్టో ఇన్వెస్టర్లు బిట్ కాయిన్ ఇంకా పడిపోతుందని భావించి షార్ట్ సెల్ చేశారు. కానీ ధర పైకి వెళ్లడం చూసి కొంటున్నారు. గత పొజిషన్లు క్లోజ్ చేస్తున్నారు. దీంతో బిట్‌కాయిన్ మరింత పైకి దూసుకెళ్తోంది. ఇనిస్టిట్యూషన్ ఇన్వెస్టర్లు కూడా మళ్లీ బిట్‌కాయిన్ కొనుగోళ్లకు ఆసక్తి చూపిస్తున్నారు. గత 4 రోజుల్లో 2 రోజులు బిటిసి ఇటిఎఫ్‌కి ఇన్‌ఫ్లో వచ్చింది. పెద్ద పెట్టుబడిదారులు మళ్లీ కొంటున్నారు. ఎక్స్‌చేంజ్‌ల నుంచి 1.8 మిలియన్ బిట్‌కాయిన్ కొనుగోలు చేశారు. ఇది బైయింగ్ సిగ్నల్. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉండటం కూడా బిట్‌కాయిన్‌కు బూస్ట్ ఇస్తోంది. డిసెంబర్‌లో రేట్ కట్ ఉండొచ్చని భావిస్తున్నారు.

వాణిజ్యం



## ట్రేడింగ్‌లో సరికొత్త శిఖరాలకు

# స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 86026, నిఫ్టీ 26,306

### ఆపై స్వల్ప లాభాలతో ముగింపు

### మిడ్‌క్యాప్ లాభపడగా, స్మాల్‌క్యాప్ సూచీ నష్టపోయిన వైనం

### బ్యాంకింగ్, ఐటి షేర్లలో కొనుగోళ్లు.. ఆటో, మెటల్ షేర్లలో అమ్మకాలు

### జిడిపి గణాంకాలు, ఆర్‌బిఐ పాలసీపై మార్కెట్ దృష్టి

**ముంబై, నవంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం సరికొత్త రికార్డులు సృష్టించాయి. ట్రేడింగ్ సమయంలో చారిత్రాత్మక గరిష్ఠాలను తాకినప్పటికీ, చివరికి స్వల్ప లాభాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. భారత స్టాక్ మార్కెట్ల సరికొత్త చరిత్ర తొలిసారిగా 86,000 మార్కును దాటిన సెన్సెక్స్ 26,306 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరిన నిఫ్టీ వెల్లువెత్తిన విదేశీ పెట్టుబడులు వడ్డీ రేట్ల తగ్గింపుపై పెరిగిన అంచనాలు.. భారత స్టాక్ మార్కెట్లు సరికొత్త చరిత్ర సృష్టించాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిలను నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 86,000 మార్కును దాటి 86,026.18 వద్ద కొత్త రికార్డు సృష్టించగా, నిఫ్టీ సైతం 26,306.95 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది.
మరోవైపు ప్రపంచ మార్కెట్ల నుంచి వస్తున్న సానుకూల సంకేతాలు కూడా సూచీల ర్యాలీకి దోహదపడ్డాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు 85 శాతానికి చేరడంతో అంతర్జాతీయంగా ఇన్వెస్టర్లలో ఉత్సాహం నెలకొంది. దీనికి తోడు వచ్చే వారం ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమావేశం జరగనున్న నేపథ్యంలో మదుపరులు సానుకూలంగా వ్యవహరిస్తున్నారు.
నిఫ్టీ50లో బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, లార్సెన్ అండ్ టూబ్రో వంటి షేర్లు 2 శాతం వరకు లాభపడి మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ఆసియా, అమెరికా మార్కెట్లు కూడా లాభాల్లో ట్రేడ్ అవ్వడం దేశీయ సూచీల జోరుకు అదనపు బలాన్నిచ్చింది. బుధవారం ఒక్కరోజే రూ. 4,778.03 కోట్ల విలువైన భారత ఈక్విటీలను కొనుగోలు చేయడం మార్కెట్లకు భారీ ఊతమిచ్చింది.
అయితే ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 110.87 పాయింట్లు లాభపడి 85,720.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 10.25 పాయింట్ల స్వల్ప లాభంతో 26,215.55 వద్ద నిలిచింది.
బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.08 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.53 శాతం నష్టపోయింది. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. అయితే, ఆటో, మెటల్, ఎనర్జీ, రియల్టీ వంటి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ కంపెనీలలో బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడ్డాయి.
రేపు వెలువడనున్న జీడీపీ గణాంకాలు, అమెరికాభారత్ ఒప్పందం, రాబోయే ఆర్‌బీఐ పాలసీ సమావేశం వంటి కీలక అంశాలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. మార్కెట్ తదుపరి దిశను ఈ పరిణామాలు నిర్దేశిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

# రియల్ ఎస్టేట్‌లో హైదరాబాద్ నం.2

## బడ్జెట్ ఇళ్ల విభాగంలో 35 శాతం వృద్ధి నమోదు

## లగ్జరీలో 41శాతం, మిడ్ రేంజ్‌లో 49శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, నవంబరు 27:** రియల్ ఎస్టేట్‌లో దేశంలోని ప్రధాన నగరాల్లో సరాసరి 50శాతం వృద్ధి నమోదైంది. ప్రధానంగా హౌసింగ్ మార్కెట్‌లో దేశ రాజధాని ఢిల్లీ టాప్‌లో నిలిచినా, బడ్జెట్ ఇళ్లు, మిడ్ రేంజ్ విభాగాల్లో హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధిస్తోంది. గత మూడేళ్లుగా భారతదేశ హౌసింగ్ మార్కెట్‌లో పెద్ద మార్పు వచ్చింది. లగ్జరీ ఇళ్ల కొనుగోళ్లు బాగా పెరిగాయి. అంతేస్థాయిలో మిడ్ రేంజ్, బడ్జెట్ ఇళ్ల విభాగాల్లోనూ అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రగతికారక నగరాలుగా గుర్తింపు పొందిన హైదరాబాద్, బెంగళూరు సిటీలు ముంబై, ఢిల్లీని ఢీకొడుతున్నాయి. తాజాగా ఎఎన్ఎఆర్ఓసికె విడుదల చేసిన డేటా ప్రకారం.. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి ప్రముఖ నగరాలలో అన్ని బడ్జెట్ విభాగాలలో అత్యధికంగా గృహాల ధరల పెరుగుదలను నమోదు చేసింది. అదేంటంటే.. 2022 నుండి 2025 మధ్యకాలంలో లగ్జరీ, మిడ్‌రేంజ్ ఇంకా బడ్జెట్ గృహాల విభాగాలలో దేశంలోని అన్ని ఇతర నగరాల



కంటే ఢిల్లీ ఎన్‌సీఆర్ అగ్రస్థానంలో ఉంది. ఈ అనూహ్య వృద్ధి భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ప్రధాన కేంద్రంగా ఎన్‌సీఆర్‌ను నిలబెట్టింది. ప్రస్తుతం మార్కెట్లో సుమారు రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న లగ్జరీ ఇళ్లే ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. గత మూడేళ్లలో అగ్రగామి ఏడు నగరాల్లో లగ్జరీ ఇళ్ల ధరలు సగటున 40శాతం పెరిగాయని ఎఎన్ఎఆర్ఓసికె రిపోర్ట్‌లో తేలింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అయితే లగ్జరీ ఇళ్ల ధరల పెరుగుదల ఏకంగా 72శాతం పెరిగింది. ఈ పెరుగుదల ముంబైలో 43శాతం, బెంగళూరులో 42 శాతం, హైదరాబాద్‌లో 41శాతంగా ఉంది. ఈ విపరీతమైన పెరుగుదల ఎన్‌సీఆర్‌ను ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, బెంగళూరు వంటి ఖరీదైన మార్కెట్ల కంటే ముందు నిలబెట్టింది. ముంబై ఇప్పటికీ అత్యంత ఖరీదైన లగ్జరీ మార్కెట్‌గా ఉన్నప్పటికీ.. ధరల పెరుగుదల వేగంలో మాత్రం ఎన్‌సీఆర్ అగ్రస్థానం దక్కించుకుంది. మిడ్‌రేంజ్ విభాగంలోనూ ఢిల్లీనే అగ్రస్థానంలో నిలిచింది. రూ.40 లక్షల నుండి రూ.1.5 కోట్ల మధ్య ధర కలిగిన మిడ్‌రేంజ్ ఇళ్ల విభాగంలో కూడా ఢిల్లీ 54శాతం పెరుగుదలతో ముందంజలో ఉంది. ఈ విభాగంలో బెంగళూరు 62, హైదరాబాద్ 49శాతం పెరుగుదలను చూశాయి.

**బడ్జెట్ ఇళ్ల విభాగంలో..**

అంటే రూ.40 లక్షల కంటే తక్కువ ధర ఉన్న సరసమైన గృహాల విభాగం మాత్రం దేశవ్యాప్తంగా నెమ్మదిగా వృద్ధిని నమోదు చేసింది. కేవలం 26 శాతం మాత్రమే ఉంది. డిమాండ్ తక్కువగా ఉండటం, కొత్త ప్రాజెక్ట్‌లు తక్కువగా ప్రారంభించడం దీనికి కారణం. అయినా ఇక్కడ కూడా ఎన్‌సీఆర్ మినహాయింపుగా నిలిచింది. ఎన్‌సీఆర్‌లో సరసమైన గృహాల ధరలు 48శాతం పెరిగాయి. ఆ తర్వాత 35శాతం వృద్ధితో హైదరాబాద్ రెండవ స్థానంలో ఉంది. మొత్తం రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ఎన్‌సీఆర్ ఆధిపత్యాన్ని ఇది స్పష్టం చేస్తోంది.

**ఢిల్లీ ఇంత బలంగా ఎందుకు ఉంది?**

పొల్యూషన్ కు, జన సాంద్రతకు ఢిల్లీ పెట్టింది పేరు. ఇక్కడ నివసించడానికి పెద్దగా ఇష్టపడరు అని అందరూ అనుకుంటారు. కానీ, దీనికి భిన్నంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఢిల్లీ దూసుకుపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. అక్కడ ఏర్పాటుచేస్తున్న కొత్త మౌలిక సదుపాయాలు, అన్ని రకాల బడ్జెట్‌లకు అనుకూలంగా ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేయడం వంటివి దీనికి ప్రధానం కారణాలుగా ఉన్నాయి. డెవలపర్లు ఇప్పుడు సరసమైన గృహాలపై కాకుండా మిడ్ రేంజ్, ప్రీమియం హౌసింగ్‌పై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. ఈ అవకాశాలు ఢిల్లీలోనే ఎక్కువగా ఉన్నాయి. అందుకే అక్కడి మార్కెట్ వేగంగా దూసుకెళ్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

## బయో సీఎంజీ, బయోమైనింగ్

# ప్లాంట్ల నిర్వహణ సంతృప్తికరం

### ఫిబ్రవరి ఆఖరుకు బయోమైనింగ్ కార్యాచరణను పూర్తి చేయండి -కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా





విశాఖపట్నం నవంబర్ 27, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో గల బయో సి ఎన్ జి (బయో గ్యాస్), బయో మైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, బయో మైనింగ్ ఫిబ్రవరి నెల ఆఖరకు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం ఆమె మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ కాపులుప్పాడలో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న బయో గ్యాస్, బయో మైనింగ్ ప్లాంట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ కాపులుప్పాడలోని బయో గ్యాస్ ప్లాంట్ ఎప్పుడు మొదలైందని, రోజులో ఎన్ని టన్నులు గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని, గ్యాస్ రేటు ఏ విధంగా ఉందని, బయో గ్యాస్ ప్లాంట్ కు వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారని ఆరా తీశారు. బయో గ్యాస్ ప్లాంట్ నిర్వహిస్తున్న వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేఎస్ రాజు మాట్లాడుతూ రోజుకు 30 టన్నుల వెజిటబుల్, ఫుడ్ వేస్ట్ ప్లాంట్ కు వస్తుందని, వాటి ద్వారా సుమారు 1000 కేజీలు బయో సి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ఉత్పత్తి జరుగుతుందని, 30 వేల లీటర్లు లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ఉత్పత్తి జరుగుతుందని, అది రైతులకు, నగరంలో జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న గార్డెన్ లకు సరఫరా చేయడం జరుగుతుందని ,అలాగే రోజుకు నాలుగు టన్నుల వరకు సాలిడ్ మెన్యూర్ ఉత్పత్తి అవుతుందని అది కూడా రైతుల ఆర్గానిక్ ఫార్మింగ్ కొరకు రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని , అదనంగా ట్రైల్ బేసిస్ లో ఫాస్ఫరస్ రిచ్ ఆర్గానిక్ మెన్యూర్ మార్కెట్లో విడుదల చేయుట కొరకు డెవలప్ చేయబడుతుందని జాయింట్ సెక్రటరీకు , కమిషనర్‌కు వివరించగా..., జాయింట్ సెక్రెటరీ బయోగ్యాస్ ప్లాంటు లో కలియతిరిగి జరుగుతున్న వేస్ట్ ప్రాసెస్ ను, అక్కడ ఉత్పత్తి అయిన పలు ఆర్గానిక్ మెన్యూర్ లను, లిక్విడ్ ఫర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ను పరిశీలించి ప్లాంట్ నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు. అనంతరం జాయింట్ సెక్రెటరీ బయోమైనింగ్ ప్లాంట్ ను సందర్శించి ,బయో మైనింగ్ ఇప్పటివరకు ఎన్ని లక్షల టన్నులు చేశారని అడిగి తెలుసుకుని, మొత్తం 14 లక్షల టన్నుల వ్యర్థాలలో ఆఖరు దశలో మూడు లక్షల టన్నులు నిర్వహిస్తే పూర్తవుతుందని అధికారులు తెలపగా బయో మైనింగ్ ఇంకా మెరుగైన విధంగా 10వ పేజీలో

## అధికారుల నిర్లక్ష్యంతో

# అటకెక్కిన అభివృద్ధి పనులు



### వందల కోట్ల ప్రజాధనం వృధా -ప్రయోజనం మాత్రం సున్నా


చింతూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:

వివిధ ఇంజనీరింగ్ శాఖల్లో పనిచేస్తున్న కొందరు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం చింతూరు ఏజెన్సీలో ప్రజలకు శాపంగా మారింది. వందల కోట్ల ప్రజాధనం వృధా కావటంతో పాటు ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయి అభివృద్ధిని వెక్కిరిస్తున్నాయి. అటువంటి వాటి పై పతాక శీర్షికన పత్రికల్లో కథనాలు ప్రచురితం అయినా వాటిపై కనీసం స్పందించి సమీక్ష చేపట్టే, సమస్య పరిష్కారం గురించి పట్టించుకునే నాధుడు లేడు. ఒక్క చింతూరు మండలాన్ని పరిగణలోకి తీసుకుంటే ఏడుగురాళ్ల పల్లి నుండి మల్లంపేట- దొంగల జగ్గారం వరకు సుమారు 25కిలోమీటర్ల రోడ్డు నరకానికి నకలు గా మారింది. గత 15 ఏళ్ల చరిత్రలో ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడి ప్రజల పరిస్థితి, అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి పట్టించుకున్న దిక్కు లేదు. మావోయిస్టుల భయంతో ఆ ప్రాంతంలో పర్యటించే పరిస్థితి లేదు.ఇదేనా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేయడం అంటే?ఆ ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కానీ, కనీసం ఆ గ్రామాలను కలిపే రహదారి సౌకర్యం కూడా సరిగా లేదు. రహదారి మొత్తం గోతుల మయంగా మారింది. మరమత్తులకు దిక్కు లేకుండా పోయింది. అక్కడి పరిస్థితులు చూస్తే అసలు మనం ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నామా? 10వ పేజీలో



# కన్నీటి తండాలు?





### 14 గిరిజన గ్రామాల్లో గుక్కెడు త్రాగునీటికి కటకట

(ప్రభాతవార్త -పాడేరు)

ఏజెన్సీ ఎ.ఎస్.ఆర్.జిల్లాలో అనంతగిరి మండలం, విజయనగరం జిల్లా, గంట్యాడ మండలాలలో సుమారు 14 గిరిజన గ్రామాలు స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సంవత్సరాలు వస్తున్నా గుక్కెడు త్రాగునీటికి కటకటలాడుతున్నాయి. అత్యంత వర్షం పాతం నమోదు అవుతున్నా, చుట్టూ తాటిపూడి ఇతర జలాశయాలు ఉన్నా గుక్కెడు నీళ్ళు లేక వేలాది గిరిజనులు అల్లాడుతుండడం విచారకరం. ఇటు అల్లూరి, అటు విజయనగర ప్రజలు దాహార్తిని తీరుస్తున్న శిఖరాన్న పర్వతాలపై ఉన్న 14 గిరిజన గ్రామాలకు త్రాగునీరు సమస్య డి.కె. పార్వతీ పంచాయితీ, ఎన్.ఆర్.పురం పెంటగాటిలలో ఎగువ కొండపర్తి, పెదపాడు, రేయింగరువు, రామ మనపాడు, అడ్డతీగల, కోటిపర్తి, పెదకోనెల, గాదిల్లోవ, నాయుడువలస, ముసలకంటి, ఎవ్వల సీతారాంపురం, చిమిడివలస, డెంజనువలస నుంచి వస్తున్న నీరు ఆ ప్రాంత గిరిజన గ్రామాల దాహార్తిని తీర్చకపోవడం వాళ్ళ బాధను మరింత రెట్టింపు చేస్తున్నాయి. విశాఖ నగరానికి, విజయనగరానికి దాహం 10వ పేజీలో

# రైతు బాంధవుడు సాయికృష్ణ

### సొంత నిధులతో చేలకు విద్యుత్ వెలుగులు



మునగపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

రైతు బాగుంటే దేశం బాగుంటుంది.. రైతు శ్రేయస్సుకు కృషి చేసిన నాయకులు చరిత్రలో నిలిచిపోతారు. మునగపాకకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కూడా ఈ కోవకు చెందుతారు. మునగపాక గ్రామ రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారాయన. గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో, "మహిళలు మరియు రైతులు చీకట్లో చేల దారులలో నడవడంలో ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. తక్షణమే స్పందించి 12 మూల సంఘాల పరిధిలోని చేలకు సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. చాలామంది నాయకులు హామీలు ఇస్తుంటారు, మరిచిపోతుంటారు. కానీ సాయికృష్ణ మాత్రం రైతు సమస్యలపై దృష్టి సారించి వారం రోజుల క్రితం ములబందగోడి చేలను విద్యుత్ కాంతులతో నింపి రైతుల నుండి విశేష అభినందనలు అందుకున్నారు. గురువారం పేటకట్టు మూల సంఘం పరిధిలోని చేలకు కూడా స్వయంగా పర్యవేక్షిస్తూ వీధి దీపాల ఏర్పాటు చేశారు. సాయంత్రానికి అన్ని స్థంబాలకు లైట్లు అమర్చడంతో, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను అందుబాటులోకి తీసుకువచ్చారు. చీకట్లో చేలకు వెళ్లాల్సి వచ్చి ఇబ్బంది పడుతున్న మహిళలు, రైతులు ఈ కార్యక్రమంతో సాయికృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు మహిళలకు ఉపయోగపడే విధంగా సాయికృష్ణ చేసిన ఈ మంచి పనికి మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్ల సంజీవరావు, పేటకట్టు మూల సంఘం అధ్యక్షులు మళ్ల చిన జగ్గారావు మరియు రైతులు ఆయనకు సాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిన వీఆర్వో

### తహశీల్దార్ కార్యాలయం వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



అనకాపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

లంచం తీసుకుంటూ ఒక వీఆర్వో ఏసీబీ అధికారులకు చిక్కారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ఏసీబీ దాడుల్లో మారేడుపూడి, అక్కిరెడ్డిపాలెం గ్రామాల వీఆర్వో మాణిక్యం సూర్యనారాయణ రైతు నుంచి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. విశాఖపట్నం ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సాలాపు శ్రీనివాసరావు తన తండ్రి సంజీవరావు ఈ ఏడాది మే 30 న చనిపోవడంతో రెవెన్యూ రికార్డులను తన తల్లి దేముడమ్మ పేరున మార్చాలని సెప్టెంబర్ నెలలో మ్యూటేషన్ దరఖాస్తు చేసుకున్నారు. నేటివరకు పేరును మార్పు చేయకుండా వీఆర్వో ఆయనను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. చివరకు 50 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారని, 30 వేలకు ఒప్పందం చేసుకుని 20 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. ఈ విషయమై బుధవారం మధ్యాహ్నం విశాఖ ఏసీబీ కార్యాలయానికి రైతు వచ్చి తమకు చేసిన ఫిర్యాదు మేరకు దాడులు చేశామన్నారు.

# విశాఖలో అతిపెద్ద సబ్‌మేరియన్ ప్రాజెక్టు

విశాఖపట్నం ,నవంబర్27 ప్రభాతవార్త



విశాఖనగరంలో పోర్టు ఏర్పాటుకు సహజంగా ఏర్పాటైన కొండలతో పాటు అనేక అభివృద్ధి పనులకు అవకాశాలు ఉన్నాయి. అతిపెద్దదైన రహస్య సబ్ మేరియన్ ప్రాజెక్టు కూడా విశాఖలో ఉందని విశాఖ డవలప్‌మెంట్ కౌన్సల్ చైర్మన్ ఓ.నరేష్‌కుమార్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో డిఫెన్స్ సెక్టార్ లో అనేక అవకాశాలు ఉన్నాయి. రాంబిల్లి లో భారతదేశంలో అతిపెద్ద న్యూక్లియర్ సబ్‌మేరియన్ బేస్ ఐఎన్ఎస్ వర్షా నిర్మిస్తూన్నారు. ఇప్పటికే 25 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మాణం చేపట్టారని తెలిపారు. మరో 10వేల కోట్లుతో అభివృద్ధి చెసేందుకు రంగం సిద్ధం చేస్తూన్నారని చెప్పారు. గతంలో నేవల్ డాక్‌యార్డులో ఉండేది అయితే అక్కడ అవసరమైనంత జాగా లేకపోవడంతో రాంబిల్లిలో ఈ ప్రాజెక్టు అవుతుందని పేర్కొన్నారు. నేవల్ కమాండ్ నగరం నుండి 50 కిలోమీటర్లు దూరంలో ఉన్నా అందమైన ప్రదేశం తో పాటు 845 ఎకరాలు ప్రాంతం ఉందని అక్కడ బిఏఆర్‌సి కూడా ఉందని చెప్పారు.


శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాల్లో 10లో
ట్రాఫిక్ పోలీసుల ఓవర్ యాక్షన్


# మా పొట్టలు కొట్టావు.. ఇంటికొచ్చి చెప్పులతో కొడతాం..

### కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్‌కి రాత్రి ఫుడ్ కోర్టు మహిళలు హెచ్చరిక



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

స్థానిక 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తికి ఇంటికి వెళ్ళి మరీ చెప్పులతో కొడతామంటూ... విశాఖ రాత్రి ఫుడ్ కోర్టు వ్యాపారస్తులు చాపనార్దాలు పెట్టారు. ఫిర్యాదు చేసి తమను జైలు రోడ్డులో వ్యాపారం చేసుకోకుండా.. రోడ్డును పడేసారని ఆరోపించారు. మా ఉసురు తగులుద్ది అంటూ.. గురువారం జీవీఎంసీ ఎదుట గాంధీ విగ్రహం వద్ద మహిళా చిరు వ్యాపారాలు ఆందోళన వ్యక్తం చేశారు. మా పొట్టమీద కొట్టాడని.. 2016 నుంచి వ్యాపారం చేసుకొని.. ముసలి వయసులో కుటుంబాన్ని పోషించుకుంటున్నానని పేర్కొన్నారు. మహిళ్లలందరూ కార్పొరేటర్ మూర్తి యాదవ్‌కి అందరూ వార్నింగ్ ఇచ్చారు.. కూటమి పభుత్వం ఫుడ్ కోర్టు వ్యాపారస్తులకు రూ.6 కోట్లు శాంక్షన్ చేస్తే, అది ఇవ్వడానికి వీలు కాదని, వ్యాపారస్తులపై జీవీఎంసీ కమిషనర్ కి పీతల మూర్తి ఫిర్యాదు చేశాడని.. అది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యాపారస్తులకి తెలిసిన ఈ విషయం పై వెంటనే స్పందించి.. పీతల మూర్తిని ఇంటికి వెళ్ళి మరీ కొడతామని చెప్పులు చూపించారు. వెంటనే పీతల మూర్తి వ్యాపారస్తులకు భయపడి అక్కడ నుంచి పారిపోయినట్లు మహిళలు చెబుతున్నారు.

## జీవీఎంసీ 58వ వార్డ్ వైకాపా పరిశీలకుడుగా పీలా అనంత్ కుమార్

### -హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు, స్నేహితులు



గాజువాక,నవంబర్ 27,ప్రభాతవార్త

జీవీఎంసీ 58వ వార్డ్ వైకాపా పరిశీలకులుగా వైకాపా సీనియర్ నాయకులు పీలా అనంత్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త డా.మళ్ళా విజయప్రసాద్ నియామక పత్రాన్ని అందజేసినట్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా అనంత్ కుమార్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61వ వార్డ్ ప్రకాష్ నగర్ వీధికి చెందిన పీలా అనంత్ కుమార్ ఉక్కు మాజీ ఉద్యోగి, వైకాపా సీనియర్ నాయకులు అయిన సతీమణి మాధవి ప్రముఖన్యాయవాది, మాజీ డైరెక్టర్ అనంత్ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాను పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని, తనకు పదవి వచ్చినందుకు కృషి చేసిన అధిష్టానానికి, ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త డా.మళ్ళా విజయప్రసాదుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖలో భారీ రికవరీ మేళా

**పోలీసుల ముందస్తు చర్యలతో నేరాలు కట్టడి -గత అక్టోబర్‌లో నమోదైన 83 కేసుల్లో 58 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు -77 మంది నేరస్తుల అరెస్ట్ -రూ.1,12,03,480 లు చోరీ సొత్తును స్వాధీనం -చాట్బాట్ / సీఈఐఆర్ ల ద్వారా 500 సెల్ ఫోన్లు రికవరీ -పలు ప్రాంతాల్లో 309 సీసీ కెమెరాల ఏర్పాటు -218 అవగాహన సమావేశాల నిర్వహణ -రికవరీ మేళాలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో పోలీసుల ముందస్తు చర్యల కారణంగా నేరాలు తగ్గుముఖం పట్టాయి. డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడపట్టి పట్టుకున్నట్లు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో రికవరీ మేళ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ అక్టోబర్ నెలలో నగరంలో మొత్తం 83 ఆస్తి నేరాలు నమోదైనట్లు సీపీ తెలిపారు. సాంకేతిక పద్దతుల ఉపయోగించి కేసులను అన్నికోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 77 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.కోటి 12 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 58 కేసుల్లో 3 రోబరీలు, ఒకటి పగటిపూట ఇంటి చోరీ,6 రాత్రి ఇళ్ల చోరీలు, 5 స్నాచింగ్లు, 20 మోటార్ సైకిల్ దొంగతనాలు, 22 సాధారణ దొంగతనాలున్నాయి తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా సెప్టెంబర్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 309 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 218 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్బాట్ / సీఈఐఆర్ ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.75 లక్షలు విలువజేసే 500 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరి రూ.12.14 కోట్లు విలువజేసే 8091 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

## బీజేపీ ఉత్తరాంధ్ర జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్షణ తరగతులు ప్రారంభం

గాజువాక,నవంబర్ 27,ప్రభాతవార్త



విశాఖపట్నం బోయపాలెం చిలుకూరి ఎస్టేట్‌లో బీజేపీ ఉత్తరాంధ్ర జోన్ మండల అధ్యక్షుల ప్రశిక్ష తరగతులు రెండు రోజుల పాటు జరగనున్నాయి. గురువారం ఈ కార్యక్రమానికి గాజువాక నుండి హాజరైన రాష్ట్ర బీజేపీ మీడియా ప్యానలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగారావుకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉప్పిలి సుజాత మాతృమూర్తులు మంగళ హారతులిచ్చి ఘనంగా ఆహ్వానం పలికారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి పార్టీ సంస్థాగత ఎన్నికలు అనంతరం నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన వారికి రెండు రోజుల పాటు నిర్వహించే ప్రశిక్షణ తరగతులకు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు మీడియా ప్రతినిధులు, ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, గాజువాక నియోజకవర్గం నుండి మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు, చేబ్రోలు అశోక్, పెద్ద అప్పారావు, వరలక్ష్మి, పాపని, అనిత, తాతారావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాపై పాలకులు, అధికారుల నిర్లక్ష్యమేల ?

పద్మనాభం,నవంబర్ 27, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో అనంతుని ఘాట్ రోడ్డు ప్రారంభం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నత అధికారుల నిర్లక్ష్యమేలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ గతంలో ఉన్న బంగ్లా శిథిలావస్థకు చేరుకుంది.దీంతో ఐదేళ్ల క్రితం ప్రభుత్వ నిధులు లక్షల రూపాయలతో మండల టీడీపీ నాయకుడు కె.రమణ చేపట్టిన మరమ్మతులు పూర్తి కాలేదు. దీంతో ఈ భవనం అధ్వాన్నంగా ఉంది.అధికారులు ఉండటానికి, కనీసం కూర్చోడానికి అవకాశం లేదని నాయకులు వాపోతున్నారు. అలాగే గత ప్రభుత్వం లక్షలాది రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ భవనం పశువుల దొడ్డిగా మారింది. అలాగే బంగ్లా ఆవరణ పిచ్చిమొక్కలతో నిండి ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పద్మనాభం బంగ్లాను నందన వనంలా తయారుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 28న కాలభైరవాష్టమి

విశాఖపట్నం నవంబర్ 27 ప్రభాతవార్త



ఈనెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు జిల్లా కోర్టు సమీపాన భానోజీనగర్లో వేంచేసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి వారికి కాలభైరవాష్టమి ఘనంగా నిర్వహిస్తున్నట్లు గోపాళ్ళుల సత్య జగన్నాథ శర్మ తెలిపారు. కాలభైరవ స్వామికి పంచామృత అభిషేకాలు హరిద్ర, కుంకుమ, గంధ, భస్మ అభిషేకాలు, విశేష అలంకారణ తదనంతరం అష్ట భైరవ హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనడం వలన మనకు ఉండే సమస్త గ్రహ బాధలు, గృహ బాధలు, శత్రు బాధలు, సమస్త రోగ బాధలు, తదితర బాధల నుండి విముక్తులై ఆ స్వామి అనుగ్రహానికి పాత్రులవుతారని తెలిపారు. పై పూజాది కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించగలరని కోరారు. పాల్గొన దలచిన వారు మరిన్ని వివరములు కొరకు ఆలయ అర్చకులు సత్య జగన్నాథ శర్మ 9059050999 సంప్రదించవలెను.

## మాజీ మంత్రి అమరనాధ్‌ను కలిసిన 68వ వార్డు వైకాపా నూతన కమిటీ

గాజువాక,నవంబర్ 27,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డులో నూతనంగా నియమితులైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ సభ్యులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మాజీ తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డిలను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేశారు. కలిసిన వారిలో వార్డు అధ్యక్షులు సంద్రాన నూకరాజు, జీలకర్ర నాగేంద్ర, బొడ్డేటి గవర గోవింద్, సత్యనారాయణ, రొక్కం వెంకటరావు, బంగా అచ్యుతరావు, ముప్పిరెడ్డి సత్యవతి, చల్లా సతీష్, పిల్లా రమణ, మొహదశం కోటి, సూరబత్తుల శ్రీను, కిలారి సత్యనారాయణ, నక్కబోయినా రవి, టి.ఆదిలాబ్, కొడవరపు రమేష్, ఎం.నారాయణరావు, అలపాటి ఏక్.కె.అన్వి, నీమా జి.రమేష్, రాయి అనిష్, మునగపాక రాజు, శ్రీనివాస రెడ్డి, గొంతిన శ్రీనివాసు, రెడ్డిపల్లి అవినాష్, కుక్కులూరి రవి, ఆదిబాబు, రమేష్, నారాయణరావు, విజయ్, వాసు, సీహెచ్. రమేష్, వరదాడ వెంకటరమణ, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవంలో మోడేకుర్తి సేవలు

గాజువాక,నవంబర్ 27,ప్రభాతవార్త :



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాస ఉత్సవాలలో భాగంగా తొలి గురువారం సందర్భంగా గాజువాక కు చెందిన మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణ, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి స్వచ్ఛందంగా గురువారం ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 15 గంటలపాటు పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ మైక్ ద్వారా అనౌన్సర్‌గా భక్తులకు సూచనలు,జాగ్రత్తలు, తప్పిపోయిన వారి వివరాలు చెబుతూ తన స్వచ్ఛందసేవను అందించి పోలీస్ మరియు దేవస్థానం అధికారుల ప్రశంసలు పొందారు. కాగా, సత్యనారాయణ గతంలో కూడా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి క్షేత్రంలో చందనోత్సవం, గిరిప్రదక్షిణ వంటి ఉత్సవాలలోనూ, అప్పికొండ క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భగానూ, అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి కల్యాణోత్సవాలలోనూ, అరసవిల్లి క్షేత్రంలో రథసప్తమి ఉత్సవం సందర్భంగానూ స్వచ్ఛందంగా పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ మైక్ ద్వారా భక్తులకు సూచనలు ,జాగ్రత్తలు చెబుతూ అధికారుల ప్రశంసలు పొందారు.

## గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్‌పై సదస్సు ప్రారంభం



విశాఖపట్నం, నవంబర్ 27,ప్రభాతవార్త

సుస్థిర సమాజ అభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభంఅయింది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 150 మందికి పైగా పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు, ప్రణాళికా నిపుణులు, వాణిజ్య నిపుణులు ఈ సదస్సుకు హాజరు అయ్యారు. సదస్సును అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా, సమాజ హితంగా, డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన వాణిజ్య నమూనాలను రూపొందించుకోవలసి ఉంటుందన్నారు. వ్యర్థాల నుంచి రీసైక్లింగ్ పద్ధతిలో సంపదను సృష్టించే విధంగా సర్క్యులర్ ఎకానమి ప్రపంచ దేశాలకు అవసరమన్నారు. నూతన వ్యాపారాలు పర్యావరణానికి మేలు చేసేవిగా ఉన్నప్పుడే దీర్ఘకాలం మనుగడ సాగించగలవన్నారు. హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న మాట్లాడుతూ కృత్రిమ మేధ డేటా ఆధారంగా మాత్రమే పనిచేస్తుందని ఈ కారణంగా కృత్రిమ మేధ ప్రయోజనాలను పొందాలంటే వివిధ రంగాలలో నిత్యం సమాచారాన్ని సేకరించి (డేటా కలక్షన్) సమయాను కూలంగా వాడుకోగలిగిన వ్యవస్థ ఉండాలన్నారు. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఉద్యోగాలను సృష్టించడం, సమాజానికి ఉపయోగపడే కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం అవసరం అన్నారు. వ్యవసాయ, వైద్య, విద్యా, వాణిజ్య రంగాలలో కృత్రిమ మేధ రానున్న రోజులలో బలమైన ప్రభావాన్ని చూపించనున్నదని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ మరియు నిర్వాహక కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు మాట్లాడుతూ ఆర్థిక రంగంలో వస్తున్న మార్పులు వాటి ప్రభావంతో రూపు దిద్దుకుంటున్న వాణిజ్య నమునాలపై ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదస్సు సహ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ మాట్లాడుతూ వాణిజ్యరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం, డిజిటల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై సహితం సదస్సులో చర్చిస్తామని తెలిపారు. అమెరికా, చైనా యుకే, కెనడా దేశాల నుంచి విద్యారంగ నిపుణుల సహితం సదస్సులో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాకి గంగరాజు చేయూత



ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త

ఇంటికి పెద్దదిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం తెలుసు కున్న తెదేపా నాయకులు కాకి గంగరాజు ఆ కుటుంబానికి ఆదుకుని చేయూతగా నిలిచారు. తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు గాంధీనగర్‌లో నివాసముండే పోలిపిల్లి కన్నారావు అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డును పడడంతో ఆ కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగ్‌తో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, మూది అప్పారావు రంగాల మంగ రాజు, సింహాద్రి శేఖర్ స్థానిక సంఘ నాయకులు కుందూరు శ్రీను, బొండపల్లి సంతోష్, జామి శివ పాల్గొన్నారు.

## పేద గిరిజన అంధులకు సేవ చేయాలనే లక్ష్యంతో వైద్యవిద్యను అభ్యసిస్తున్న గిరిజన బిడ్డ డా.సింగం ప్రీతి

విశాఖపట్నం,నవంబర్ 27,ప్రభాతవార్త



సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే ఆర్యోక్తిని దృష్టిలో ఉంచుకుని విశాఖ మన్యంలో కనీస వైద్య సౌకర్యాలు లేని గిరిజన పల్లెల్లో, తండాల్లో ఉంటున్న పేద గిరిజన అంధులకు తన పరిధిలో విస్తృతమైన నేత్ర వైద్య సేవలు అందించి వారికి కంటి చూపు తెప్పించడమే లక్ష్యంగా తాను ఎంఎస్ ఆప్తాల్మజీ విద్యను అభ్యసిస్తున్నట్టు గిరిజన బిడ్డ డా.సింగం ప్రీతి తెలిపారు. విశాఖపట్నం పోర్టు అథారిటీలో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్‌గా పనిచేస్తున్న గిరిజన అధికారి సింగం నూకవెంకట అప్పలరాజు, సింగం రమణమ్మ(లేటు)ల కుమార్తె డా.సింగం ప్రీతి అహోరాత్రులు శ్రమించి తాను కలలు గన్న వైద్య విద్యను దిగ్విజయంగా అభ్యసిస్తోంది. ఈమె తన లక్ష్యమైన వైద్య వృత్తి చేపట్టాలనే లక్ష్యంతో, కఠోర పరిశ్రమతో టెన్త్ క్లాసులో 10/10 మార్కుల తోను, ఇంటర్ మీడీమీడియట్ బైపిసి గ్రూపులో 94.3 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి తదుపరి విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. తదనంతరం ఆమె ఇప్పుడు విజయనగరం నెలిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో ఎంఎస్ ఆప్తల్మాజీ చదువుతూ కంటి కార్నియా విభాగంలో పరిశోధన చేయాలని కృషి చేస్తోంది. తాను నేత్ర వైద్యంలో మంచి ప్రతిభ కనబరిచి సమీప భవిష్యత్తులో వెనుకబడ్డ గిరిజన ప్రాంతంలోని అంధులైన గిరిజన ప్రజలకు తన శాయశక్తులా కృషి చేసి వారికి మంచి వైద్య సేవలు అందించడంతో పాటుగా వారికి చూపు తెప్పించేందుకు ప్రయత్నిస్తానని చెపుతోంది. ఆమె ఉన్నత సంకల్పం నెరవేరితే ఎంతో మంది పేద గిరిజన అంధులకు మరక చూపు వచ్చి వారి జీవితాలు వెలుగులతో నిండుతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

## శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాల్లో ట్రాఫిక్ పోలీసుల ఓవర్ యాక్షన్

**విఐపి వాహనాల పేరిట పోలీసుల సొంత వాహనాలకు అనుమతి -మీడియా యాజమాన్యం ,ప్రతినిధుల వాహనాల అనుమతికి నిరాకరణ -పోలీసులకు ప్రత్యేక రూల్స్ ఉన్నాయంటూ వితండవాదం -పోలీసుల తీరుపై తీవ్ర విమర్శల వెల్లువ -పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విచారణ చేపట్టాలిందే ..!**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలోని బురుజుపేట వద్ద గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస ఉత్సవాల్లో ట్రాఫిక్ పోలీసుల ఓవరాక్షన్ కనిపించింది. అమ్మవారి దర్శనానికి విచ్చేసే వారి పట్ల పోలీసులు వివక్షత చూపించడం పలు విమర్శలకు తావిస్తోంది. తమ శాఖ వారు అయితే ఒకలాగా, భక్తులకు మరోలాగా పోలీసులు చూసి అమ్మవారి దర్శనానికి అనుమతులు ఇవ్వడం విశేషం. పోలీస్ కుటుంబాల వాహనాలకు ఎటువంటి నిబంధనలు లేకుండా అమ్మవారి ఆలయ ప్రాంగణంలోకి అనుమతులు ఇవ్వడం పోలీస్ తీరుపై భక్తులందరూ మండిపడుతున్నారు. అయితే వారితో పాటు రాజకీయ, మీడియా ప్రతినిధుల వాహనాలకు అనుమతించాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా పోలీసులు వ్యవహరించడం గమనార్హం. నియమాల పాటిస్తే అందరూ పాటించాలని, పోలీసు కుటుంబాలకు ఒకలాగా, భక్తులకు మరోలాగా పోలీసులు వివక్షత చూపించడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న ఈ తీరు వలన మొత్తం పోలీసు శాఖకి చెడ్డపేరు వచ్చేలా ఉందని, పోలీస్ అధికారులు దృష్టి సారించారని భక్తులు కోరుతున్నారు.

### ఏదీ సమానత్వం ..!

పారదర్శకంగా విధులు నిర్వర్తించాల్సిన పోలీసులు వారికి తగట్టుగా రూల్స్ ను మార్చుకొని విమర్శల పాలవుతున్నారు .. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో ఎదురవ్వబోయే ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆలయంకి వెళ్లే మార్గంలో బారికేడ్లు పెట్టి వాహనాలను వాహనాలను అనుమతించ కూడదని ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అయితే విఐపిలకు అలాగే అత్యవసర వాహనాలకు మాత్రం అనుమతి ఇచ్చారు.. ఇంత వరకు బాగానే ఉంది.. కానీ అక్కడ విధులు నిర్వర్తించిన ట్రాఫిక్ పోలీసులు మాత్రం నిభందనలు పాటించలేదు.. పోలీసుల కుటుంబ సభ్యుల వాహనాలకు మాత్రం లోపలి అనుమతిచ్చారు .. అది గ్రహించిన సాధరణ భక్తులు అక్కడి ట్రాఫిక్ పోలీసులను నిలదీసి తమ వాహనాలకు కూడా లోపలి అనుమతించాలని కోరారు .. దానికి అక్కడ విధులు నిర్వర్తించిన ట్రాఫిక్ పోలీసులు అలా కుదరదని పొలిసుల సొంత వాహనాలను అనుమతించవచ్చని ,తమకు రూల్స్ వర్తించవని సాధారణ భక్తులతో వాదనకు దిగారు .. ఇదేంటి రూల్స్ అనేవి అందరికి ఒకేలా ఉండాలి కదా..! సాధారణ భక్తులకు ఒక రూలు ..పోలీస్ సొంత వాహనాలకు మరో రూలా అంటూ భక్తులు అక్కడి ట్రాఫిక్ పోలీసులను నిలదీశారు .. సమానత్వం అనేది రాజ్యాగంలో చదువుకోవడానికేనా.. సమాజంలో వర్తించదా అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసారు.. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.. అలాగే ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఉంది.. ఆలా అని సొంత వారికీ పెద్ద పీట వేసి ట్రాఫిక్ సమస్య తలెత్తినా పర్వాలేదనీ వారికి సంభందించిన వాహనాలను లోపలి అనుమతిచ్చి సాధారణ భక్తుల వాహనాల దగ్గరకు వచ్చేసరికి ట్రాఫిక్ సమస్య చెప్పడం పోలీసుల తీరు ఏంటో స్పష్టం చేస్తుంది.. ఇదేనా సమానత్వమనీ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు సేవలందించాల్సిన పోలీసులు భక్తులపై ఓవర్ యాక్షన్‌కు దిగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎవరికైన ఒకే రూల్ ఉండాలనీ విఐపి వాహనాల పేరిట పోలీసుల కుటుంబ సభ్యుల వాహనాలను లోపలి అనుమతించడం సబబు కాదనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విచారణ చేపట్టి నిభందనలకు విరుద్దంగా పోలీసుల సొంత వాహనాలను అనుమతిచ్చిన వారిపై చర్యలు చేపట్టాలని లేదంటే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి వస్తుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మాధవధార పరిధిలో రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మాధవధార, నవంబర్ 27, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో సీతన్న గార్డెన్స్,కళింగ నగర్ ఫీడర్ పరిధిలో నవంబర్ 29న విద్యుత్ నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. ఈ పనుల నిమిత్తం నవంబర్ 29 శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార,కళింగ నగర్,మాధవధారకు వెళ్లే ప్రాంతం,ఎం ఎస్ ఆర్ పార్క్,సీతన్న గార్డెన్స్,ఉడా కాలనీ,ఎన్ ఏ డి,కరసా పరిధిలో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ



గాజువాక,నవంబర్ 27,ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీ వద్ద 75వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైకాపా నాయకులు మర్దపూడి పరదేశి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, నక్క వెంకటరమణ, గొందేసి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, పిట్టా రెడ్డి, మారేడుపూడి రాము, మారేడుపూడివెంకటేష్,ఇంటికిబిల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ..

9వ పేజీ తరువాయి ..

అనే అనుమానం కలుగుతుంది. ఇది మారుమూల గ్రామాల్లో తాజా పరిస్థితి, మరి డివిజన్ కేంద్రంలో కూడా అటువంటి పరిస్థితిలే నెలకొన్నాయి ఇక్కడ. ఉదాహరణకు రాష్ట్ర విభజన తరువాత అప్పటి టిడిపి ప్రభుత్వం చింతూరుకు సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. భవనం నిర్మాణం ప్రారంభమై సుమారు ఇప్పటికీ పదేళ్లు దాటింది. అది పూర్తయ్యేది పరిస్థితి లేదు,ఉపయోగంలోకి వచ్చే పరిస్థితి లేదు. పక్కనే ఐటిడిఏ,సబ్ కలెక్టర్ కార్యాలయం ఉన్న దాని గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు.రోడ్డు పక్కనే నిలిచి పోయి ఉన్న ఈ కార్యాలయం అధికారుల పనితీరుకు అద్ధం పడుతూ వెక్కిరిస్తుంది. అర్ధంతరంగా నిలిచిపోయిన సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కనే 2018లో నిర్మాణం ప్రారంభమైన తాసిల్దార్ కార్యాలయం కూడా ఉంది. అది కూడా పునాది దశలోనే నిలిచిపోయి దర్శనమిస్తుంది. 2018లో చింతూరు ఎటపాక మండలాలకు కొత్త తాసిల్దార్ కార్యాలయాలు మంజూరు అయితే ఎటపాక తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని అక్కడ అధికారులు ఆ భవనం నుంచే విధులను నిర్వహిస్తున్నారు. కానీ చింతూరు డివిజన్ కేంద్రంలో నిర్మాణం చేపట్టిన భవనం మాత్రం పునాది దశలోనే నిలిచిపోయింది. అనేక చోట్ల అంగన్వాడి భవనాల నిర్మాణం పూర్తికాక దాదాపు 22 వేల మంది చిన్నారులు అవస్థలు పడుతున్నారు. పనులు మంజూరు చేసి పనులను ప్రారంభించి పూర్తి చేయకుండా ఎక్కడి పనులను అక్కడే అటకెక్కించిన అధికారులపై ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించి చర్యలు చేపట్టాలి. రాష్ట్ర విభజన తర్వాత ఎక్కడ ఏ భవనం మంజూరు అయింది,ఆ భవన నిర్మాణాన్ని కానీ, రహదారిని కానీ ఏ శాఖ నిర్మాణం చేపట్టింది. ఆ నిర్మాణం ఎందుకు ఆగిపోయింది? దాన్ని పూర్తి చేయించడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? అనేదానిపై ఉన్నతాధికారులు, అన్ని ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ఒక్కో మండలంలో ఒక్కో గ్రామంలో ప్రభుత్వపరంగా ఉన్న భవనాల నిర్మాణం ఎందుకు నిలిచిపోయింది? వాటిని ఎందుకు పూర్తి చేయడం లేదు? భవనం పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? అనే అంశంపై ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అప్పుడు నిలిచిపోయిన భవనాలు, రోడ్లు అభివృద్ధి కార్యక్రమాల జాతకం బయటకు వస్తుంది. దీనిపై నిజంగా అధికారులు సమీక్ష సమావేశం నిర్వహిస్తారా? కనీసం చర్యలైనా చేపడతారా? ప్రజాధనం వృధా కాకుండా అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా చేస్తారో లేదో వేచి చూద్దాం.

## కన్నీటి తండాలు?

9వ పేజీ తరువాయి ..

తీరుస్తున్న తాటిపూడి పక్కనున్న గ్రామాలకు ఇవ్వలేని దుస్థితి ఈ కొండ శిఖర గ్రామాల నుండి వచ్చిన వర్షపునీరు (కేచ్మెంట్ ఏరియా) మనం నగరాల్లో త్రాగుతున్నాం.) ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ఎవరికీ చెప్పుకోలేక నేటికీ సుమారు 5 కిలోమీటర్లు దాకా నడిచి వెళ్ళి అందుబాటులో ఉ న్న బురదనీటిని చిన్న చిన్న ఊటనీరు కడవలతో తెచ్చుకొని, వినియోగించుకుంటున్న విధానం హృదయ విధారకం. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్న సందర్భములో పైన పేర్కొన్న గ్రామాలలో కూడా ప్రజలకు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించి వేలాది గిరిజనులు వ్యధ తీర్చాలని ఈ గ్రామాల ప్రతినిధులుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాము. ముఖ్యంగా వేసవికాలంలో ఈ సమస్య జఠిలంగా మారి వేలాది ప్రజలకు నీటి కొరత ఏర్పడుతుంది. కావున కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నాము.

## బయో సీఎంజీ, బయోమైనింగ్ ..

9వ పేజీ తరువాయి ..

నిర్వహించాలన్న దానిపై ఆలోచించాలని, బయో మైనింగ్ నిర్వహణ సంతృప్తినిచ్చిందని ,బయోమైనింగ్ నిర్వహణ 2026 ఫిబ్రవరి నెల ఆఖరుకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, జీవీఎంసీ కమిషనర్ కు జాయింట్ సెక్రటరీ సూచిస్తూ... బయోగ్యాస్ ,బయోమైనింగ్ ప్లాంట్లు నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయక వైద్యాధికారి డా.ఎల్.రవికుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పి ఎస్ ఆర్ మూర్తి, శానిటరీ సూపర్వైజర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శబరిపీఠం ఆధ్వర్యంలో పలువురికి సత్కారం

ఆరిలోవ, నవంబర్ 27, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డు శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శబరిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కాలం నిత్యాన్నదానం చివరి రోజు కావడంతో అన్నదానానికి వస్తురూపాన, ధనరూపాన ఆర్థిక సాయం అందించిన వారికి సాలువ తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గురుస్వాములు మాట్లాడుతూ.. నిత్య అన్నదానానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండాలని తెలిపారు. ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, గురుస్వాములు సీతారాం స్వామి, కోడిబోయిన అప్పలరాజు స్వామి, దిలీప్ స్వామి, రాపాల గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.


### బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

సీతమ్మధార బ్రాంచ్, డి.నెం.50-53, 11/8, రవి ప్లాజా, నార్త్ ఎక్స్‌టెన్షన్, సీతమ్మధార, విశాఖపట్నం-530013, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0891-2552472, 2726035, ఇమెయిల్: savsee@bankofbaroda.com, www.bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, సీతమ్మధార బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ కొత్తపల్లి వరప్రసాద్** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **హోమ్‌లోన్ అక్కౌంట్ నెం.27470600005344 కు రూ.17,24,623/-** (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది: 09-01-2024** నుండి రివర్సల్ ఆఫ్ అన్‌రియలైజ్డ్ వడ్డీ & వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మరియు **హౌసింగ్ టాప్అప్ లోన్ అక్కౌంట్ నెం.27470600006466కు రూ.62,060.42** పై (అక్షరాల అరవై రెండు వేల అరవై రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) **తేది: 12-01-2024** నుండి రివర్సల్ ఆఫ్ అన్‌రియలైజ్డ్ వడ్డీ & వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15-02-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.24-11-2025న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.15.02.2024 నాటికి హోమ్‌లోన్ అక్కౌంట్ నెం.27470600005344 కు రూ.17,24,623/-** (అక్షరాల పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + **తేది: 09-01-2024** నుండి రివర్సల్ ఆఫ్ అన్‌రియలైజ్డ్ వడ్డీ & వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మరియు **హౌసింగ్ టాప్అప్ లోన్ అక్కౌంట్ నెం.27470600006466కు రూ.62,060.42** పై (అక్షరాల అరవై రెండు వేల అరవై రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) **తేది: 12-01-2024** నుండి రివర్సల్ ఆఫ్ అన్‌రియలైజ్డ్ వడ్డీ & వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత, హామీదారు, మరియు తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత, హామీదా మరియు తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.177/1 మరియు 3 పార్టులులోని 945 చ॥గ॥లు లేదా 790.11 చ॥మీ॥ల విస్తీర్ణంలో 46.45 చ॥గ॥లు లేదా 38.83 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "రమ్య విహార్", నాల్గవ అంతస్తులోని 1160 చ॥అ॥లు (కామన్ ఏరియాలు & బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502. **ఆస్తికు హద్దులు: తూర్పు** : కె.ఎ.ఎస్.రాజు గారి స్థలం, **దక్షిణం** : ప్రస్తుతం 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : కె.వెంకట శాస్త్రి గారి స్థలం, **ఉత్తరం** : ఇతరుల స్థలం. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : కామన్ కారిడార్ & మెట్లు, **ఉత్తరం** : లిఫ్ట్ & ఓపెన్ స్పేస్.

తేది : 24-11-2025 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం: సీతమ్మధార, విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా

### బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

అచ్యుతాపురం బ్రాంచ్
క్రింది అంతస్తు, సాయి ప్రియ అపార్ట్‌మెంట్స్, వెదురువాడ గ్రామం, యలమంచిలి రోడ్డు, అచ్యుతాపురం.

**బ్యాంకునకు హైపోథికేషన్ చేయబడిన వాహనము అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ ఋణగ్రహీతలు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన వాహనమును **తేది.29.12.2025న** "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువ పట్టిక నందు వివరించబడినవి.

| బ్రాంచ్ పేరు | ఋణగ్రహీత పేరు | వాహనము వివరములు | | | రిజర్వు ధర (రూ.లలో) | ధరావత్తు ధర (రూ.లలో) |
|---|---|---|---|---|---|---|
| | | రిజిస్ట్రేషన్ నెం. | మోడల్ | సంవత్సరం | | |
| అచ్యుతాపురం | శ్రీ వెలగ శ్రీనివాసరావు | AP39UH7193 | Alfa LC Plus DSL BSVI Gold YW | 2022 | 1,39,000/- | 13,900/- |

ఆన్‌లైన్ పోర్టల్ www.banknet.com ద్వారా అమ్మకం జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమ మరియు నిబంధనల కొరకు దయచేసి www.banknet.com వెబ్‌సైట్ చూడుము. బిడ్డరు రిజిస్ట్రేషన్ ఎంపిక.

ధరావత్తు సమర్పించడానికి చివరి తేది : తేది.28.12.2025 సా॥ 4.00 గం.ల లోపు
ఇ-వేలం తేది & సమయం : తేది.29.12.2025న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (ప్రతీ 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
వాహనం తనిఖీ తేది & సమయం : తేది.24.12.2025 & 26.12.2025 లలో ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం. వరకు (బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి)
మరిన్ని వివరముల కొరకు సంప్రదించండి : అచ్యుతాపురం బ్రాంచ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫోన్ : 08924 - 253686.
అమ్మకం యొక్క పూర్తి నియమ మరియు నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.bankofindia.co.in ను చూడుము.

తేది : 27.11.2025, ప్రదేశం : అచ్యుతాపురం — సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/27/2025 10:55 PM Page 1






### నిబంధనలను దాటి షాపులు నడిపితే ఉపేక్షించేది లేదు: డీఎస్పీ "పోతిరెడ్డి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైన్ షాపులు నిబంధనలు దాటి నిర్వహించినట్లయితే ఉపేక్షించేది లేదని డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. బుధవారం పోలీస్ స్టేషన్లో సీఐ జూరెడ్డి మురళి సమక్షంలో మండలంలోని ఉన్న వైన్ షాపు నిర్వాహకులు, యజమానులతో సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నియమించిన సమయానికి షాపులు తెరవాలి, షాపులు మూత వేయాలి ,తప్ప తప్ప సమయం దాటి అదనంగా షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. షాపులకు సంబంధించిన లైసెన్సులు పక్కాగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

### గురుకుల పాఠశాల విద్యార్థిని అభినందించిన హోం మంత్రి అనిత

**నక్కపల్లి,ప్రభాతవార్త**



జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థిని స్నేహలతను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు యువతలో నాయకత్వ నైపుణ్యాలు, పార్లమెంటరీ వ్యవస్థపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, ప్రతిభ చూసి ఎంతో గర్వంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో స్నేహలత మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

### కనకమహాలక్ష్మి ఆలయంలో తొలి గురువారం పూజలు

**ఎలమంచిలి, నవంబర్ 27, ప్రభాతవార్త**



మార్గశిర మాసవత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో తొలి గురువారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన గురువారం కావడంతో పటంతో పాటు చుట్టుపక్క గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొదటి పూజ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా దంపతులు అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పలువురు మహిళలు అమ్మవారికి క్షీరాభిషేకం చేసి సారి పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ ఏర్పాట్లను చేశారు.ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు శుక్రవారం అమ్మవారి శాల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### వృద్ధ మహిళలకు బాలింతలకు దుప్పట్లు పంపిణీ... గోపీనాథ్

**ఎలమంచిలి, నవంబర్ 27, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో అయ్యప్ప స్వాములు అందరూ దీక్ష పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సనాతన ధర్మానికి ప్రత్యేకగా గ్రామంలో వృద్ధ మహిళలకు బాలింతలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ మోటూరిగోపీనాథ్, జనసేన సీనియర్ నాయకులు నడిగట్ల తాతాజీ, సంతోష్ కుమార్, మహేష్, శ్రీను, అశోక్, శివ, ధోని, ధరణి, లోవరాజు పాల్గొన్నారు.

### రాచపల్లి గ్రామసభకు భారీ బందోబస్తు గంటలోపే ముగించిన గ్రామసభ

**మాకవరపాలెం నవంబర్ 27 ప్రభాతవార్త**

రాచపల్లి 737సర్వే నెంబర్ భూములు సంబంధించిన గ్రామసభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమిత రైతుల సంబంధించి నిర్వహించిన గ్రామసభకు ముందస్తు చర్యలుగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు ముందస్తు భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. గ్రామ సభలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం తెల్లవారుజాము నుండే రాచపల్లి గ్రామంలో ప్రధాన కూడలిలో పోలీసు బలగాలు మోహరించాయి. రైతుల సమక్షంలో జరిగిన గ్రామసభ ఉదయం 10:30 కు ప్రారంభమై 11:30 కు ముగిసింది. ఎంతో ఉత్కంఠతో [illegible] ప్రారంభించిన గ్రామసభ గంట వ్యవధిలోనే ముగియడంతో పోలీసులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామసభలో ప్రజల నుంచి ఎటువంటి వ్యతిరేకతలు రాకపోయినా అధికారులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది.

### పలు గ్రామాల్లో సీఈవో పర్యటన.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో చైతన్య పర్యవేక్షణలో గురువారం జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి పర్యటించారు. ఈ మేరకు మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎల్లి పరిస్థితుల్లో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మండలంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సంపద కేంద్రాల నిర్వహణ తోపాటు పలు ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపై మాట్లాడారు. అనంతరం చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది ,కార్యదర్శులు ఉన్నారు.

### పాఠశాలలో ల్యాబ్‌ల నిర్మాణానికి రూ.68 లక్షలు మంజూరు

**పాఠశాలలో స్థలాన్ని పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు కూటమి నేతలు**

**పాయకరావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**



పట్టణంలోని మంగవరం రోడ్డులో గల జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 3 ల్యాబ్ల నిర్మాణానికి సుమారు 68 లక్షల రూపాయలు మంజూరుకాగా వీటి నిర్మాణం కోసం సర్వ శిక్షా అభియాన్ ఇంజనీరింగ్ అధికారులు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి గురువారం స్థల పరిశీలన చేశారు. సర్వ శిక్షా అభియాన్ పథకం ద్వారా పట్టణంలోని మంగవరం రోడ్ లో గల బాలికోన్నత పాఠశాలలో మూడు ల్యాబ్ ల నిర్మాణానికి సుమారు 68 లక్షల రూపాయలు గ్రాంట్ మంజూరు కాగా వాటి నిర్మాణం కోసం సర్వ శిక్షా అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింగరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్,సహా ఇంజనీర్ మూర్తి లతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు చింతల్లు (ప్రదీప్ (పద్దు) ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చింతలబుల్లి పట్టణ శాఖ అధ్యక్షులు, జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఆనంద్ తోట, ఉపాధ్యాయులు చిరుకూరి శ్రీరాజు తదితర కూటమి నేతలు స్థలాన్ని పరిశీలించారు. ల్యాబ్ ల నిర్మాణానికి పాఠశాలలో అనువైన స్థలం సహా సాధ్యా అసాధ్యాలపై మండల టిడిపి అధ్యక్షులు చింతల్లు (ప్రదీప్ (పద్దు) ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఆనంద్ తోట ఉపాధ్యాయులు ఆనంద దొర చేత నాయకులు ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు దేవరపు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాచపల్లి గ్రామసభలో రైతులు ఏకగ్రీవ ఆమోదం

**మాకవరపాలెం నవంబర్ 27 ప్రభాతవార్త**

మాకవరపాలెం మండలం రాచపల్లి 737 సర్వేనెంబర్ లోని భూములను ప్రభుత్వానికి ఇచ్చేందుకు గ్రామ సభలో రైతులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. ఈ మేరకు మండలంలోని రాచపల్లిలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 406 ఎకరాల ప్రభుత్వ ఆక్రమిత భూములు కంపెనీ అభివృద్ధికి ఇచ్చేందుకు రైతులు సభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా ఆక్రమిత రైతులను ఉద్దేశించి నర్సీపట్నం ఆర్డీవో మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచనలతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆక్రమిత భూముల రైతు జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. 406 ఎకరాల భూములలో 469మంది రైతులు ఆక్రమణలో ఉన్నట్లు సర్వే చేసి నిర్ధారించడం జరిగిందన్నారు. సర్వే అనంతరం వివిధ కారణాలతో అర్జీలు పెట్టుకున్న 27 మంది రైతుల భూములకు సంబంధించి నర్సీపట్నం తహసీల్దార్ రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అర్జీలు పై క్షేత్రస్థాయిలో విచారణ చేయడం జరిగిందన్నారు. 737సర్వే నెంబర్ లో ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభించిన విషయం ఈ సందర్భంగా ఆర్డీవో గుర్తు చేశారు. రాచపల్లి రెవిన్యూ పరిధిలోని ఎరకన్నపాలెం ఏరియాలో పారిశ్రామిక అభివృద్ధికి ఈప్రాంత రైతులు సహకరిస్తున్నందుకు ఆర్డీవో ధన్యవాదాలు తెలిపారు. సర్వేనెంబర్ 737లో తొలి విడతగా గుర్తించిన 406 ఎకరాలలో రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని స్పీకర్ ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో నర్సీపట్నం తాసిల్దార్ రామారావు మాట్లాడుతూ రైతు జాబితాలో సర్వే అభ్యంతరాల సంబంధించి 27మంది రైతులు వివిధ కారణాలతో అర్జీలు పెట్టుకోవడం జరిగిందన్నారు. అర్జీదారులు, గ్రామ పెద్దలు అధికారుల సమక్షంలో ఆక్రమిత భూములను రీసర్వే చేసి అర్జీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. గ్రామసభలో రాచపల్లి ఎంపీటీసీ సభ్యులు ఆర్. వై. పాత్రుడు,రుత్తల జోగిపాత్రుడు, రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల భద్రాచలం, కోడూరు మాజీ ఎంపీటీసీ వెలగా వెంకటరమణ రైతులు తరఫున సభలో ప్రశ్నించారు. గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వాలు మారిన అధికారులు మారినా పట్టాల మంజూరు చేయలేదని, పరిశ్రమల పేరుతో భూములు తీసుకుంటున్న ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. 406 ఎకరాల భూములకు సంబంధించి సాగులో ఉన్న రైతులతో కూడిన తుది జాబితాను అధికారులు ప్రజాప్రతినిధులు ఆక్రమిత రైతుల సమక్షంలో విడుదల చేశారు. తుది జాబితాలో అభ్యంతరాలు ఉంటే రైతులు అర్జీలు పెట్టుకోవచ్చని, వీటిని పరిశీలించడం జరుగుతుందని ఆర్డీవో గ్రామ సభలో తెలిపారు. కార్యక్రమంలో రాచపల్లి సర్పంచ్ రుత్తల అమ్మాజీ,మాకవరపాలెం తాసిల్దార్ బి.వెంకటరమణ జడ్పిటిసి సభ్యులు పెట్ల సత్యవేణి, ఆక్రమిత రైతులు పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




### కొంగసింగిలో ఆత్మహత్య చేసుకున్న వివాహిత

**గొలుగొండ నవంబర్ 27, ప్రభాతవార్త**



మండలంలో కొంగ సింగి గ్రామానికి చెందిన అరిటా లక్ష్మీపార్వతి(26) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ పి రామారావు తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు గ్రామంలో నివాసం ఉంటున్న లక్ష్మీపార్వతి భర్త బెట్టింగుల కారణంగా అప్పుల పాలు కావడంతో ఇంటి వద్ద తరచు గొడవలు పడటం తో మనస్థాపానికి గురైన లక్ష్మీపార్వతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. సమాచారం అందిన వెంటనే గ్రామానికి చేరుకొని పంచినామా నిర్వహించి చేసామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించామని అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అప్పగించామన్నారు. బెట్టింగ్ లో నగదు కోల్పోవడం తరచూ వివాదాలు కావడంతోటే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిందని విచారణలో వివరాలు వెల్లడించారని అన్నారు.

### అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి మృతి పట్ల జనసేన నేత తోట నగేష్ సంతాపం

**పాయకరావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**



అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృ మూర్తి రత్నమ్మ మృతి పట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి విశేష కృషి చేసిన రత్న మ్మమృతి బాధాకరమన్నారు.రత్న మ్మతన పిల్లలను క్రమశిక్షణతో పాటు ఆర్థిక రాజకీయ,సామాజిక తోడ్పాటుకు విశేష కృషిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సామాజిక సేవా భావం కలిగిన రత్నమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.సీఎం రమేష్ కుటుంబానికి రాష్ట్ర జనసేననేత తోట నగేష్ తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### గోమంగి మండలం ఏర్పాటు నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలి

**: జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కి, గోమంగి మండల సాధన సమితి వినతి:**

**పాడేరు,నవంబర్ 27, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలాన్ని విభజించి గోమంగిని ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రులు కమిటీ ఈనెల 5వ తేదీన ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. అయితే 25వ తేదీన మంత్రుల కమిటీ సమావేశంలో గోమంగి మండల కేంద్రం ఏర్పాటు విషయం ప్రస్తావన లేకపోవడం 13 పంచాయతీల ప్రజలు నిరాశకు గురయ్యారు గోమంగి మండలం ఏర్పాటుతోనే మారుమూల పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని, ఐదో తేదీన తీసుకున్న మంత్రం కమిటీ నిర్ణయాన్ని యధావిధిగా కొనసాగించాలని జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడా బొంజు బాబు, కొమ్మ అనంత పద్మనాభం, కూడా రాధాకృష్ణ, గల్లీలు రమేష్ బాబు, గంపరాయి రవి వర్మ, టిడిపి నాయకులు కర్ల అచ్చిబాబు, సతీష్ కుమార్, గోపాలం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

### అపరిచిత వ్యక్తులు పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**



అపరిచిత వ్యక్తులు పట్ల కిషోర బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఐసీడి యస్ సూపర్ వైజర్స్ వీరయ్యమ్మ, అమ్మి రాజు గిరిజన విద్యార్థినులకు సూచించారు. గురువారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నతపాఠశాలలో హెచ్. యం.సుబ్ర మణ్యేశ్వరి అధ్యక్షతన కిషోర వికాసం కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వీర య్యమ్మ మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహనను కల్పించారు. విద్యార్థినులు ఋతు క్రమణలో ప్రత్యేక వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బాల్యవివాహాలు వలన వచ్చే అనర్థాలపై అమ్మిరాజు వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్. యం.సుబ్రమణ్యేశ్వరి ఉపాధ్యాయులు శాంతిపాప,బి. స్రవంతి,గౌతమి, రాజ్యలక్ష్మి, రాణి విక్టోరియా, ఫ్లోరెన్స్ మణి, వరలక్ష్మి, వీరలక్ష్మి, శాంతి, లక్ష్మీబాయి, సత్యనారాయ ణమ్మ, జీవనజ్యోతి, వీర బాబు, కుమారి, అంగన్వాడీ వర్కర్స్ సరస్వతి, లక్ష్మీ, లక్ష్మీ,ఆశవర్కర్స్,విద్యార్థినులు పాల్గొన్నారు.

### అఖిలపక్ష నాయకులతో తహసీల్దార్ సమావేశం..

**గూడెంకొత్తవీధి, నవంబర్ 27 ప్రభాతవార్త:**



గూడెం కొత్త వీధి మండలంలో 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో రద్దీ తగ్గించేందుకు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కొత్తగా 11 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో, దీనిపై సూచనలు సేకరించేందుకు మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు అధ్యక్షత వహించారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు హాజరై కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. తహసీల్దార్ అన్నాజీ రావు మాట్లాడుతూ,"ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించడం, పారదర్శక ఎన్నికల నిర్వహణ మా ప్రధాన లక్ష్యం. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ప్రతి పార్టీ సూచనల్ని పరిగణనలోకి తీసుకుంటాం అని అన్నారు.

### ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గ్రామశివారున ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడిన రాజవొమ్మంగి వాసి అబ్దుల్ (19) సం. కాకినాడ ఓ ప్రవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ గురువారం మరణించడం జరిగిందని ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. ఇప్పటికే పోలీసులకు ఇచ్చిన పిర్యాదుపై అబ్దుల్ మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించడం జరిగిందన్నారు.పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబీకులకు మృతదేహాన్ని అప్పగించడం జరిగిందన్నారు.అబ్దుల్‌మృతికి సంతాప సూచకంగా రాజవొమ్మంగిలో దుకాణాలను మూసివేశారు.

### మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు

**గూడెం కొత్తవీధి నవంబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సంత జరుగు ప్రాంతంలో నిత్య వాహన తనిఖీలలో భాగంగా పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు.డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనాల పత్రాలు అన్ని సక్రమంగా ఉండేలా వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసు వారు తనిఖీలు చేపట్టే సమయంలో సరైన పత్రాలు లేనిపక్షంలో కటిన చర్యలు తీసుకుంటామని సీఐ సుధాకర్,ఎస్సై సురేష్ తెలిపారు.

### సేవామూర్తి రాజమ్మకి వందేళ్ళు..

**గర్భిణీలంతా దేవతలా కొలిచేది ఆమెనే..**
**ఆపద వస్తే అమ్మ కన్నా ముందు రాజమ్మ ప్రత్యక్షం అవుతుంది..**
**అమ్మతనాన్ని పరిపూర్ణం చేసే రాజమ్మకు వందేళ్ళు..!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



యస్. రాయవరం మండలంరేవుపోలవరం, పక్కగ్రామాలన్నింటికీ ప్రసూతి సమయంలో మొట్టమొదట గుర్తొచ్చే పేరు యజ్జల రాజమ్మ. ఎలాంటి సమయమైనా, ఎలాంటి పరిస్థితులైనా,"నేను ఉన్నానమ్మా.. భయపడకు" అని గర్భిణులకు ధైర్యం చెప్పే అండగా నిలిచిన ఆమె, నేడు తన జీవిత ప్రయాణంలో మహత్తరమైన మైలురాయిని అందుకుంది. రాజమ్మ తన వందవ వసంతంలోకి అడుగుపెట్టారు. బాల్యం నుంచే ఇతరులకు ఉపయోగపడాలి, సమాజానికి ఏదైనా సేవ చేయాలనే తపన రాజమ్మ మనసులో బలంగా నాటుకుపోయింది. కుటుంబ బాధ్యతలతో పాటు ఎందరలో గర్భిణులకు ప్రసవాలు పోసిన ఆమెను ప్రజలు ప్రేమతో"మంత్రసాణి రాజమ్మ అని పిలిచేవారు. ఆ పేరుకు తగ్గట్టుగానే ఆమె చేతుల్లో ఎన్నో వందల మంది శిశువులు ఈ లోకానికి అడుగుపెట్టారు.ఆశ్చర్యమేమిటంటే ఎలాంటి ఆపరేషన్లు అవసరం లేకుండా, సూదులు లేకుండా, ఆర్థిక లాభం ఆశించకుండా, పూర్తిగా ఉచితంగా అందించిన సేవలే ఆమెకు ప్రత్యేకత. ఆమె చేత ప్రసవం అయ్యిందంటే కుటుంబ సభ్యులందరికీ నమ్మకం, ఆత్మవిశ్వాసం పెరిగేది. అర్థరాత్రి అయినా, అపరాత్రి అయినా, రాజమ్మ తలుపు తట్టగానే ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండేది. దాదాపు పదిహేనేళ్ల క్రితం వరకు రాజమ్మ సేవలు కొనసాగాయి. ఎనభై ఏళ్లు దాటిన తర్వాత మాత్రమే ఆమె ఇంటికే పరిమితమైంది. కానీ వయసు పెరిగినా, ప్రజల ప్రేమ మాత్రం తగ్గలేదు. నేడు వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్నా కూడా రాజమ్మను గ్రామస్థులు ఎంతో గౌరవంగా, అభిమానంగా చూసుకుంటున్నారు. ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించి కున్నారు యజ్జల రాజమ్మ...!

### బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మెగా మేళా

**ఉచిత సిమ్ములు, ఆకర్షణీయమైన ఫైబర్ ఆఫర్లు**

**నర్సీపట్నం,నవంబర్ 27,ప్రభాతవార్త**



భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ నర్సీపట్నం సబ్‌డివిజన్, ప్రాజెక్ట్ విజయ్ బృందం, నర్సీపట్నం ఫ్రాంచైజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎఫ్ టిహెచ్ (నీగిగిబీ) కనెక్షన్లు మరియు సిమ్ కోసం మెగా మేళా ను విజయవంతంగా నిర్వహించారు. బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అధికారులు, ప్రస్తుత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధాన ఆకర్షణలు:ఉచిత బిఎస్ఎన్ఎల్ సిమ్: ఈ మేళాలో ఉచితంగా సిమ్ కార్డులను పంపిణీ చేశారు. మొదటి ఎస్ఆర్సి ఆఫర్: కేవలం ..249 చెల్లింపుతో 35 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాల్స్, రోజుకు 2 జీబీ డేటా మరియు 100 ఎస్ఎంఎస్లు లభించే ఆకర్షణీయమైన ప్లాన్ను అందించారు. ఫైబర్ ఇంటర్నెట్ ప్రత్యేక ఆఫర్: కేవలం..1178 చెల్లించి 3 నెలల అద్దెతో నెలకు 1200 జీబీ డేటా లభించే బంపర్ ఆఫర్ను ప్రకటించారు. ఈ మెగా మేళాలో డీజీఎం కె.జగదీశ్వరరావు, ఏజీఎం నోవెల్ కిషోర్, డీఈ (సీఎఫ్ఎ) బి.ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీఎం జగదీష్ మాట్లాడుతూ, ప్రజలు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ ధరకే నాణ్యమైన సేవలు అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నర్సీపట్నం ప్రాంతంలో బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

### 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నర్సీపట్నం,నవంబర్ 27,ప్రభాతవార్త**



నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గతేడాది కూడా ఇక్కడి పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ తరఫున స్టడీ మెటీరియల్ అందించామని, గత ఏడాది మెటీరియల్ పంపిణీ చేయడం వల్ల పదవ తరగతిలో ఆరుగురు విద్యార్థులు 550 సాధించారని, ఇద్దరు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. 15 మందికి 500 దాటి మార్కులు వచ్చాయన్నారు. దీంతో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఈసారి కూడా అందించిన మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల పెంపు అత్యంత అవసరమన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇన్నం రమణ, రత్నం, నాతవరం మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, అసేన్ కుమార్, వర్రె నరసింహం, యర్రంశెట్టి పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా మహాలక్ష్మి పూజలు

**చోడవరం, నవంబర్ 27, ప్రభాతవార్త**



మార్గసరమాసం తొలివారం గురువారం మహాలక్ష్మి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. చోడవరం కొత్తూరు లోగల శ్రీ లక్ష్మమ్మ అమ్మవారి గుడిలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మార్గశిర లక్ష్మివారం అమ్మవారి దర్శనం ఎంతో ప్రీతికరమని భక్తుల విశ్వాసం. దీంతో వెంకటేశ్వర స్వామి ఆలయంలో గల లక్ష్మీదేవికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గూనురు సూర్యనారాయణ, కన్వీనర్ ట్రెజరర్ నున్న గోపాలరావు, నున్న శ్రీనివాస్ (వాసు) వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రసాదం పంపిణీ చేశారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/27/2025 10:55 PM Page 1






# అధికారుల నిర్లక్ష్యంతో అట్టకెక్కుతున్న అభివృద్ధి పనులు

## వందల కోట్ల ప్రజాధనం వృధా. ప్రయోజనం మాత్రం సున్నా

**చింతూరు నవంబర్ 27 ప్రభాతవార్త**

వివిధ ఇంజనీరింగ్ శాఖల్లో పనిచేస్తున్న కొందరు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం చింతూరు ఏజెన్సీలో ప్రజలకు శాపంగా మారింది. వందల కోట్ల ప్రజాధనం వృధా కావటంతో పాటు ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయి అభివృద్ధిని వెక్కిరిస్తున్నాయి. అటువంటి వాటి పై పతాక శీర్షికన పత్రికల్లో కథనాలు ప్రచురితం అయినా వాటిపై కనీసం స్పందించి సమీక్ష చేపట్టే, సమస్య పరిస్కారం గురించి పట్టించుకునే నాధుడు లేడు. ఒక్క చింతూరు మండలాన్ని పరిగణ లోకి తీసుకుంటే ఏడుగురాళ్ల పల్లి నుండి మల్లంపేట దొంగల జగ్గారం వరకు సుమారు 25కిలోమీటర్ల రోడ్డు నరకానికి నకలుగా మారింది. గత 15 ఏళ్ల చరిత్రలో ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడి ప్రజల పరిస్థితి, అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి పట్టించుకున్న దిక్కు లేదు. మావోయిస్టుల భయంతో ఆ ప్రాంతంలో పర్యటించే పరిస్థితి లేదు.ఇదేనా అభివృధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేయడం అంటే?ఆ ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కానీ, కనీసం ఆ గ్రామాలను కలిపే రహదారి సౌకర్యం కూడా సరిగా లేదు. రహదారి మొత్తం గోతుల మయంగా మారింది. మరమతులకు దిక్కు లేకుండా పోయింది. అక్కడి పరిస్థితులు చూస్తే అసలు మనం ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నామా? అనే అనుమానం కలుగుతుంది. ఇది మారుమూల గ్రామాల్లో తాజా పరిస్థితి, మరి డివిజన్ కేంద్రంలో కూడా అటువంటి పరిస్థితిలే నెలకొన్నాయి ఇక్కడ. ఉదాహరణకు రాష్ట్ర విభజన తరువాత అప్పటి టిడిపి ప్రభుత్వం చింతూరుకు సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని మంజూరు





చేసింది. భవనం నిర్మాణం ప్రారంభమై సుమారు ఇప్పటికీ పదేళ్లు దాటింది. అది పూర్తయ్యే పరిస్థితి లేదు,ఉపయోగంలోకి వచ్చే పరిస్థితి లేదు. పక్కనే ఐటీడీఏ,సబ్ కలెక్టర్ కార్యాలయం ఉన్న దాని గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు.రోడ్డు పక్కనే నిలిచి పోయి ఉన్న ఈ కార్యాలయం అధికారుల పనితీరుకు అద్దం పడుతూ వెక్కిరిస్తుంది. అర్ధంతరంగా నిలిచిపోయిన సబ్ కలెక్టర్ కార్యాలయం పక్కనే 2018లో నిర్మాణం ప్రారంభమైన తాసిల్దార్ కార్యాలయం కూడా ఇంకా అది కూడా పునాది దశలోనే నిలిచిపోయి దర్శనమిస్తుంది. 2018లో చింతూరు ఎటపాక మండలాలకు కొత్త తాసిల్దార్ కార్యాలయాలు మంజూరు అయితే ఎటపాక తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని అక్కడ అధికారులు ఆ భవనం నుండే విధులను నిర్వహిస్తున్నారు. కానీ చింతూరు డివిజన్ కేంద్రంలో నిర్మాణం చేపట్టిన భవనం మాత్రం పునాది దశలోనే నిలిచిపోయింది. అనేక చోట్ల అంగన్వాడి భవనాల నిర్మాణం పూర్తికాక దాదాపు 22 వేల మంది చిన్నారులు అవస్థలు పడుతు న్నారు. పనులు మంజూరు చేసి పనులను ప్రారంభించి పూర్తి చేయకుండా ఎక్కడి పనులను అక్కడే అటకెక్కించిన అధికారులపై ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించి చర్యలు చేపట్టాలి. రాష్ట్ర విభజన తర్వాత ఎక్కడ ఏ భవనం మంజూరు అయింది,ఆ భవన నిర్మాణాన్ని కానీ, రహదారిని కానీ ఏ శాఖ నిర్మాణం చేపట్టింది. ఆ నిర్మాణం ఎందుకు ఆగిపోయింది? దాన్ని పూర్తి చేయించడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? అసలేం జరిగింది? ఇదేనా ఉన్నతాధికారులు అన్ని ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి ఒక్కో మండలంలో ఒక్కో గ్రామంలో ప్రభుత్వపరంగా ఉన్న భవనాల నిర్మాణం ఎందుకు నిలిచిపోయింది? వాటిని ఎందుకు పూర్తి చేయడం లేదు? భవనం పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి? అనే అంశంపై ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వ హిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. అప్పుడు నిలిచిపోయిన భవనాలు,రోడ్ల అభివృద్ధి కార్యక్రమాల జాతకం బయటకు వస్తుంది. దీనిపై నిజంగా అధికారులు సమీక్ష సమావేశం నిర్వహిస్తారా? కనీసం చర్యలైనా చేపడతారా? ప్రజాధనం వృధా కాకుండా అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా చేస్తారో లేదో వేచి చూద్దాం.

## బోరు నిర్మాణానికి శంకుస్థాపన



**గూడెం కొత్తవీధి,నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని వర్మి కంపోస్ట్ కేంద్రం వద్ద మండల పరిషత్ నిధులు రెండు లక్షల రూపాయల వ్యయంతో బోరు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,ఎంపీపీ బి కుమారి ఆధ్వర్యంలో బోరు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీ.కే వీధి ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,కూటమి నాయకులు ఏఎంసీ డైరెక్టర్ చింతపల్లి,టిడిపి రింతాడ గ్రామ కమిటీ అధ్యక్షులు మొట్టడం శరభన్న దొర,టిడిపి సీనియర్ నాయకులు సాగిన రంగారావు,వైసిపి సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకట్రావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి సహాయం అందజేత



**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**

కొండపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి గురువారం రూ. 18 వేలు నగదుని సర్పంచ్ జగన్నాధం సమక్షంలో ఎంపిడిఓ లోకుల యాదగిరీశ్వరరావు ఫిల్డ్ అసిస్టెంట్ కుటుంబీకు లకు అందించారు. ఈనెల 11 తేదీన ఫిల్డ్ అసిస్టెంట్ మరణించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ద్వారా మట్టిఖర్చులు, ఎక్స్‌గ్రేషియా రావాల్సి ఉందని ఏ.పి.ఓ శ్రీనివాస్ అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాదం, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ.పి.ఓ శ్రీనివాస్, తంటికొండ ఫీల్డ్ అసిస్టెంట్ కొచ్చా మంగరాజు, ఉపాధిహామీ టి. ఏ లు తులసితేజశ్వని, లోవకుమారి, రామలక్ష్మీ,సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం,ప్రతిజ్ఞ



**కొయ్యూరు,నవంబరు 27 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, స్వేచ్ఛ వంటి విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు కె.వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు తమ నిజజీవితంలో రాజ్యాంగం కల్పించిన అంశాలను అవగాహన చేసుకుని, సమాజంలో మంచి పౌరులుగా తయారు కావాలని అన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా ఎల్.కృష్ణకాంత్ హాజరయ్యారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జె. భువనేశ్వరి, ఎస్. సామిత్రి, ఎల్. రమణమ్మ పాల్గొన్నారు.

## కొమరం భీమ్ జిల్లా పేరు పెట్టాలి... ఆదివాసీ నేతలు



**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**

పోలవరం జిల్లా పేరును కొమరం భీమ్ గా మార్చు చేయాలని రాజవొమ్మంగి మండల ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, వజ్రపు అప్పారావు గురువారం ప్రభుత్వాన్ని కోరుతూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నూతన జిల్లాపై రాజవొమ్మంగిలో సమావేశం జరిగింది. ఉద్యమాలకు పేరొందిన వారి పేర్లు పెట్టడం భావితరాలకు స్ఫూర్తి దాయకమని బాలకృష్ణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆదివాసీలకు శాపమన్నారు. ఈ ప్రాజెక్టు వలన వేలాది ఆదివాసి కుటుంబాలు నిరాశ్రయులు కావడం జరిగిందన్నారు. ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని వెల్లడించారు. జిల్లా పేరును సిఫారసు చేసే ముందు ఆదివాసుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, వజ్రపు అప్పారావు, బీరబోయిన రామకృష్ణ, పలువురు ఆదివాసీనేతలు పాల్గొన్నారు

## రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన



**గూడెం కొత్తవీధి,నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని సంకాడ గ్రామంలో కూటమి నాయకులు రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతం నిర్వహించి పంచసూత్రాలైన నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించి వాటి ఉపయోగాలను ప్రజలకు వివరించామని సంకాడ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి మామిడి చంటిబాబు, సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంట్, సాగిన కైలాసపతి, ఎం.చిన్ని,సంకాడ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసు ఉచిత శిక్షణకు దరఖాస్తులు గడువు పొడిగింపు..

### బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాజేశ్వరి

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**

సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న బీసీ, ఎస్టీ, ఎస్సి సామాజిక వర్గాలకు చెందిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం కొరకు దరఖాస్తుల స్వీకరణ తేదీ వచ్చే నెల మూడో తేదీ వరకూ పొడిగించడం జరిగిందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాజేశ్వరి తెలిపారు. 7న స్క్రీనింగ్ టెస్ట్, 11న ఫలితాలు విడుదల తేదీ 13 న సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 14 న కోచింగ్ ప్రారంబమవుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు 8096159542 నెంబర్ ను సంప్రదించాలన్నారు.


## ఎయిడ్స్‌పై అవగాహన, ముందస్తు జాగ్రత్తలు



**పాడేరు, నవంబర్ 27, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ కోలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ సూచనల మేరకు పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీ ను ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డా. టి. ఎన్. రసూల్ మాట్లాడుతూ, ఎయిడ్స్ పై అవగాహన, ముందస్తు జాగ్రత్తలు మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన యువతలో చాలా అవసరమని పేర్కొన్నారు. సరైన సమాచారం మరియు నిరోధక చర్యలు హెచ్ ఐ వి వ్యాప్తిని అడ్డుకునే అత్యంత ప్రభావవంతమైన మార్గాలని చెప్పారు. అర్ సి సి కోఆర్డినేటర్ జి. దామోదరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో రెడ్ రిబ్బన్ క్లబ్ పాత్రను వివరించారు.“యువత సమాజంలో అవగాహన రాయబారులుగా మారాలి” అని సూచించారు. విద్యార్థులు హెచ్ ఐ వి నివారణ మరియు యువత బాధ్యత” అనే థీమ్‌పై సృజనాత్మకంగా పోస్టర్లు తయారు చేసి ప్రదర్శించారు. అన్ని పోస్టర్లు ఆకర్షణీయంగా, సమాచారంతో నింపబడి ఉండటంతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఎం తొలితరం నేత వల్ల కృష్ణారెడ్డి మృతి



**వి.ఆర్.పురం,నవంబర్ 27,ప్రభాతవార్త**

కొటారిగొమ్ము గ్రామానికి చెందిన సిపిఎం తొలితరం నేత వల్ల.కృష్ణారెడ్డి (67) వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతు గురువారం పచ్చిమగోదావరి జిల్లా, రామగోపాలపురం గ్రామంలోని పోలవరం ప్రాజక్ట్ పునరావాస కాలనిలో మరణించారు. కృష్ణారెడ్డి అంత్యక్రియలు శుక్రవారం కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, సిపిఎం శ్రేణుల నడుమ కొటారిగొమ్ము గ్రామంలో జరగనున్నట్లు ఆ పార్టీ నాయకులు ప్రభాతవార్తకు చెప్పారు. మృతుడు కృష్ణారెడ్డికి భార్య కామేశ్వరి, జ్యోతిబాస్ రెడ్డి, సుందరయ్య రెడ్డి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన అంబులెన్స్ ప్రారంబించిన కలెక్టర్

**పాడేరు,నవంబర్ 27 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ కు సంబంధించి రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేసేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన అంబులెన్స్ కొనుగోలు చేసింది. జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. చిరంజీవి నాగ వెంకట సాహిత్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన అంబులెన్స్ ను లక్ష్మివారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం విస్తృతంగా పనిచేస్తుందని, అధికారులందరూ రెడ్ క్రాస్ సొసైటీ కి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యవర్గం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అన్నారు. డిసెంబర్‌లో జనరల్ బాడీ నిర్వహించి పూర్తిస్థాయిలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మండల విద్యాశాఖ అధికారూలతో టీముగా ఏర్పాటు చేసి విరివిగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఆయా మండలాల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ విస్తరణకు జిల్లా కలెక్టర్ విశేష కృషి చేస్తున్నారని అదే చొరవతో జిల్లా అధికారులంతా తమకు సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. వాహన ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులకు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, రెడ్ క్రాస్ మెంబర్స్ జిల్లా కలెక్టర్ కు పూల బొకేతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఏం వి ఎస్ లోకేశ్వరరావు,రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తమర్బా ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం, రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయిగెడ్డలో రైతన్న మీకోసం కార్యక్రమం

**పాడేరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ రాయిగెడ్డ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం అగ్రికల్చర్ ఎడిషనల్ డైరెక్టర్ బి. ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతులు సంక్షేమమే జేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్ర ప్రణాళిక భాగంగా అన్నదాత సుఖీభవ రెండవ విడత పెట్టుబడి సొమ్ము రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది. కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ డప్పొడి వెంకటరమణ పాడేరు మండల మాజీ ఎంపీపీ బొర్రా విజయ రాణి పాడేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డిప్పల కుమారి పదవ కో క్లస్టర్ కూడా రాజేష్ ఇరరాడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కించే వెంకటేశ్వర్లు ఏవో లకే రవీంద్ర బాబు పాత్రుడు ఏ ఈ ఓ మట్టం సూర్యనారాయణ నాయుడు వి హెచ్ ఎ కూడా గణపతి. ఐ సి ఆర్ పి సి ఎన్ ఎఫ్ మాతే ఈశ్వరమ్మ రైతులు పాల్గొన్నారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన సురేష్ కుమార్

**పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త**



రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండ డంతో చలి తీవ్రత నుండి కాపాడుకొనుటకు కొరకు రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ గురువారం హృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు.ఇందుకు సంబంధించిన వివరాల్లోకివెళ్తే పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ నేరోడివలస గ్రామంలో కొంతమంది హృద్ధులకు రగ్గులు పంపిణీ చెయ్యడం జరిగింది. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న డిసెంబర్ నెలలో చలి తీవ్రత ఎక్కువై ఉష్ణోగ్రతలు జీరో డిగ్రీలకు పడిపోయే అవకాశమున్నందున ప్రతిఒక్కరు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు.అలాగే వేడి ఆహార పదార్థాలను,వేడి నీరు త్రాగిట్ ఆరోగ్యానికి మంచిదన్నారు.గతంలో మన ప్రాంతాల్లో కూడా చలికి చాలా మంది మృత్యువాత పట్టిన సందర్భాలున్నాయని. కావున అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, గ్రామకమిటి కార్యదర్శి వంతాల చిట్టిబాబు, వార్డు నెంబర్ సత్యబాబు, వి. ఓ. ఏ. ఈశ్వరి బై కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి మాక్ పార్లమెంట్లో గురుకుల విద్యార్థి ప్రతి

**కొయ్యూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**




ఈనెల 26న పాడేరులో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన విద్యార్థులతో నిర్వహించిన మాక్ పార్లమెంట్ పోటీల్లో కొయ్యూరు గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థి సతివాడ హేమంత్ సాయి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని గెలుపొందిన హేమంత్ సాయి విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో కూడా పాల్గొని నమూనా శాసనసభ ( మాక్ పార్లమెంట్) లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా విజేత విద్యార్థి సతివాడ హేమంత్ సాయి కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమాని శ్రీ పూజ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెడల్ అందించారు. కార్యక్రమంలో జిల్లా డీఈవో పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సతివాడ హేమంత్ సాయిని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. నరసింహమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా అభినంధనీయం

**వి.ఆర్.పురం,నవంబర్ 27,ప్రభాతవార్త**



పోలవరం ప్రాజక్ట్ ముంపు మండలాల ప్రజలు గోదావరి వరదల సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను, దృష్టిలో ఉంచుకొని, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రకటించటం రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అభినంధనీయ మని, ఆదివాసీ కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జీడిగుప్ప గ్రామంలో కనుగల.చిన్న శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆదివాసీ కొండరెడ్ల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలవరం జిల్లా ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వారు జిల్లాలోని కొండలరెడ్ల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటు కొరకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల.శిరీషదేవి లు చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. రంపచోడవరం జిల్లా ఏర్పాడినందున డివిజన్ కేంద్రం చింతూరు లోని ఐటిడిఏ కార్యాలయాన్ని శాశ్వత ఐటిడిఏ అన్ని వసతులతో అభివృద్ధి చేయాలన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో పివిటిజి కొండారెడ్డి తెగ కు ప్రత్యేక నిధులు కేటాయించి, కొందరెడ్లను ఆర్థికంగా బలోపేతం చేయడానికి 90 సబ్సిడీ యూనిట్స్ మంజూరు చేయాలన్నారు. విద్యా,వైద్యం,ఉద్యోగ,ఉపాధిలో కొందరెడ్లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. సమావేశంలో కొందరెడ్ల సంఘం నాయకులు ముర్ల .జగపతి రెడ్డి, కెచ్చల.సూరపరెడ్డి, కనుగుల.రవీంద్రారెడ్డి, వల్ల.గణపతి రెడ్డి, కనుగుల.శ్యామల వెంకట్ రెడ్డి, అందెల.శ్రీరామ్ మూర్తి రెడ్డి, ముర్ల.చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతు పొలంలోని నీటి సరఫరా పైపులు ధ్వంసం

**వి.ఆర్.పురం,నవంబర్ 27,ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు, సన్నకారు గిరిజన రైతు ఆత్మకూరు.కాంతారావు వ్యవసాయ పొలంలోని నీటి సరఫరా పైపులను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. గురువారం తోటకు నీళ్ళు పెట్టేందుకు పొలానికి వెళ్ళిన రైతు కాంతారావు తన ఇంజన్ నీటి సరఫరా పైపులు ధ్వంసం అయిఉండటాన్ని గుర్తించాడు. జరిగిన విషయాన్ని అతడు ఆదివాసీ గిరిజన సంఘం భూ పోరాట కమిటి సభ్యులకు వివరించాడు. దీంతో ఆ సంఘం సభ్యులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఎవరో గిట్టని వ్యక్తులు నీటి పైపులను గడ్డపారతో పొడిచి పాడుచేసినట్లు వారు రైతులు గుర్తించారు. బాధిత రైతు కాంతారావు ఆదివాసీ గిరిజన సంఘంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నాడు. ఇటీవల కాలంలో పోలవరం ప్రాజక్ట్ భూ నష్టపరిహారం పొందిన స్థానికంగా లేని గిరిజనేతరుల భూములను, నిరుపేద స్థానిక ఆదివాసీ గిరిజనులకు పంచాలని భూ పోరాటం జరిగింది. అట్టి భూ పోరాటంలో రైతు కాంతారావు కీలక పాత్ర పోషించాడు. ఈ నేపద్యంలోనే ఎవరో గిరిజనేతరులు ఈ దుర్చర్యకు పాల్పడి ఉంటారని ఆదివాసీ గిరిజన సంఘం భూ పోరాట కమిటి సభ్యులు మడివి.సత్యనారాయణ, కారం.రాము, ఎడ్ల.సతీష్ లు ఆరోపిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సమస్యలు పరిష్కారం

### : రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,నవంబర్27, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని చైర్మన్ శ్రావణ్ కుమార్ తెలిపారు. హుకుంపేట మండలం సంతారి, బుడ్డపుట్టి పంచాయతీలకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అలాగే ముంచెంగిపోటు మండలం దారెల, కిలగాడ, వనవాసింగి, జోలపుట్ పంచాయతీలలో కూడా సిసి రోడ్లు నిర్మించాలని వినతులు అందాయి. దారేలా పంచాయతీ పరిధిలో కిలగడ–దారేలా, గానీడా–వానబాసింగి–తోంగికిట, పీఆర్ రోడ్–తాలింబ వయా కుమారపుట్ వరకు బీటీ రోడ్లు వేయాలని విన్నవించారు. హుకుంపేట మండల కేంద్రంలో రైతుల కోసం నిల్వ కేంద్రం భవనం నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తాజంగి కేజీబీవీ లో పనిచేస్తున్న ఏఎన్ఎం జీతాలను పెంచాలని, ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. సంతారి గ్రామ విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి సులభంగా సిసి రోడ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అనంతగిరి మండలం గరుగుబిల్లి వద్ద వంతెన నిర్మాణం చేయాలని, ముంజంగిపుట్ మండలం బరడ పంచాయతీ వనంగుల బీటీ రోడ్డునుంచి సులభంపూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని, అలాగే డైనోజోల్ల కల్వర్టును నిర్మించాలని విన్నవించారు. రంగబోయిలు పంచాయతీ కొదంజుల–జరగదు వరకు మెటల్ రోడ్డు, కోదంజుల–రంగబోయిల–చంపపుట్ వరకు బీటీ రోడ్డు, ఏనుగురై పంచాయతీ రావలపుట్–ఏనుగుల గ్రామం వరకు బీటీ రోడ్డు, రంగబోయిల పంచాయతీ జరగదు వరకు మట్టి రోడ్ల నిర్మాణం, కుమాడ పంచాయతీ తాడేపుట్–ముఖిపుట్ వరకు బీటీ రోడ్డు, మద్దెలబంధ–సంత వీధి వరకు బీటీ రోడ్డు, ఏనుగురై పంచాయతీ మజ్జిగూడ–కించైపూర్–మినుములుపుట్ వరకు బీటీ రోడ్డు, జర్జుల పంచా యతీలో అమలగూడ–గొర్రెలమెట్ట వరకు తారు రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి బాకూర్ సర్పంచ్ బాకుర్ వెంకటరమణ, టిడిపి డివిజన్ నాయకులు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, మాజీ జడ్పిటిసి సుబ్బారావు, టిడిపి ప్రధాన కార్యదర్శి జగత్, వనమాసింగి సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వాసుదేవ్, ఎంపిటిసి కొమ్మరమ్మ కళావతి, మహిళా నాయకురాలు నిర్మల, బుజ్జిబాబు, అచ్చిబాబు, భూషణం రావు, జనసేన నాయకులు కోటి, చిన్ని, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే పర్యటన..మండల టిడిపి అధ్యక్షులు జి. పెద్దిరాజు

**రాజవొమ్మంగి, నవంబరు 27, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి పర్యటన వివరాలను మం డల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు వెల్లడించారు. రాజవొమ్మంగి జడ్పీ పాఠశాలలో అదనపు గదులు శంకుస్థాపన, మండల పరిషత్ కార్యాలయం ప్రజాదర్బార్ లో మండలంలో సమస్యలపై వినతులు స్వీకరణ ఉందన్నారు.మధ్యాహ్నం పార్టీ కార్యకర్తలతో జరిగే పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే శిరీషాదేవి, పార్టీ ఇన్‌చార్జి కొల్లుబోయిన శ్రీనివాస్ పాల్గొంటారని పెద్దిరాజు వివరించారు.

# డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటిస్తున్నారా?



ఈ రోజు పని త్వరగా ముగించుకోవాలనే లక్ష్యంతో ఆసక్తిగా పని చేస్తుంటాం.. అప్పుడే ఓ నోటిఫికేషన్ వస్తుంది. అంతే ఇక దాన్ని చూస్తూ సమయమే మర్చిపోతాం. ఏదో అలా రిలాక్స్ అవుదామని సరదాగా ఇన్‌స్టా ఖాతా తెరుస్తాం. ఇంకేముంది. గంటలకొద్దీ సమయం తెలీకుండానే అయిపోతుంది. ఈ డిజిటల్ యుగంలో వీటన్నింటినీ అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలంటే మనకో ప్రత్యేక నైపుణ్యం ఉండాలిననదే! అదే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్. అంటే చేసే పనిపై శ్రద్ధ ఉంచడం.. తరచూ మనల్ని డిస్టర్బ్ చేసే ఫోన్ మాయంలో పడకుండా ఉడడం.. మొబైల్‌లో వచ్చే ప్రతి దానికీ ప్రతి స్పందిస్తూ ఉండే ఉద్యోగులు.. ఒత్తిడి ఆందోళన, వ్యసనాలు.. లాంటి వాటి బారిన పడ్డారట. యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హామ్ 142 మంది ఉద్యోగులపై చేసిన పరిశోధనలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అందుకే ఈ పరిస్థితిని అధిగమించాలంటే డిజిటల్ మైండ్‌ఫుల్‌నెస్ పాటించాలి. స్క్రీన్ టైమ్‌ను ట్రాక్ చేస్తుండడం, నోటిఫికేషన్స్‌ను తీసేయడం, ఫోన్‌ను డు నాట్ డిస్టర్బ్ మోడ్‌లో ఉంచుకుని పనిచేయడం వంటివి చేయాలి. వారానికి ఒక రోజైనా ఫోను వాడకుండా ఉడడానికి ప్రయతిననంచాలి. ఏడాదికి ఒకసారైనా వారం పాటు మొబైల్‌ను ఉపయోగించకుండా ఉండాలి. అప్పుడే శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉండగలం. □

# తువ్వాలా? హెయిర్ డ్రయ్యరా?



తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతాయంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తీసుకంఉటుంది కాబట్ట డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండట్లో ఏది ఎంచుకవోడం మేలు? ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే. సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధారపడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు. తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండేదైతే మూడుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు. నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది. ఆరబెట్టడం సులువు అవుతుందనో, అలల్లా కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడు తుంటారు. ఇదీ ప్రయాదమే. తడిగా ఉన్న కురులు త్వరగా ఊడేప్రమాదం ఉంది. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. ల జులుబు వస్తుందనీ కొందరు డ్రయ్యర్లవైపు మొగ్గు చూపుతారు. ఇప్పుడెలాగూ వేసవే! వేగంగానే ఆరుతుంది కాబట్టి, సహజ పద్ధతికే ఓటేయడం మేలు. □




# వేలమంది అమ్మాయిలకు విముక్తి కల్పిస్తూ..

**పగలంతా ఆ చిన్నారి ఎదురుచూసేది రాత్రి ఎప్పుడవుతుందా అనే! ఎంచక్కా నాన్న పక్కగా చేరి, బోలెడు కథలు వినొచ్చు. ఆ కథలోని పాత్రలన్నీ కళ్ల ముందు కదులుతూ ఉంటే.. ఎప్పుడు నిద్రలోకి జారేదో కూడా తెలియదు. వాటిపై ప్రేమతో మరిన్ని కథల్ని రాసిన ఆ అమ్మాయి తరవాత నిజాల్ని వెలికి తీయడం ప్రారంభించింది. అంతేనా..కొన్ని వేలమంది అమ్మాయిల విముక్తికీ, కఠిన చట్టాలకూ కారణమైంది. రుచిరా గుప్తా.. ఎవరీమె?**

ప్రఖ్యాత 'ఎమ్మా' పురస్కారాలను అందించే వేదికది. దానిపై నిల్చొన్నారు రుచిరా. తన డాక్యుమెంటరీ 'ద సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' అవుట్‌స్టాండింగ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కేటగిరీలో పురస్కారానికి ఎంపికైంది. చుట్టూ కళ్ల మిరుమిట్లు గొలిపే లైట్లు, ఫ్లాష్‌మనే కెమెరాలు, ప్రముఖుల ప్రశంసలు వెల్లువెత్తుతున్నా.. ఆమె మనసంతా డాక్యుమెంటరీలోని అమాయక ముఖాలపైనే ఉంది. అందుకే వారికోసం ఏదైనా చేయాలనుకున్నారామె. కోల్‌కతాలోని మార్వాడీ కుటుంబం రుచిరాది, నాన్న చెప్పి కథలకు ప్రభావితమై పదేళ్లు కూడా లేని వయసులో స్కూల్ మేగజీన్ కోసం ఆటోబయోగ్రఫీ ఆఫ్ పెన్సిల్ రాశారు. అది తెచ్చిన ప్రశంసలతో జర్నలిస్ట్ అవ్వాలనుకున్నారు. చదువుకుంటున్న రోజుల్లోనే 'టెలిగ్రాఫ్'లో చేరారు. 20 ఏళ్లు కూడా లేని రుచిరాని చూసి అంతా 'కిడ్డీ' అని పిలిచేవాళ్లట. ఇకప్పుడు అంతా చిన్నపిల్లగా లెక్కేసినా రుచిరా.. తరవాత మహిళలు, నిమ్న వర్గాల గొంతుకగా మారి ఎన్నో విషయాలను వెలుగులోకి తీసుకొచ్చి, ఆశ్చర్యపరిచారు. బిబిసి సహా ప్రముఖ వార్తాసంస్థలతో కలిసి పనిచేశారు.



**జర్నలిజం వదిలి...** న్యూస్ కవరేజీ కోసం ఓ సారి నేపాల్ పర్వత ప్రాంతాల్లోని గ్రామాలకు వెళ్లారు రుచిరా. ఎక్కడా ఈడొచ్చిన అమ్మాయిల జాడేలేదు. అదేమని ప్రశ్నిస్తే.. వాళ్లంతా ముంబయిలో ఉన్నా'రన్న సమాధానం వచ్చింది. సందేహించిన ఆమె సమాచారం సేకరిస్తూ వెళ్తే అతిపెద్ద మిమెన్ ట్రాఫికింగ్ గురించి తెలిసింది. దాన్నే 'ద సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' ద్వారా ప్రపంచం ముందు ఉంచారు రుచిరా. తరవాత జర్నలిజాన్ని వదిలి ఐక్యరాజ్యసమితిలో కన్సల్టెంట్‌గా చేరారు. సెక్స్ వర్కర్లుగా మారిన మహిళల జీవితాలపై అధ్యయనం చేసి, ముంబయి రెడ్‌లైట్ ఏరియాకు చేరుకున్నారు. తన డాక్యుమెంటరీ చూపి, వాళ్ల జీవితాల్లో మార్పు తేగలనన్నారు. అలా తనతో నడిచిన 22 మంది ఆడవాళ్లతో 2002లో 'అప్నే ఆప్ విమెన్ వరల్డ్‌వైడ్' ప్రారంభించారు రుచిరా.

**తలరాతలు మార్చి...** పిల్లలకు స్కూలు సదుపాయం.. ఆ మహిళలకు గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సబ్సిడీలు, తిండి, హెల్త్‌కేర్, ఉచితగృహాలు అందేలా చూడటమే కాదు, స్వయం సంఘాలుగా ఏర్పాటు చేసి, ఉపాధి కల్పించారు. అలా దాదాపు 25వేల మందిని ఆ మురికికూపం నుంచి బయటపడేశారు. అమ్మాయిలకు స్వీయరక్షణ తరగతులనూ ఏర్పాటు చేశారు. వారు కుదురుకున్నాక సేకరించిన సమాచారంతో దాదాపు 100మంది హ్యూమన్ ట్రాఫికర్లు జైలుకి వెళ్లేలా చేశారు. ఈమె సేవలు భారత్‌తోపాటు నేపాల్, థాయ్‌లాండ్, ఇరాన్, యూఎస్ సహా ఎన్నో దేశాలకూ విస్తరించాయి. ఈ క్రమంలో ఫ్రెంచ్ అత్యుత్తమ పురస్కారం, క్లింటన్ గ్లోబల్ సిటిజన్ అవార్డు సహా పురస్కారాలెన్నో అందుకున్నారు. తన చెల్లినీ ఆ మార్గం నుంచి బయటపడేసింది. ఇలాంటి సంతృప్తినిచ్చే కథలెన్నో. నాకిప్పుడు 60 ఏళ్లు. అమ్మాయిలను కొనడం అమ్మడం ఉండకూడదు. ఆ లక్ష్యంతోనే పోరాడతా'నంటారు రుచిరా. ★

# శ్రీరాముడి మార్గంలో..

మనం చాలాసార్లు ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువల గురించి కంటే ఐహిక సుఖాల గురించే ఆలోచిస్తాం. ఆశించిన విషయంలో విజయం లభిస్తే.. ఆనందం, లేదంటే ఆందోళన. అనుకుననవి నెరవేరనప్పుడు ఆ ఓటమిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండం. నిజానికి భౌతిక సంపదల కంటే ఆధ్యాత్మిక చింతన గొప్పదని, లేకుంటే జీవితానికి అర్థం, పరమార్థం లేదని చెబుతున్నాయి పురాణేతిహాసాలు. మనలో నైతికవిలువలు నెలకొల్పాలని అంతరాత్మ తపన పడుతుంటుంది. మనసు అక్రమ మార్గాల దిశగా మళ్లకుండా అది పదేపదే హెచ్చరికలు చేస్తుంటుంది. దీన్నే ఆత్మలో సందడి అంటారు యోగులు. మనసును కట్టడి చేసేవారే స్థితప్రజ్ఞులు. ఈ విలువైన వ్యక్తులే సమాజ హితానికి దోహదపడతారు. విలువలను నమ్ముకున్నవారికి విజయం తప్పనిసరిగా లభిస్తుంది. అలా అయితే విజయం తక్షణం సమకూరితేనే అదృష్టవంతులని, అది ఆలస్యమైతే దురదృష్టవంతులని భావిస్తారు కొందరు. అది వాస్తవం కాదు. పాండవులు ఏళ్ల తరబడి కష్టాలు అనుభవించినా.. చివరికి న్యాయమే గెలిచింది. ఆలస్యంగానైనా రాజ్యాన్ని తిరిగి దక్కించుకోగలిగారు. కౌరవులు అన్యాయంగా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న మాట నిజమే. దాన్ని నిలబెట్టుకోవడానికి ఎన్నో అడ్డదారులు తొక్కారు. కానీ చివరికి ఏం ఒనగూరింది? వంశమే నశించింది కదా! జరగాల్సిన పట్టాభిషేకం తప్పిపోయినా, అర్ధాంగి సీతమ్మను రావణాసురుడు అపహరించుకు పోయినా రాముడు చెక్కుచెదరలేదు. అడ్డదారులు తొక్కలేదు. రావణాసురుని సంహరించాక స్వర్ణలంకను చూసి లక్ష్మణుడు ఇష్టపడి లంకలోనే ఉండిపోదా మన్నాడు. కానీ శ్రీరాముడు అంగీకరించలేదు. కన్నతల్లి, మాతృభూమి కన్నా స్వర్గం కూడా గొప్పది కాదని

# జెడ్‌ని పెంచేద్దామా !



పచ్చలు పొదిగినట్లుగా మెరిసిపోయే జెడ్‌ని చూసి ముచ్చటపడని వారుండరేమో! ఈ సక్యులెంట్‌ని ఇండోర్ ప్లాంట్‌గా, అర్నమెంటల్ రకంగానే కాదు..గిఫ్టింగ్ కోసమూ ఎంచుకోవచ్చు. దీన్ని పెంచుకోవడమెలాగో తెలిస్తే మరింత బాగుంటుంది కదా

**కాంతి అవసరం :** ఇవి పెరిగే వాతావరణంలో తగినంత వెలుతురు ఉండాలి. కనీసం రోజులో గంటైనా తగిలేలా చూసుకోవాలి. పశ్చిమం, దక్షిణం వైపు ఉండే కిటికీల దగ్గర వీటిని అనువుగా పెంచుకోవచ్చు. గది మరీ చీకటిగా ఉంటే ఎల్ఈడి కాంతులైనా ప్రసరించేలా చూసుకోవాలి.

**. నీళ్లు పోయాల్సిందే :** మట్టిలో తేమ నిలబడితేనే మొక్క ఆరోగ్యంగా ఉంటుంది. అలాగని మరీ బురదబురదగా ఉండకూడదు సుమా! ఈ నీటిని నింపుకొనే ఆకులు పచ్చగా ఉంటాయి. మొక్క చుట్టూ మట్టి గట్టిపడకుండా ఎప్పటికప్పుడు వదులు చేసుకోవడమూ ముఖ్యమే. అప్పుడే వేళ్లకూ గాలితగిలి ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**పోషకాలు ఇస్తేనే :** ఎంత ఎడారి మొక్క అయినా.. తగినన్ని పోషకాలు అందిస్తేనే చక్కగా ఎదుగుతుంది. దీనికి కనీసం నెలకోసారైనా నీళ్లలో కరిగే ఎన్‌పికె ఎరువుని అందించాలి. చనిపోయిన, పాడైన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తీసేయాలి. ఇలా చేస్తేనే జెడ్ ఆకులతో నిండుగా కనిపిస్తుంది. □

# ఉల్లి చేసే మేలు

తల్లి కూడా చేయదు అంటారు. ఉల్లిలో అన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటో తెలుసుకుందామా..! చక్కెర స్థాయి నియంత్రణ.. మధుమేహం ఉన్నవారికి ఇది ఎంతో మంచిది. ఎందుకంటే రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే రసాయనాలు ఇందులో ఉన్నాయి. దీనిలో తక్కువ కొవ్వులు, పీచు పదార్థాలు మెండుగా ఉండి బరువు పెరగకుండా చేస్తాయి.



**చర్మ ఆరోగ్యానికి ..** ఉల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని త్వరగా రానివ్వవు. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో ఉండే సల్ఫర్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నలభైల్లో వచ్చే ఎముకలు బోలువారడాన్ని తగ్గిస్తాయి. దీనిలోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మల

# కామెడీ ఫిల్మ్ 'రివాల్వర్ రీటా'


ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరోయిన్ కీర్తి సురేష్‌నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'రివాల్వర్ రీటా'. జేకే చంద్రు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సుధన్ సుందరం జగదీష్ పళనిసామి నిర్మించారు. రాధికా శరత్‌కుమార్, సూపర్ సుబ్బరాయన్, సునీల్, అజయ్ ఘోష్, రెడిన్ కింగ్స్లీ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ప్రెస్ మీట్లో హీరోయిన్ కీర్తి సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అజయ్‌తో వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. అలాగే ఇందులో సునీల్ చాలా డిఫరెంట్ రోల్ చేశారు. మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. డిస్ట్రిబ్యూటర్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, నవంబర్ 28న ఈ సినిమా రిలీజ్ అవుతుంది. చాలా మంచి సినిమా. కీర్తి ఎక్స్ట్రా డినరీగా చేశారు. అలాగే అజయ్ సునీల్ అందరు కూడా అద్భుతమైన పర్ఫామెన్స్ ఇచ్చారు. ఈ సినిమా ఆల్రెడీ చూసాము.చాలా బాగుంది. ఈ సినిమాని ఆంధ్ర తెలంగాణలో రిలీజ్ చేసుకునే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. చాలా మంచి సినిమా తప్పకుండా అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.



తెర

# ఆర్ఆర్ఆర్ ఆడిషన్ నాలో కాన్ఫిడెన్స్‌ని పెంచింది

కృష్ణ బూరుగుల



కృష్ణ బూరుగుల కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజై మంచి స్పందను రాబట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. నాన్నకు సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. అయితే ఆయనకు వీలు కాలేదు. నేను కూడా చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఇష్టంతో అష్టాచమ్మా చిత్రంలో హీరో చిన్నప్పటి పాత్రలో నేను నటించాను. కొన్ని షార్ట్‌ఫిల్మ్స్‌లో యాక్ట్ చేశాను. మహేంద్ర చక్రవర్తి దగ్గర యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్న తర్వాత సినీ ఇండస్ట్రీలో అవకాశాల కోసం మరింత గట్టిగా ప్రయత్నించాను. ఆర్ఆర్ఆర్ కోసం రాజమౌళిఆడిషన్స్ చేస్తున్నారని తెలిసింది. అయితే నాకు చిన్న యాక్సిడెంట్ కారణంగా చెయ్యి ఫ్రాక్చర్ అయ్యుండింది. అయినా కూడా ఆడిషన్ చివరి రోజు అని తెలిసి వెళ్లాను. అప్పటికే చాలామంది ఆడిషన్స్ చేసున్నారు. నేను ఫ్రాక్చర్‌తో ఉన్నప్పటికీ ఆడిషన్‌లో పాల్గొన్నాను. అది నచ్చటంతో ఆ మూవీలో ఓ చిన్నరోల్ చేశాను. అది ఎడిటింగ్‌లో పోయింది. అయితే ఆ మూవీకి చేసిన ఆడిషన్.. ఆ సమయంలో నా సిట్యువేషన్ ఇవన్నీ నాలో తెలియని కాన్ఫిడెన్స్ పెంచి ఎనర్జీనిచ్చింది. ఎందుకంటే ఫ్రాక్చర్ అయ్యిందిగా నేను వెళ్లకుండా ఉండుంటే అవకాశం నాకు దక్కేది కాదు. కష్టపడ్డాను కాబట్టి అంత పెద్ద సినిమాలో యాక్ట్ చేసే చాన్స్ వచ్చింది. ఏదేమైనా యాక్టర్‌గా నిరూపించు కోవాలనే పట్టుదలకు.. ఇంకా ఎక్కువ కష్టపడితే కచ్చితంగా మంచి అవకాశాలు వస్తాయనే ధైర్యం వచ్చింది. దీంతో 100కి పైగా ఆడిషన్ వీడియోస్ షూట్ చేసి యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాను. రవిబాబు డైరెక్ట్ చేసిన క్రష్ మూవీ హీరోగా నాకు డెబ్యూ మూవీ. తర్వాత మానాన్న నక్సలైట్ సినిమాలో నటించాను. హారీష్ శంకర్ షోరన్నర్‌గా చేసిన ఏటీఎం వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేశాను. కొరటాల శివ సమర్పణలో వచ్చిన కృష్ణమ్మ చిత్రంలో నటించాను. ఇవన్నీ నాకు నటుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చినవే. జిగ్రీస్ విషయానికి వస్తే.. నాది రగ్డ్, చిచోరే పాత్ర. నా రియల్ లైఫ్‌కు పూర్తి భిన్నమైన పాత్ర. స్క్రిప్ట్ తొలిసారి చదవగానే అందులో ఉన్న కొత్తదనం నాకు కనెక్ట్ అయ్యింది. ఆరు నెలల పాటు సినిమా కోసం ప్రిపేర్ అయ్యాను. పాత్రకు తగ్గట్టు లుక్ మార్చుకున్నాను.అందుకే నా పాత్ర చూసి అందరూ నాకు ఫోన్ చేసి అద్భుతంగా చేశానని అప్రిషియేట్ చేస్తున్నారు. డైరెక్టర్ సందీప్ వంగారు కూడా సినిమా చూసి చాలా బాగా చేశానని అప్రిషియేట్ చేశారు. సినిమా చూసిన నా ఫ్రెండ్స్‌తో పాటు చాలా మంది యూత్ సినిమాలోని నా పాత్రకు కనెక్ట్ అయ్యారు. ఇది యాక్టర్‌గా నాకు ఉత్సాహాన్నిచ్చింది. నెక్స్ట్ సినిమా అవకాశాలు వస్తున్నాయి. నేను కథలు వింటున్నాను. త్వరలోనే సినిమాను స్టార్ట్ చేస్తాను. ఎన్ని సినిమాలు చేశామనేది కాదు. ఎలాంటి పాత్ర చేశామని,యాక్టర్‌గా నా ఇంపాక్ట్ ఎలా ఉందనే విషయాన్ని నేను గట్టిగా నమ్ముతాను అన్నారు...

# ఛాంపియన్ నుంచి రస్టిక్ మెలోడీ సాంగ్ రిలీజ్

రోషన్, అనస్వరరాజన్, ప్రదీప్ అద్వైతం, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ 'ఛాంపియన్' నుంచి రస్టిక్ మెలోడీ 'గిర గిర గింగిరాగిరే' రిలీజ్ యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో



స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ గిర గిర గింగిరాగిరే ప్రోమో కూడా మంచి బజ్ క్రియేట్ చేసింది. గిర గిర గింగిరాగిరే పాట లిరికల్ వీడియో విడుదలైంది.మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌ని మెలోడీయస్ ట్రీట్‌గా కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామజీవితం, బంధాలు, అల్లికలా ఒక ప్రత్యేకతని తీసుకొస్తుంది.

# నరేష్ అగస్త్య హీరోగా చైతన్యగండికోట దరకత్వంలో కొత్తచిత్రం

యంగ్ ట్యాలెంటెడ్ నరేష్ అగస్త్య హీరోగా చైతన్య గండికోట దర్శకత్వంలో డా.ఎం రాజేంద్ర నిర్మాణంలో ఓ కొత్త చిత్రం రూపొందుతోంది. శ్రేయ రుక్మిణి హీరోయిన్‌గా నటిస్తున్నారు.జిఇఎన్ఐఇ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1గా రూపొందుతున్న కొత్త చిత్రం ఈరోజు పూజాకార్యక్రమాలతో ఘనంగా లాంచ్ అయ్యింది.

గ్రాండ్‌గా జరిగిన ముహూర్త కార్యక్రమంలో మాజీ ఐఎఎస్ సునీల్ శర్మ, అతని భార్య షాలిని శర్మ మేకర్స్‌కి స్క్రిప్ట్ అందించారు. హీరో శ్రీవిష్ణు క్లాప్ కొట్టారు. రఘుబాబు కెమరా స్విచాన్ చేయగా, డైరెక్టర్ బి. గోపాల్ ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. పలువురు ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. విద్యాసాగర్ చింతా డీవోపీగా పని చేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. ప్రముఖ రచయిత లక్ష్మీ భూపాల ఈ చిత్రానికి డైలాగ్స్ అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రానికి సంబధించిన ఇతరనటీనటులు వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



# 'మరవతరమా' విజయం సాధించాలను కుంటున్నా ఎపిడిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు 'మరువ తరమా' లాంటి మంచి చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నారా రోహిత్..సిల్వర్ స్క్రీన్ పిక్చర్స్ బ్యానర్ మీద రమణ మూర్తి గిడుతూరి, రుద్రరాజు ఎన్.వి. విజయ్‌కుమార్ రాజు నిర్మిస్తున్న చిత్రం 'మరువ తరమా'. ఈ మూవీలో హరిష్ ధనుంజయ, అతుల్య చంద్ర, అవంతిక హరి నల్వా ప్రధాన పాత్రల్ని పోషించారు. ఈ సినిమాకు చైతన్య వర్మ నడింపల్లి దర్శకత్వం వహించారు. ఈ మూవీ నవంబర్ 28న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు, నారా రోహిత్, శ్రీవిష్ణు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లోఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు మాట్లాడుతూ,ఇండస్ట్రీలోకి రావాలని అనుకుంటున్నాను అని చైతన్య చెప్పినప్పుడు ఆలోచించుకోమని అన్నాను. కానీ చైతన్య తనమీద తనకున్న నమ్మకంతో ధైర్యంగా అడుగేశారు. నాకు సినిమాలు చాలా ఇష్టం. రోహిణి అప్పటికీ ఇప్పటికీ ఏమీ మారలేదు.'మరువ తరమా' టీజర్, ట్రైలర్ నాకు చాలా నచ్చాయి. నారా రోహిత్ మాట్లాడుతూ,నవంబర్ 28న 'మరువ తరమా'చిత్రం రాబోతోంది. ఈ మూవీలోని సాంగ్స్, లిరిక్స్ బాగున్నాయి. కంటెంట్ కూడా ఫ్రెష్‌గా అనిపిస్తోంది.ఈ సినిమా టీజర్, ట్రైలర్ కూడా బాగున్నాయి.శ్రీ విష్ణు మాట్లాడుతూ,నవంబర్ 28న రాబోతోన్న 'మరువ తరమా' మూవీని అందరూ చూడండి. ఈ చిత్రంలో మాటలు కూడా పాటల్లా ఉన్నాయి. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనిఆశిస్తున్నానని అన్నారు.



28-11P8exHMNWJQE.qxd:28-11P8exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1



# అధైర్య పడకండి, మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

**కూటమి పాలనలో స్తంభించిన అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం: వైసిపి నాయకులతో మాజీ సీఎం వైయస్ జగన్**



వైసిపి నాయకుల నుంచి సమస్యలు వింటున్న వైఎస్ జగన్

**పులివెందుల నవంబర్ 27 ప్రభాత వార్త :** రాష్ట్రంలో మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే ఎవరు అధైర్య పడవద్దు అని కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల అభివృద్ధి స్తంభించి పోయిందని ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. పులివెందుల మూడు రోజుల పర్యటన భాగంగా మూడో రోజు గురువారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వైసీపీ ముఖ్య నాయకులు మాజీ సీఎంను కలిసి ప్రస్తుత నియోజకవర్గంలోని సమస్యల గురించి ఆయనకు వివరించారు. దీనికి ఆయన స్పందిస్తూ కొన్ని రోజులు ఓపిక పట్టండి 2029 లో మనమే అధికారం లోకి వస్తామని అధైర్య పడకండి అని మళ్ళీ ప్రజా సంక్షేమ పాలన చేస్తామన్నారు. గ్రామాలలో కూటమి నాయకులు చేస్తున్న ఆగడాలకు ఎవరు భయపడవద్దని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. కార్యకర్తలకు ధైర్యాన్ని నింపి పార్టీని బలోపేతం చేయాలని ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటన వైసిపి శ్రేణులలో జోష్ పెంచింది. ఎన్నడు లేని విధంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఓపిగ్గా వారి సమస్యలు వింటూ నేనున్నానంటూ ధైర్యాన్ని నింపడంతో నిరుత్సాహం, అధైర్యంతో ఉన్న నాయకులు, కార్యకర్తలకు భరోసా నింపింది. అధైర్య పడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని నాయకులకు కార్యకర్తలకు సూచించారు పులివెందుల మూడు రోజుల పర్యటన గురువారం ఉదయం ముగించుకొని బెంగళూరుకి వెళ్ళడానికి భాకరాపురంలోని హెలిపాడ్ కి చేరుకొని హెలికాప్టర్ టేక్ ఆఫ్ అయి బయలు దేరి వెళ్లగా ప్రయాణా నికి పరిస్థితులు ప్రతి కూలంగా ఉండటంతో పైలెట్ తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకొని ల్యాండింగ్ చేయడం జరిగింది. మళ్ళీ పరిస్థితులు మెరుగైన ఒక గంట అనంతరం మాజీ సీఎం బయలుదేరి వెళ్లారు పులివెందుల మూడు రోజుల పర్యటన గురువారం ముగిసింది. మొదటిరోజు ప్రజా దర్బార్ నిర్వహించి నాయకుల, కార్యకర్తల, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రెండో రోజు అరటి తోటలను పరిశీలించి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రైతు పక్షాన పోరాటాలు చేస్తామని వెల్లడించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఇటీవల మరణించిన వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా



విభిన్న ప్రతిభావంతుల క్రీడాపోటీలు ప్రారంభం సందర్భంగా క్రీడాకారులతో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా

**విజయవాడ (గన్నవరం), నవంబర్ 27, ప్రభాతవార్త :** ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం ఉదయం విభిన్న ప్రతిభావంతుల జిల్లాస్థాయి క్రీడాపోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారుల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విభిన్నప్రతిభావంతులను ప్రోత్సహిస్తే ఎటువంటి విజయాలనైనా సొంతం చేసుకుంటారని ఇటీవల అంధుల ప్రపంచకప్ క్రికెట్ కప్పును సాధించటమే నిదర్శనంగా పేర్కొన్నారు. భారతజట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన క్రికెటర్లు టి.దీపిక, కరుణకుమారిలను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి క్రీడాపోటీలు దోహదపడతాయని, విభిన్న ప్రతిభావంతులకు తరచు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార కార్పోరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈపోటీలలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు తగు ప్రోత్సాహమిచ్చి వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని అధికారులు ప్రోత్సహించాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు తగు సహకారం అందించేందుకు స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ జిల్లా ఏడి వి.కామరాజు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జూనియర్, సీనియర్ మహిళలు, పురుషుల విభాగంలో చెస్,

క్యారమ్స్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, రన్నింగ్, ట్రైసైకిల్‌రేస్, షార్ట్‌పుట్, డిస్కస్‌త్రో వంటి అంశాలలో క్రీడాపోటీలు నిర్వహిస్తుండగా జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 300మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రక్షాళనకు ఏడుగురు సభ్యులతో కమిటీ : వైద్య,ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు -ఇహెచ్‌ఎస్ కింద 24 లక్షల మంది లబ్దిదారులు**

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులు మరియు వారి కుటుంబ సభ్యుల ప్రయోజనం కోసం అమలవుతున్న ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ స్కీం( ఇహెచ్‌ఎస్) నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, లోపాలను గుర్తించి తగు పరిష్కార మార్గాలను సూచించడానికి ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయంపై గతనెలలో ఉద్యోగ సంఘాలకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం కమిటీని ఏర్పాటు చేశారు. ఇహెచ్‌ఎస్ అమలుకు సంబంధించి కొన్ని సమస్యల్ని ఉద్యోగ సంఘాల నాయకులు గతనెలలో మంత్రుల కమిటీ మరియు ముఖ్యమంత్రితో జరిగిన సమావేశాల్లో ప్రస్తావించారు. వారు లేవనెత్తిన అంశాల పరిష్కారం దిశగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని గతనెల 18న ముఖ్యమంత్రి ప్రకటించారు. తదనుగుణంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం కమిటీ కూర్పుపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వం వహించే ఈ కమిటీలో జిఎడి విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఉద్యోగ సంఘాల ఇద్దరు ప్రతినిధులు ఉంటారు. ఈ కమిటీ 8 వారాల్లో ఇహెచ్‌ఎస్ పటిష్ట అమలుపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభమైన ఇహెచ్‌ఎస్ పథకంలో మొత్తం 23, 58,858 లబ్దిదారులున్నారు. వీరిలో 5,53,182 మంది ఉద్యోగులు, 2,29,964 మంది పింఛను దారులు, 81,748 మంది కుటుంబ పింఛను దారులతో పాటు వారి కుటుంబ సభ్యులున్నారు. ఈ పథకంపై అయ్యే ఖర్చులో ప్రభుత్వం మరియు లబ్దిదారులు చెరి సగం భరిస్తారు. సాలీనా దాదాపు రూ.350 కోట్ల మేర ఖర్చవుతోంది. గత నెలలో మంత్రుల బృందం మరియు ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలు: వైద్య సేవలకోసం చేసిన ఖర్చును సకాలంలో చెల్లించకపోవడం, వివిధ వ్యాధుల ప్యాకేజీ ధరలను పెంచకపోవడం, ఇహెచ్‌ఎస్ కింద సేవలందించడానికి ఆసుపత్రుల నిరాసక్తత, పర్యవేక్షణ లోపం మరియు ఫిర్యాదుల పరిష్కారం జరగకపోవడం, ఇహెచ్‌ఎస్ అమలుకోసం వినియోగిస్తున్న ఆన్‌లైన్ పోర్టల్ పరిమిత సామర్థం మొదలైనవి. ఇహెచ్‌ఎస్ పథకం అమలులో లబ్దిదారుల అనుభవాలు, సమస్యలు,

లోపాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కార మార్గాలపై 8 వారాల్లో నివేదిక సమర్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# భారత్ డేటా రాజధానిగా విశాఖి

**- మంత్రి నారా లోకేష్**



**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ దిగ్గజ సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌కు వరుస కడుతున్నాయి.సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి మూడు , నాలుగేళ్లల ో విశాఖపట్నం డేటా సెంటర్ల హబ్‌గా మారనుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ డిజిటల్ కనెక్షన్స్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా 1,000 మెగావాట్ల డేటా సెంటర్‌ను విశాఖలో 400 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనుంది. రూ.98 వేల కోట్లతో ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను 2030 నాటికి అందుబాటులోకి తేనుంది. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి ప్రతిపాదన పై చర్చించారు. డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన భూములు, ఇతర అంశాల గురించి తుది చర్చలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వంతో రిలయన్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో 1,000 మెగా వాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. మరో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ అయిన బ్రూక్‌ఫీల్డ్ సైతం రూ.1.10 లక్షల కోట్లతో విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పా టుకు ప్రభు త్వంతో ఒప్పందం చేసుకుంది. సిఫీ టెక్నాలజీస్ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో విశాఖలో డేటా సెంటర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించింది. విశాఖలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 400 ఎకరాల్లో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న 1,000 మెగావాట్ల డేటా సెంటర్‌కు అనుబంధంగా ఇది పని చేయనుంది. మాడ్యులర్ సాంకేతికతల గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్ , ఏఐ ప్రాసెసర్ల ద్వారా డేటా నిల్వ చేసేలా అత్యాధునిక సాంకేతికతతో వివిధ సంస్థల అవసరాలకు అనుగుణంగా వాటిని సంస్థ తీర్చిదిద్దనుంది. సబ్‌స్టేషన్లు, అవసరమైన విద్యుత్ ఫీడర్లతో భవిష్యత్తు దశాబ్ద ఆవిష్కరణలకు వీలుగా దీన్ని ఏర్పాటు చేయాలనుకుంటోంది. ఆసియాలో అత్యంత శక్తిమంతమైన ఏఐ మౌలిక సదుపాయాలున్న నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయన్స్ డేటా సెంటర్ ఉండబోతోందని అధికారులు తెలిపారు. విశాఖలో 6,000 మెగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వాటిని 2030 నాటికి అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గూగుల్, రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ కలిపి 3 వేల మెగావాట్ల డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మరో మూడు ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. వాటికి అవసరమైన భూములు, ఇతర సదుపాయాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాబోయే మూడు నెలల్లో వాటికీ అనుమతులు ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రిలయన్స్ పెట్టుబడి సంతోషాన్ని కలిగిస్తోంది.

# నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు - రూ.37.5 లక్షల కరెన్సీతో పాటు 22.4 కిలోల గంజాయి స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 27, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ పోలీసుల దాడుల్లో నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేస్తున్న ఓ ముఠా గుట్టురట్టయింది. వారి వద్ద నుండి నకిలీ కరెన్సీతో పాటు భారీ మొత్తంలో గంజాయి లభించడం విశేషం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గురువారం నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు, సీఐ జి వేణులు వెల్లడించారు. వారు తెలిపిన సమాచారం మేరకు నెల్లూరు చుట్టుపక్కల ప్రాంతాలలో కొందరు నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్నారంటూ వచ్చిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో డి.ఎస్.పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ వేణు తన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం రూరల్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో యుపి 16 ఏవై 8088 కారులో నుండి దిగి అల్లూరు మండలం ఇసుకపల్లి కుర్రు లబ్బి పాలెంకు చెందిన షేక్ హసన్ అలియాస్ కార్తీక్ రెడ్డి పోలీసులు చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. అతని వెంబడించి పట్టుకున్న పోలీసులు నిందితుడిగా గుర్తించేలోగా కారు చెన్నై వరకుకారు చెన్నై వైపు వేగంగా వెళ్లిపోయింది. అనంతరం విచారణలో అతను ముత్తుకూరు బీసీ కాలనీకి షేక్ రియాజ్, ముస్తఫా, పెడతా పోలూరుకు చెందిన బెల్లంకొండ అనిల్‌లతో కలిసి నకిలీ నోట్లను సేకరించి, ధనలక్ష్మిపురంలోని ఇంటిలో ఉంటూ చలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని వెంటబెట్టుకుని అతను బాడుగకు ఉంటున్న ఇంటి వద్దకు వెళ్ళగా ఇంట్లో మిగతా ముగ్గురు నిందితులు దొరికారు. మార్చేందుకు ఉంచిన రూ.37.5 లక్షల నకిలీ కరెన్సీ తో పాటు 22.4 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సాకు చెందిన దేవా అనే వ్యక్తి ద్వారా 25 పిల్లల గంజేయిని తెప్పించి అందులో కొంత అమ్మినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పోలీసులను చూసి భయపడి పారిపోతూ తన కారును తన అనుచరుడి ద్వారా చెన్నైకు పంపినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ జి.వేణుని ఇతర సిబ్బందిని ఎస్పీ అజిత వేజెండ్ల ప్రత్యేకంగా అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు : రోడ్లు భవనాల మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** గాపురం ఎయిర్‌పోర్టు గడువు కంటే ముందే పూర్తి చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల పరిస్థితి దారుణంగా మారడానికి గత ప్రభుత్వ నిరక్ష ్యమ్లే కారణమని బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ నిరక్ష ్యం వల్ల రోడ్ల మరమ్మతులకు ప్రస్తుత ప్రభుత్వంపై అదనంగా రూ.20,000 కోట్ల భారం పడింది. మొత్తం 15,000 కిలో మీటర్ల మేర రహదారులు పూర్తిగా పనికిరానంతగా దెబ్బతిన్నాయి. మొత్తం 30,000 కిలో మీటర్ల రోడ్లు సరైన సంరక్షణ లేక పాడైపోయాయి. అయితే, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ఇప్పటివరకు రూ.3,000 కోట్ల నిధులు వెచ్చించినట్లు ఆయన పేర్కొన్నారు. 22,000 కిలో మీటర్ల గుంతల రోడ్లను రూ.1,061 కోట్ల వ్యయంతో పునరుద్ధరించారు. పీపీపీ మోడల్‌లో 175 రహదారులను 5,130 కిలో మీటర్ల పొడవు వరకు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. జగన్ పాలనలో ఆగిపోయిన పలు ప్రాజెక్టులను తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, అమరావతి రింగ్ రోడ్, ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఇక, మొంథా తుఫాన్ ప్రభావంతో 4,794 కిలో మీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. రూ.2,774 కోట్ల నష్టం సంభవించింది. రహదారుల నిర్మాణ నాణ్యత కోసం డ్యానిష్ ఫైబర్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.15,000 కోట్ల వ్యయంతో మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టుల నిర్మాణం జరుగుతోంది. వీటిని వచ్చే ఏడాదికి పూర్తిచేస్తాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం గడువు ముందుగానే పూర్తి చేస్తామని.. రాష్ట్రంలో కొత్తగా 6 విమానాశ్రయాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది భారీ మలుపు అని బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.



# అరుణాచలేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

**- కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసి గిరి ప్రదక్షిణ చేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**

అరుణాచలేశ్వరుని ఆశీస్సులు మన రాష్ట్ర ప్రజలపై ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ పరిటాల శ్రీరామ్‌లు ఆకాంక్షించారు. గురువారం వారు కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసి తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరుణాచలం క్షేత్రాన్ని సందర్శించి, గిరి ప్రదక్షిణలు చేశారు. గురువారం తెల్లవారుజామున అరుణాచలం చేరుకున్న సునీత, శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గిరి ప్రదక్షణ చేశారు. కాలినడకన గిరి ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో అరుణాచలేశ్వరున్ని, పార్వతీదేవి (అపీత కుచాంబిక) అమ్మవారిని దర్శించుకున్నారు. అరుణాచలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం మొత్తాన్ని సందర్శించారు. అక్కడి ప్రాముఖ్యతను అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ఆరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నామని..

ఇన్ని రోజులకు అరుణచలేశ్వరుడు ఆ అవకాశాన్ని కల్పించారన్నారు. గిరి ప్రదక్షణ చేసిన తర్వాత మనసు ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఆ స్వామివారు, అమ్మవారి ఆశీస్సులు మన రాష్ట్రంపై ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు.

# సైబర్ క్రైమ్ లో 42 లక్షలు నగదు రికవరీ

**ఇంటర్నేషనల్ కార్డ్ డీల్ నెట్వర్క్‌పై పశ్చిమ గోదావరి పోలీసుల దాడి- వివిధ బ్యాంకు ఖాతాల్లో 19 లక్షలు ఫ్రీజ్ - 78 లక్షలు పోగొట్టుకున్న బాధితుని కేసులో పోలీసుల ప్రగతి**

**ప్రభాతవార్తభీమవరం** సైబర్ క్రైమ్ లో డిజిటల్ అరెస్ట్ పేరుతో వాట్సప్ కాల్ లో బెదిరించి భీమవరంలో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ నుండి సుమారు 78 .6లక్షల రూపాయలు చోరీ చేసిన కేసులో ఇంటర్నేషనల్ కార్డు డీల్ నెట్వర్క్ పై పశ్చిమగోదావరి పోలీసులు దాడి చేసి సుమారు 80 సొమ్మును తిరిగి వసూలు చేశారు. గురువారం ఆనంద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి వివరాలు వెల్లడించారు. నవంబర్ 17వ తేదీన భీమవరంలో బాధిత వ్యక్తిని వివిధ కేసుల్లో మిమ్మలను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని అరెస్టు చేయకుండా ఉండాలంటే ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తదితర వివరాలు చెప్పడంతో పాటు డబ్బులు ఇవ్వాలని సైబర్ క్రైమ్ కు చెందిన నేరస్తులు బాధితున్ని బెదిరించి 78.6 లక్షలు అతని ఖాతా ఉన్న బ్యాంకుల నుండి చోరీ చేశారన్నారు అయితే చివరకు తాను మోసపోయానని తెలుసుకున్న బాధితుడు భీమవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. దీనికి సంబంధించి నేరస్తులు దేశంలోని ఇంటర్నల్ నెట్వర్క్ తో కలిసి బాధితుని డబ్బును నియంత్రిత బ్యాంకు ఖాతాలకు రహస్యంగా మళ్ళించడానికి కార్డు డీల్ (స్కామర్ల స్కామ్ )పద్ధతిని ఉపయోగించారన్నారు. భీమవరం టూ టౌన్ సిఐ జి కాళీ చరణ్ బృందం భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం నాగరాజు ఆకివీడు సీఐ వి. జగదీశ్వర్ రావు ఎస్సైలు రెహమాన్, హెచ్ నాగార్జున ఎం. రవివర్మ ఎన్ శ్రీనివాసరావు కేఎం. వంశీ తదితర సిబ్బందితో కలిసి కేసును చేదించి వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని విజయవాడ సమీపంలో మరియు గన్నవరంలో 13మంది ముద్దాయిలను అరెస్టు చేశారన్నారు. ముంబై కు చెందిన రహతే జె నయన్ ను అరెస్టు చేయవలసి ఉందన్నారు అతను పరారీలో ఉన్నాడన్నారు. ఈ మొత్తం ఆపరేషన్లో ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు తమకు మార్గదర్శకం చేశారన్నారు. ఈ సమావేశంలో భీమవరం డిఎస్పి రావూరి గణేష్ జై సూర్య. నర్సాపురం డిఎస్పి డాక్టర్ శ్రీ వేద పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధానిలో 15 బ్యాంకులు, బీమా ప్రధాన కార్యాలయాలకు నేడు శంకుస్థాపన

**కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, సిఎం చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ**

**విజయవాడ, నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని** అమరావతిలో మరో ముందడుగు పడుతోంది. దేశంలోని ప్రముఖ బ్యాంకులు, బీమా సంస్థలు తమ రాష్ట్ర ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. 15 బ్యాంకులు, బీమా సంస్థలు ఈ మేరకు భవనాల నిర్మాణాన్ని చేపడుతున్నాయి. వీటికి శుక్రవారం ఉదయం 11.22 గంటలకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, నాబార్డ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఎల్ఐసి, న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌ఎల్‌ఏసిఎల్) తమ కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తున్నాయి. రూ.1,334 కోట్లతో ఈ కార్యాలయాలు నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆయా బ్యాంకుల, బీమా సంస్థల ప్రతినిధులు, మంత్రులు, రాజధాని రైతులు హాజరుకానున్నారు. బ్యాంకులు, బీమా సంస్థల భవనాల నిర్మాణాల పనులు ప్రారంభోత్సవం కోసం గురువారం రాత్రి విజయవాడ చేరుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి డి.రోనాల్డ్ రోస్ నేతృత్వంలో అధికారులు స్వాగతం పలికారు.

# అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పూల విక్రమ్

**- సిఎం చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షుడు**

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు, రచయిత పూల విక్రమ్ ప్రభుత్వం అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా నియమించింది. ఇటీవల ఆ మేరకు ప్రకటన వెలువడింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని విక్రమ్ సచివాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పలువురు ప్రముఖుల పేర్లు ప్రస్తావనకు వచ్చినప్పటికి, ఆ పదవి విక్రమ్‌ను వరించింది.1980-1990 దశలో రాజకీయంగా సంచలనం సృష్టించిన సూపర్ పొలిట్రిక్స్ సంపాదకునిగా గుర్తింపు పొందిన విక్రమ్ పలు పత్రికల్లో సాహిత్యం,సినిమా పేజీలకు సంపాదకుని వ్యవహరించారు.

ఎన్నికలకు ముందు చంద్రబాబుపై మహాస్వాప్నికుడు పేరిట పుస్తకాన్ని రచించారు.అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన సంకలనంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జీవితంపై పలు పుస్తకాలు సంకలన పరిచారు.గత ప్రభుత్వంలో అధికార భాషా సంఘం అధ్యక్షునిగా వ్యవహరించిన పి.విజయబాబు విక్రమ్ తమ్ముడు.!

# మేనమామే కాలయముడు! నాలుగేళ్ల హార్షవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హత్య!

**కదిరి, నవంబరు 27 ప్రభాతవార్త** తలుపుల మండలం గరిక పల్లి గ్రామానికి చెందిన నాలుగేళ్ల హర్షవర్ధన్ సొంత మేనమామే డబ్బుల కోసం దారుణంగా హత్య చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంలో స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గత నాలుగు రోజుల క్రితం తలుపుల మండలం గరికపల్లికి చెందిన హర్షవర్ధన్(4)ను కదిరి పట్టణం మూర్తి పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ సొంత మేనమామ నాలుగు రోజుల క్రితం మాయమాటలు చెప్పి ఆ పిల్లవాణ్ణి నమ్మించి కిడ్నాప్ చేయడం జరిగిందన్నారు. తన కుమారుడి క్యాన్సర్ చికిత్స కోసం హర్షవర్ధన్ తల్లిదండ్రులైన గంగాధర్, చంద్రకళ దంపతులను డబ్బుల కోసం తీవ్రంగా డిమాండ్ చేశాడన్నారు. ఈ నేపథ్యంలోనే వారు కూడా లక్ష రూపాయలు సదరు ప్రసాదుకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అంతకుడు భారీ స్థాయిలో డబ్బులు డిమాండ్ చేయడంతో వారు తర్జనభర్జంలోనే ఉండాలని అతను బాలుడిని గొంతు నులిమి చంపి వేశారన్నారు. ఎన్ పి కుంట మండలం మర్రి కొమ్మదిన్నె జవకల సమీపంలోని కోదాడలో బాలుని తీసుకువెళ్లి హత్య చేసి నిందితుడు ప్రసాద్ పరారీ అయ్యాడన్నారు. నిందితుడు ప్రసాద్ కొడుకు క్యాన్సర్‌తో బాధపడుతూ ఉండడంతో బాలుడి తల్లిదండ్రులను డబ్బు సహాయం అడిగి వారు భారీ స్థాయిలో డబ్బులు ఇవ్వకపోవడంతోనే నిందితుడు ఇంతటి అఘాయిత్యానికి పాల్పడ్డాడని డబ్బులు కోసమే హత్య చేసినట్లు కుమార్ పేర్కొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

బంధువులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. అల్లారు ముద్దుగా ఉన్న చిన్నారి హార్షవర్ధన్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి. హత్య చేసిన నిందితుడిని విచారిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని ఎస్పి సతీష్

## పౌర సరఫరా గోదాములో సరుకులు మాయం..?

### పర్యవేక్షణ లోపం వలన జరిగిందంటూ ఆరోపణలు

రాజాం, నవంబర్ 27 ప్రభాతవార్త

రాజాం పట్టణంలోని బొబ్బిలి రహదారిలో ఉన్న పౌర సరఫరాల గోదాములో నిల్వ ఉంచిన సరుకులు భారీగా మాయమైనట్లు ప్రచారం జరుగుతుంది. పంచదార బస్తాలు స్టాక్ రికార్డులు ప్రకారం లేవని, అలాగే అంగన్వాడీ కేంద్రాలకు అందవలసిన బియ్యం, నూనె, కందిపప్పు ప్యాకెట్లు మాయం చేసినట్లు సమాచారం. పర్యవేక్షకుడు సరిగా ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రేగిడి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గంగాభవానినీ గోదాం ఇన్‌చార్జ్ డిప్యూటేషన్‌పై నియమించారు. ఆమె బాధ్యతలు తీసుకోవడానికి కూడా సంబంధించిత ఉద్యోగి అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ సరుకులు మాయం విషయంలో ఇంకా తెలియవలసి ఉంది.

## ఎన్నికల ప్రాతినిధ్య నివేదిక ..జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




శ్రీకాకుళం, నవంబరు 27 ప్రభాతవార్త:

ఎన్నికల ప్రాతినిధ్య నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన సమావేశ మందిరంలో ఈఆర్ఓలు, ఎఇఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన రిపోర్టు పరిశీలించారు. ఇచ్ఛాపురం 29.04 శాతం, పలాస 27.17శాతం, టెక్కలి 36.85 శాతం, పాతపట్నం 33.72 శాతం, శ్రీకాకుళం 34.61శాతం, ఆమదాలవలస 41.55 శాతం, ఎచ్చెర్ల 34.47 శాతం, నరసన్నపేట 41.14 శాతం పూర్తయిందని నివేదిక ద్వారా అధికారులు తెలిపారు. అలాగే తేది 06.01.2025 నుండి తేది 27.11.2025 వరకు ఫారం 6, ఫారం 7, ఫారం 8కి సంబంధించిన పూర్తికాని వాటి వివరాలు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఎన్నికల కంట్రోల్ మరియు బూత్ స్థాయి సిబ్బందికి ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియలో భాగమైన ఈఆర్ఓలు, ఎఇఆర్ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

రణస్థలం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రం జే ఆర్ పురం 16వ జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అలాగే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైవే సైట్ ఇంజినీర్ మహేష్ బాబు, ఎస్ఇపిఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ రాధాకృష్ణ, కూటమి నాయకులు పిన్నింటి వెంకట బానోజీ నాయుడు, రౌతు శ్రీనివాసరావు, పిషిణి హరిబాబు, దన్నాన మహేష్, నారాయణశెట్టి శ్రీనివాసరావు, సుంకర రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న కోసం మాట్లాడే అర్హత తెలుగుదేశంకు లేదు

### వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్



ఆమదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం చేస్తున్న 'రైతన్న కోసం' కార్యక్రమం బూటకమని, అది రైతులను మోసం చేసే కార్యక్రమని, తెదేపా ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్రమైన మోసం చేస్తుందని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులు పూర్తిగా అన్యాయానికి గురయ్యారని సంవత్సరానికి రూ.20,000 రైతు భరోసా ఇస్తానని చెప్పి ఈ రెండు సీజన్లకు రూ.40,000 ఇవ్వాల్సింది పోయి రూ.5,000 చేతిలో పెట్టి రైతుని ఎక్కిరించారని, అలానే జగనన్న అధికారంలో ఉండగా రైతుకు ప్రతి ఒక్క ఎకరాకు ఉచితంగా పంట భీమా చేయించి ఏదైనా ప్రకృతి విపత్తు జరిగి పంట నష్టం కలిగితే పంట నష్టం మొత్తాన్ని భీమా రూపంలో వచ్చే ఏర్పాటు చేసే వారని, ఇప్పుడు ఉచిత పంట భీమా పథకాన్ని పూర్తిగా చంద్రబాబు ఎత్తివేసారని రవికుమార్ అన్నారు. మొన్న సీజన్‌లో ఒక్క యూరియా బస్తా కోసం రైతును ఎన్ని ఇబ్బందులు పాలు చేసారో రైతులు ఎప్పటికీ మరిచిపోరని, యూరియా బస్తా కోసం రైతుని పచ్చ కండువా కప్పుకొని, పచ్చ జెండా ఇంటి మీద కట్టమనడం ఎంతటి దారుణమో ప్రజలంతా ఆలోచించాలని, రైతుని అదుకోలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటేనని చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రైతన్న కోసం కార్యక్రమం చేయటం రైతులను మోసం చేయటమేనని, ఇప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్ని అక్రమాలు, వివక్షలు చూపుతారో అని రైతులు భయపడుతున్నారని, చంద్రబాబుకి, తెదేపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దళారులు లేకుండా, సరైన ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి జెడ్పిటిసి సభ్యులు సురవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి శ్రీనివాసరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, ఆమదాలవలస మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పొన్నాడ చిన్నారావు, బద్రి రామారావు, కోవిలాపు చంద్రశేఖర్, అత్తులూరి రవికాంత్, కూన రామకృష్ణ, కృష్ణారావు, హేమంత్, ప్రసాద్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా శ్రీనివాసరావు



సంతబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం బీజేపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీ సూరాడవానిపేట గ్రామానికి చెందిన చీకిటి శ్రీనివాసరావును పార్టీ నియమించింది. కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బీజేపీ పార్టీ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా శ్రీనివాసరావును సోషల్ మీడియా కన్వీనర్‌గా పార్టీ అధిష్ఠానం నియమించింది. తనకి ఈ అవకాశం ఇచ్చిన బీజేపీ పార్టీకి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, జిల్లా యువత నాయకుడు బైపల్లి పరమేశ్వరరావు, మండల అధ్యక్షులు దేవల్లి కామయ్యకి జిల్లా సోషల్ మీడియా కన్వీనరీకి బాబ్ తాతారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. పార్టీకి తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఐటిడిఎలో అక్రమ బదిలీలపై విచారణ




సీతంపేట, నవంబర్ 27 ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అక్రమ బదిలీలు ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌పై పెద్ద ఎత్తున ఆరోపణలు జరిగాయని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి దళిత సంఘాల జెఎసి అధ్యక్షులో గతంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా రాష్ట్ర ట్రైబల్ ఎండి మణికుమార్‌ను విచారణ అధికారిగా నియమించారు. ఈయన గురువారం సీతంపేట ఐటిడిఏలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను విచారణ నిర్వహించారు. నిబంధనలను మేరకు బదిలీలు డిప్యూటేషన్లు చేశారా లేక అక్రమాలకు పాల్పడి డిప్యూటేషన్ చేశారా అనేదానిపై రికార్డులను పరిశీలించారు. పరిశీలించిన రికార్డులు వారి నుండి వాంగ్మూలం తీసుకొని వీటి నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటీడీఏ ఏపీవో జి.చిన్న బాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్న దొర, పూర్వపు డిడి కార్యాలయ సూపరింటెండెంట్ కె.దేశ్ విచారణకు హాజరయ్యారు. అవినీతి ఆక్రమాలపై వచ్చిన ఫిర్యాదుదారులను విచారణ చేయడం జరుగుతుందని మణికుమార్ తెలిపారు. ఈ విచారణ పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు.

## ఆన్ జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను పరిశీలించిన డివిఈఓ

వీరఘట్టం, నవంబరు 26 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆన్ జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా డీఈఈఓ. వై.నాగేశ్వరరావు బుధవారం పరిశీలించారు. కళాశాలలో వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏ విధంగా జరుగుతుంది దీనివల్ల విద్యార్థుల నైపుణ్యం ఎలా ఉంది అనే ఆయన అడిగితెలుసుకున్నారు. అలాగే వారి పరిశీలన చేశారు. ఈ శిక్షణ వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని, భవిష్యత్తులో వారి భవిష్యత్తుకు పునాదినిస్తుందని ఆయన అన్నారు. దీనిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డిఆర్‌ఎస్‌వి ప్రసాద్ కూడా ఉన్నారు.

## వెంకటేశ్వర సమాఖ్య నూతన కార్యవర్గం



ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

పట్టణ మెప్మా పరిధిలో వెంకటేశ్వర మహిళ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా వసంతదేవి, ఉపాధ్యక్షురాలుగా లండ జ్యోత్స్న, సెక్రటరీగా బొట్టిలిపలి పుష్ప, జాయింట్ సెక్రటరీగా సరితారాణి మహార్ల, కోశాధికారిగా గంటా లతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వార్డు ఇన్‌చార్జ్ నందిగాం కోటి, సీఓ సంతోష్, ఆర్.పి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాంపురం గ్రామంలో సింధుపోలమ్మ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప, భవాని స్వాముల ఆధ్వర్యంలో సన్నిధానం నిర్మాణానికి శంకుస్థాపన వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో రత్నాకర్ గురుస్వామి, రజినీకుమార్ దొర్ల గురుస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

## బీజేపీలో చేరిన బెల్లుపడ గ్రామస్తులు



ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీలో మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామానికి చెందిన కొంత మంది ఆ పార్టీలో చేరారు. స్థానిక నియోజకవర్గ రైతుకులం అధ్యక్షులు జన్నెల సూర్యవరప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరిపరం తేజేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలరావుల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. తిప్పన కూర్మారెడ్డి, బర్ల ప్రసాద్‌రెడ్డి, దుర్గాశి వీరాస్వామి, దర్గాశి బాలరాజు, సిల్లా మేఘనాధం, అన పాన చంద్రయ్య, తిప్పన యాదవరెడ్డిలు పార్టీలో చేరారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బెల్లుపడ రైతాంగానికి అన్యాయం జరుగు తుందని, ఈదుపురం వరదగట్టు నిర్మాణం విషయంలో నిర్లక్ష్యానికి బదులుగా పార్టీలో చేరినట్లు చెప్పారు.

## కర్తలి గ్రామంలో వైద్య శిబిరం



కంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో ఎం.ఎస్.పల్లి పీహెచ్ వైద్యుల ఆధ్వర్యంలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య నారాయణ రెడ్డి సమక్షంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మెడికల్ సిబ్బంది, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతన్న శ్రేయస్సు కోసమే రైతన్న మీ కోసం



కోటబొమ్మాళి, నవంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోగల బడ్డిపేట గ్రామంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. రైతులకు అన్ని విధాల మేలు చేసేందుకే కూటమి ప్రభుత్వం పథకం తీసుకు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



పాతపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త

పాతపట్నం మండలం రొమదల, రొంపివలస పంచాయతీలలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గురువారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పూనా సంతోష్ కోరారు. మున్సిపాలిటీ పరిధి 7, 8 వార్డులు ఉప్పలవీధిలో అక్షరాంధ్ర ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా మేనేజర్ భాస్కర రావు, సీఓ సంతోష్, ఆర్పిలు పద్మావతి, నీలవేణి, ఉష సొడాయి, 7వ వార్డు ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## రైతు సేవలో మన మంచి ప్రభుత్వం ఎమ్మెల్యే



జలుమూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని కూర్మనాధపురం గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతుల సమస్యలను ప్రధానంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలం అన్నదాతకు అండగా మన మంచి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం అని అన్నారు. తమ ప్రభుత్వం రైతు రాజ్య స్థాపన కోసము కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రైతుని రారాజుగా చేయడానికి ప్రభుత్వం 5 ప్రధాన విధానాలతో ముందుకు సాగుతుంది. రైతులు మున్ముందు డిమాండ్ ఆధారిత పంటలను పండించడం వలన లాభం చేకూరుతుంది అన్నారు. రైతు సేవలో మన మంచి ప్రభుత్వమని కొనియాడారు. ముందుగా ఏడి మధుబాబు, ఏవో రవికుమార్ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు అధికంగా వసూలు చేస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రమణమూర్తి సభా ముఖంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు కింజరాపు సత్యనారాయణ, సిమ్మ చంద్రశేఖరరావు, టిడిపి నాయకులు బగ్గు గోవిందరావు, బోడాల బాలకృష్ణ కుమార్, గుండ రామకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి మొయ్యి గోవిందరావు, ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు, ఉద్యానవన శాఖ అధికారి సునీత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటిలో కారం కొట్టి బంగారు పుస్తెలతాడు చోరీ

వీరఘట్టం, నవంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలో ఇటీవల జరిగిన రెండు దొంగతనాలను ప్రజలు మరువక ముందే బుధవారం తాజాగా మరో దొంగతనం జరిగిన సంఘటన ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తుంది. మండలంలోని పివిఆర్ పురం (పాలమెట్ట) గ్రామానికి చెందిన రాగోలు అన్నపూర్ణమ్మ కంటిలో కారం కొట్టి రెండు తులాల బంగారం పుస్తెలతాడును గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకుపోయాడు. ఈమె కుటుంబ సభ్యులు పివిఆర్ పురం గ్రామానికి సమీపంలో పొలం పని చేస్తుండగా వారికి భోజనాల క్యారేజ్‌ను పట్టుకొని వారికి ఇచ్చి, తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఫోన్లో మాట్లాడుతున్నట్లు నటిస్తూ ఆమె ముందు నడుచుకుంటూ వెళ్ళాడు. మరల వెనువెంటనే ఆ వ్యక్తి ఆమెకు ఎదురుగా వెళ్లి కంటిలో కారం కొట్టి మెడలో ఉన్న రెండు తులాల బంగారం పుస్తెలతాడును తెంపుకుపోయాడు. దీంతో ఆమె గట్టిగా అరవడంతో ఆమె నోట్లో కూడా కారం కొట్టి పారిపోయాడు ఎవరూ లేని సమయంలో ఈ సంఘటన జరగడంతో ఆ వ్యక్తిని అప్పుడు పట్టుకోలేకపోయారు. ఇంతలో కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియడంతో వారు వచ్చి అపస్మారకంగా ఉన్న ఆమెకు సపర్యలు చేసి ఇంటికి తీసుకు వెళ్లి జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయంపై పోలీసులకు సమాచారాన్ని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటువంటి దొంగతనాలు వరుసగా జరుగుతుండడంతో ప్రజలు భయపడుతున్నా రు. ఏది ఏదేమైనా దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా రైతన్న మీకోసం అవగాహన కార్యక్రమం



కొత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త :

కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో గురువారం కొత్తూరు పంచాయతీ టీడీపీ నాయకుల అధ్యక్షతన జరిగిన రైతన్న మీకోసం అవగాహన కార్యక్రమంలో రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు ప్రభుత్వ పథకాలను కూటమి నాయకులు గ్రామంలోని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల కృష్ణవేణి, మాజీ ఏఎంసీ చైర్మన్ గోగుల వరప్రసాద్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్.జనార్దన్ రావు, సిహెచ్ రాము, టీడీపీ యువ నాయకులు పప్పల కేశవ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, సాగునీటి యాజమాన్యం, 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాల పంపిణీ, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం, వ్యవసాయ యంత్రాలపై రాయితీలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు, పాడి రైతులకు ప్రోత్సాహాలు, విద్యుత్ రాయితీలు, రైతు బజార్ల సద్వినియోగం వంటి విషయాలను అధికారులు వివరిస్తూ రైతులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ రైతులే దేశానికి బలమని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకుంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కొత్తూరు గ్రామ పంచాయతీ రైతులు హాజరయ్యారు.

## పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే 'కూన'

ఆమదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త



పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలో ప్రధాన రహదారిపై ఉదయం బైకుపై ప్రయాణించారు. రోడ్లుపై చెత్త వేయడంపై షాపు యజమానులను, ఇంటి యజమానులను పిలిచి మాట్లాడారు. చెత్త వేసేటప్పుడు చెత్త డబ్బాలోనే వేయాలని ప్రజలకు సూచించారు. చెత్త ఎక్కడబడితే అక్కడ వేస్తే పారిశుధ్యం పరమ అధ్వాన్యముగా తయారవుతుందని ప్రజలను పిలిచి వివరించారు. రోడ్లకు విరువైపులా తోపుడు బండ్లు, కూరగాయల షాపులు పెట్టడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని వాటిని తొలగించాలని కమిషనర్ టి.రవికి ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కూరగాయల షాపులు, కొబ్బరి బొండాల షాపులు రోడ్డు మీద పెట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తెచ్చారు. ఆ ఆవరణలో ఎటువంటి తాత్కాలిక కూరగాయల, కొబ్బరి బోండల షాపులు ఉండరాదని వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం పూట శానిటేషన్ పరమ అధ్వాన్నంగా ఉందని మున్సిపాలిటీలో ఉన్న సచివాలయ సిబ్బంది సరిగ్గా పనిచేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కొనసాగితే సచివాలయం సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే రవికుమార్ బైకుపై ప్రయాణించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ బైకుపై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడంతో పట్టణంలో ఉన్న ప్రజలు చాలా సంతోషించారు. ఎమ్మెల్యే ఇలా ప్రయాణించడం వల్ల తమ సమస్యలు చెప్పుకోవడం జరుగుతుందని, ఇలా చెప్పుకోవడం వల్ల సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతోందని ప్రజలు చెప్పుకుంటున్నారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీ శివానంద కుటీర్ అభివృద్ధికి రూ.50వేలు విరాళం



పాతపట్నం, నవంబర్ 27 ప్రభాతవార్త:

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కె.గోపాలపురం గ్రామంలోని శ్రీ శివానంద కుటీర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమద్భగవద్గీత -జ్ఞానయజ్ఞం ప్రవచన కార్యక్రమంలో గురువారం స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ శివానంద కుటీర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు యాభై వేల రూపాయిలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవద్గీత మనిషిని ధర్మబద్ధమైన జీవితానికి నడిపించేందుకు శాశ్వత మార్గదర్శకమని, యువతలో ఆధ్యాత్మికత పెంపొందితే సమాజం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతుందని, గ్రామాల్లో ఇలాంటి జ్ఞానయజ్ఞాలు నిర్వహించడం గ్రామానికి మంచిదన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గ్రిక్స్ ఆటల పోటీలు

హిరమండలం, నవంబర్ 27 ప్రభాతవార్త

సన్ స్కూల్ హిరమడలంలో జరిగిన కబడ్డీ సీనియర్ విభాగంలో ప్రభత్వ బాలుర ఉన్నత పాఠశాల హిరమండలం ఫస్ట్, సన్ స్కూల్ సెకండ్, అలానే జూనియర్ విభాగంలో గవర్నమెంట్ హైస్కూల్ హిరమండలం ఫస్టు, సెకండ్ సన్ స్కూల్, కోకో సీనియర్ విభాగంలో జడ్పీ హైస్కూల్ గులుమూరు ఫస్ట్, సెకండ్ జడ్పీహెచ్ఎస్ అవిలింగి, అలాగే జూనియర్ విభాగంలో కోకో గులుమురు హై స్కూల్ ఫస్ట్, సెకండ్ జడ్.పి.హెచ్.ఎస్ అవలింగి, వాలీబాల్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ అవిలింగి ఫస్టు, సెకండ్ గులుమూరు, వాలీబాల్ జూనియర్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ తంప ఫస్ట్, సెకండ్ జడ్పీహెచ్ఎస్ అవిలింగి, షటిల్ సీనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ తంప సెకండ్, సన్ స్కూల్ సెటిల్ జూనియర్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ భగీరథపురం ఫస్ట్, గవర్నమెంట్ హై స్కూల్, హిరమండలం రెండవ స్థానంలో నిలిచింది.

## శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్‌లో టాలెంట్ టెస్ట్

జలుమూరు, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్‌లో గురువారం నిర్వహించబడిన టాలెంట్ టెస్ట్‌లో 123 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు తెలిపారు. ఈ టెస్ట్ గీతా జయంతిని పురస్కరించుకొని నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు మండలా ల్లో 123 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతిని ఎన్.హర్ష, జడ్పిహెచ్ఎస్ ఎల్ ఎన్ పేట, ద్వితీయ బహుమతిని పిటి రాహుల్, జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, తృతీయ బహుమతిని సి.హెచ్ యశ్వంత్, ప్రోత్సాహక బహుమతిని పి.తేజేశ్వరి జడ్.పి.హెచ్.ఎస్ శ్రీముఖలింగం విజయం సాధించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు టాలెంట్ టెస్టులో అత్యధిక మార్కులు వచ్చిన వారికి బహుమతి ప్రధానం చేశారు. గీత సత్సంగ సభ్యులు రవిశంకర్ శ్రీనివాసరావు, దేవా, తేజేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు, సిబ్బంది మండల విద్యాశాఖ అధికారులకు దుశ్శాలువలతో సన్మానించారు. అదేవిధంగా గీత సత్సంగ సభ్యులు, ప్రధానోపాధ్యాయులను, దాస్ మాస్టారును మండల విద్యాశాఖ అధికారులు సన్మానించారు.

## సీనియర్ జర్నలిస్టు కుమారుని వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, నవంబరు 27 ప్రభాతవార్త:

కొత్తూరు మండలం బమ్మిడి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గూన భాస్కరరావు కుమారుడు చి.రవితేజ వివాహ వేడుక గూనబద్రలోని శ్రీ లక్ష్మీరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. రెడ్డి శాంతి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టు భాస్కరరావు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. మండల వైస్సార్సీపీ నాయకులు చింతాడ సూర్యనారాయణ, మఠం పూర్ణ, స్థానిక ప్రముఖులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు చిరుధాన్యాలపై అవగాహన

కొత్తూరు, నవంబరు 27 ప్రభాతవార్త :



వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులను చైతన్యపరచడం, వారికి ప్రత్యామ్నాయ పంటల గురించి అవగాహన కల్పించడంలో భాగంగా, కొత్తూరు మండలం, గొట్టిపల్లి పంచాయతీ పరిధిలోని భూతలుగూడ గ్రామంలో వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం చిరుధాన్యాలపై రైతులకు అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు భూతలుగూడ, కొత్తపల్లి గ్రామాల నుంచి మొత్తం 32 మంది రైతులు హాజరయ్యారు. సీతంపేట ఏఆర్ఎస్ సైంటిస్టు వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొని, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా మినుములు, పెసలు, రాగులు, నువ్వులు వంటి పంటలకు సంబంధించిన నూతన రకం విత్తనాలు, పంట దిగుబడులు పెంచే పద్ధతులు, విత్తనాల మేనేజ్‌మెంట్ గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగే చిరుధాన్యాలు రైతులకు ఉత్తమ ప్రత్యామ్నాయం అవుతాయని ఆయన పేర్కొన్నారు. గొట్టిపల్లి సచివాలయం విఏఏ దివాకర్ మాట్లాడుతూ, జీడి మరియు పసుపు పంటల యాజమాన్య పద్ధతులు, వాటి సాగులో మెళకువలు తెలియజేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీలు, రైతులకు లభ్యమయ్యే పథకాలు గురించి స్పష్టంగా వివరించారు. పంటల ఆరోగ్యం, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించే మార్గాలను ఆయన వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన పద్ధతులపై అవగాహన పెరిగిందని, ఇలాంటి సదస్సులు తరచూ నిర్వహిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వెలుగు అసోసియేషన్ కార్యకర్తలు పాలక నాగేశ్వరరావు, ఆర్. కార్తీక్, సవర నారాయణ, రామకృష్ణ, జగ్గయ్య, శంకర్, మహేష్ చురుకుగా పాల్గొని రైతులకు సహకరించారు.

## చట్టసభల చర్చల్లో పాల్గొని తిరిగి వచ్చిన ఆరాధ్య పాణిగ్రాహి, సంక రమేష్‌లకు సన్మానం



కంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ 2025కు ఇచ్ఛాపురం నియోజకవర్గం నుండి ఎంపికై చట్టసభల చర్చల్లో పాల్గొని తిరిగి వచ్చిన ఆరాధ్య పాణిగ్రాహి, గైడ్ టీచర్ సంక రమేష్‌లను ఏపీ మోడల్ స్కూల్ ఎంఎస్ పల్లిలో సన్మానించి ప్రశంసించారు. ఆరాధ్య పాణిగ్రాహిను మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ తెహరా సుల్తానా అభినందించటం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం. తమకు అందుబాటులోని అవకాశాలను అందిపుచ్చుకొని తమ తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పెద్దలు స్ఫూర్తిని నింపి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి సాంఘిక శాస్త్ర ప్రాజెక్ట్స్‌ని అభినందించడం జరిగింది. వీరితో పాటుగా వృత్తివిద్య విభాగంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో మొదటి స్థానం సాధించినటువంటి నలుగురు విద్యార్థులను మరియు రాష్ట్రస్థాయి కళ ఉత్సవ్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న ఏపూరి జానకిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కంచిలి మండలం ఎంఈఓ శివరాం ప్రసాద్, చిట్టి బాబు, భాస్కర్ పాడి, ఎస్ఎంసి చైర్మన్ నల్లాన కృష్ణారావు, ప్రిన్సిపల్ ఎన్.శివప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దశ్రీరాంపురం జెడ్పీహెచ్ఎస్‌లో మండలస్థాయి గ్రిక్స్ పోటీలు

కంచిలి, నవంబర్ 27 ప్రభాతవార్త:



మండలంలోని పెద్దశ్రీరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అధ్యక్షతన మండలస్థాయి గ్రిక్స్ పోటీలు గరువారం నిర్వహించారు. ఈ పోటీల్లో 12 పాఠశాలల విద్యార్థులు, పీడీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షులు మాదిన రామారావు చేతల మీదుగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 శివరాం ప్రసాద్, ఎంఈఓ2 చిట్టిబాబు, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావ, అడ్వకేట్ సారధి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గరివిడి పునర్నిర్మాణంలో రీ యూనియన్ సంస్థ భాగస్వామ్యం కావాలి

### రీ యూనియన్ సంస్థ కార్యాలయ ప్రారంభ సభలో జీ ఏ ఎన్ రాజు

గరివిడి నవంబర్,27 ప్రభాత వార్త



రీ యూనియన్ ఆఫ్ గరివిడి సంస్థ గరివిడి పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని శ్రీరాం నగర్ ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ జి.అప్పల నరసింహ రాజు కోరారు. గరివిడి జె టైప్ క్వార్టర్స్‌లో రీ యూనియన్ ఆఫ్ గరివిడి సంస్థ నూతన కార్యాలయాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గరివిడి అభివృద్ధి కి బాటలు వేసేందుకు ఏర్పడిన రీ యూనియన్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బలివాడ రమేష్,ఇతర ప్రతినిధులు ముదునూరు జగన్నాధరాజు, కంబాల శివ,గర్భాపు రఘు, జి.హరిగంగాధర్ రావు, సాగి భాస్కర రాజు తదితరులు అంకిత భావంతో సంస్థను నడిపిస్తారని ఆయన అభిలషించారు. శాస్త్రోక్తంగా పూజ నిర్వహించి కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో టి.వి.రమణ,బొడ్డేపల్లి ప్రసన్న కుమార్,బొంపల్లి వెంకట రావు, సూరప్పడు, జ్యోతి రాజు,వర్మ,బసవ చంద్రశేఖర్, ఏవి రావు, విసినిగిరి ఈశ్వర రావు,పలువురు కళాకారులు, రాజకీయ ప్రముఖులు, పురజనులు పెక్కు సంఖ్యలో పాల్గొన్నారు.

## వెదుళ్ళవలసలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గరివిడి నవంబర్,27 ప్రభాత వార్త



మండలంలోని వెదుళ్ళవలసలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెదుళ్ళవలస మాజీ సర్పంచ్ మన్నెపురి సూర్య నారాయణ స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు ఆదేశాలు మేరకు కేంద్రాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, నెమ్మది రామారావు, సాగి రంగరాజు,తదితరులు పాల్గొన్నారు. కాగా రైతులకు కూటమి సర్కారు అండగా ఉంటుందని, గతేడాది కంటే అధికంగా మద్దతు ధర ప్రభుత్వం కల్పించిందని సూర్యనారాయణ పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## విలువలతో కూడిన విద్యనభ్యసించి ఉన్నతంగా ఎదగాలి : డీఎస్పీ సూరాడ రాఘవులు

గరివిడి నవంబర్,27 ప్రభాతవార్త



విద్యార్థులు విలువలుతో కూడిన విద్య నభ్యసించి ఉన్నతంగా ఎదగాలని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు అన్నారు. మండలంలోని శివరాం ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఫోక్స్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమం పోలీసు శాఖ నిర్వహించింది.కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ మాట్లాడారు. బాలల హక్కులు పై ఆయన అవగాహన కల్పించారు. విద్య పై పలు సూచనలు చేశారు. డ్రైవింగ్ నిబంధనలు తెలిపారు. కార్యక్రమంలో చీపురుపల్లి సి ఐ శంకర రావు, గరివిడి ఎస్.ఐ. బి.లోకేశ్వర రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి రమణ,ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, కుమిలి శ్రీను,గవిడి దాలినాయుడుతదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాను..సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు..

శృంగవరపుకోట,నవంబర్27,ప్రభాతవార్త



కోపరేటీవ్ సొసైటీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో తనవంతు కృషి చేస్తానని ఎస్.కోట కోపరేటీవ్ సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు తెలిపారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎస్.కోట సొసైటీ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ జీఎస్ నాయుడు పాల్గొని ముందుగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి నాతో పాటు సొసైటీలో ఉన్న రైతులందరూ సహకరించాలని అప్పుడే అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్లాసులు,బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ నరసింగరావు,డీసీసీబీ మేనేజర్లు సోమశేఖర్,ఎర్నిబాబు, అసిస్టెంట్ కోపరేటీవ్ రిజిస్టర్ ఉమా మహేష్, ఎస్.కోట మండల పార్టీ కార్యదర్శి జగదీష్,ఐదు మండలాల సీఈఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, నవంబర్ 27, ప్రభాతవార్త



మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కరోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లి మర్లలో గురువారం జరిగిన పోలీసుల అభ్యుదయ ర్యాలీకి బంరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జండా ఊపి అభ్యుదయ ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ జీవితంలో కీలకమని, ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసు కోవాలని అన్నారు. సిఐ రామకృష్ణ తోపాటు, టిడిపి సీనియర్ నాయకులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, అట్టి శ్రీనివాసరావు, రెడ్డి వేణు, బైరెడ్డి కృష్ణ చక్రపు జనసేన పార్టీ నాయకులు కరుమజ్జి గోవిందరావు, అంబల్ల అప్పలనాయుడు, ఎం. ఎం. నాయుడు, మిమ్స్ వైద్య కళాశాల ఏవో గణేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. రేఖ, నిసీహెచ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సత్యనారాయణ, ఎస్. పి. ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై. ఎస్. నాయుడు, అధ్యాపకులు, పోలీసులు పాల్గొన్నారు.

## బిక్షాటన మహిళను ఆదుకున్న రెడ్ క్రాస్ సొసైటీ..

శృంగవరపుకోట,నవంబర్27,ప్రభాతవార్త...



మండలంలోని బొడ్డవరలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బిక్షాటన చేస్తున్న ఒక మహిళను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆదుకున్నారు.కొద్ది రోజుల క్రితం బిక్షాటన చేస్తున్న మహిళ రోడ్డు ప్రమాదానికి గురై తన ఎడమ కాలుకు బలమైన గాయాలయ్యాయి.అప్పుడు గ్రామ కార్యదర్శి బంగారు నాయుడు గ్రామ పెద్దలు కలిసి మానవతదృక్పథంతో ఆమెను ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. అయితే ఈవిషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ సొసైటీకు సమాచారం అందడంతో సొసైటీ చైర్మన్ బాల నరేష్ ఆదేశాలు మేర కు సొసైటీ సిబ్బంది గురువారం బొడ్డవర చేరుకుని ఆమెను ఉమ్మడి విశాఖ జిల్లా పెందుర్తిలో ఐయోలా ఓల్డ్ ఏజ్ హోంకు తరలించారు. గ్రామానికి చెందిన భార్గవ్,గణేష్,నాయుడు,రమేష్, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలతో మరింత జ్ఞాపకశక్తి.. తాసిల్దార్ డి ధర్మరాజు..

చీపురుపల్లి నవంబర్ 27 ప్రభాత వార్త.



పాఠశాల స్థాయి నుండి చదరంగం పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులలో మంచి అలవాట్లు చోటుచేసుకుంటాయని చీపురు పల్లి తాసిల్దార్ డి ధర్మరాజు అన్నారు.చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో నియోజకవర్గస్థాయి చదరంగ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురు వారం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మరాజు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి చదరంగం నేర్చుకోవాలని, దీని ద్వారా విద్యార్థులలో జ్ఞాపక శక్తితో పాటు ఆలోచన విధానం, గెలుపు ఓటమి ల అంగీకారం వంటి మంచి లక్షణాలు అలవాటవుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంఈఓ దామోదర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం స్థాయిలో మొదటిసారిగా ఇంత మంచి టోర్నమెంట్ నిర్వహించి నందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ ఏ డి ఎస్ ఎస్ వి.ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రశంస పత్రాలను తాసిల్దార్ డి ధర్మరాజు, ఎస్సై ఎల్ దామోదర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , వివిధ పాఠశాలల పి ఈ టి లు,తల్లిదండ్రులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగుంపాం శ్మశాన వాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ

నెల్లిమర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని కొండగుంపాం గ్రామ శ్మశాన వాటికలో కూటమి పార్టీల నాయకులు గురువారం శివుని విగ్రహం ఆవిష్కరించారు. కలిశెట్టి గోవిందరావు కుటుంబ సభ్యులు తన కుమారుడు కలిశెట్టి హరినాథ్ స్మారకార్థం ఏర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు ఆవిష్కరించారు. మనతో ఉన్నవారి భరోసా ఇవ్వడానికి శివుడు శ్మశానాలలో సంచరిస్తాడని చెప్పారు. కూటమి నాయకులు పతివాడ అప్పారావు (అప్పు), పతివాడ శంకర రావు, పతివాడ బుజ్జి, యడ్ల పైడన్న, పతివాడ వెంకటరావు, నడిపేన రామారావు, నడిపేన సన్యాసిరావు, పతివాడ సుబ్రహ్మణ్యం, కలిశెట్టి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..

గరుగుబిల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:



పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, నందివానివలస గ్రామంలో గురువారం నాడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణ స్వామి నాయుడు ఆధ్వర్యంలో "రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమం మరియు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండు విడతల ప్రయోజనాలను గురించి వివరించి, రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ అంబటి రాంబాబు, నాయకులు మరడాన తవిటినాయుడు, మధ్యాల పురుషోత్తం నాయుడు, సత్యనారాయణ, శంకర్రావు జిల్లా అధికారులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కలుపు నివారణపై రైతులకు అవగాహన

మక్కువ నవంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని సాంతేశ్వరం ఆలయ సమీపంలో గురువారం మొక్క జొన్నలో కలుపు నివారిణ అనే అవగాహన సదస్సు ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్, విజయ దుర్గ ట్రేడర్స్ సంయుక్తంగా నిర్వహిం చారు. ఐఐఎల్ మార్కెట్ మేనేజర్ ఏ.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్క జొన్న పంటలో మెలుకువలు అలానే కలుపు నివారణకు ట్రాక్టర్ బ్రాండ్ వారి కొత్త మందు నూతన విధానంతో టోరీ సూపర్ మందును వాడాలని రైతులు సుచించారు. ఎస్ పి ఎఫ్ టెక్నాలజీ మార్కెట్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరగా కలుపు నివారణ జరగడమే కాకుండా పంటకు రక్షణ కలిగిస్తుందన్నారు. మొక్కజొన్నలో అధిక దిగు బడులు సాధించాలంటే కలుపురు నివారించాలని అన్నారు. నార్త్ కోస్టల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ అప్పలరాజు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ గోపి రాజు, ఎండి ఇ పాల్గొన్నారు.మండలంలో సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి : వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరంజీవి

నెల్లిమర్ల, నవంబర్ 27, ప్రభాత వార్త



స్వయం సంఘాల మహిళలు తాము తీసుకున్న రుణాలతో సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని వెలుగు డి.ఆర్.డి.ఏ సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి అన్నారు. నెల్లిమర్ల లో ఆదర్శవంతమైన మండల సమాఖ్యలకు సంబంధించి వార్షిక కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి శిక్షణ రెండవ రోజు కొత్తపేట గ్రామ సంఘంలో నిర్వహించారు. డిపిఎంతో పాటు ఏపీఎం పద్మ, సురేష్,అరుణ కుమారి,సింహాచలం, భవాని, అప్పలనాయుడు, కుమార్,భాగ్యలక్ష్మి, సీసీలు విఓఏలు పాల్గొన్నారు.



## ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

పార్వతీపురం, నవంబర్27, ప్రభాతవార్త:

ప్రతి మహిళా పారిశ్రామిక వేత్తగా తయారు కావాలని సుస్థిరమైన జీవనోపాధి ఎంచుకోవాలని పిడి ఎం సుధారాణి అన్నారు. గురువారం జిల్లాస్థాయి మహిళా సమాఖ్య సభ్యులకు రెండో రోజు శిక్షణలో భాగంగా మండలంలోని గోపాలపురం గ్రామంలో వార్షిక ప్రణాళిక తయారీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక మార్పు అంశాలు ఆరోగ్యము, విద్య, వ్యవసాయము, సాంఘిక భద్రత, జీవనోపాధి, నైపుణ్యాలు పెంపుదల, ఆస్తుల కల్పన గురించి అవసరం గురించి వివరించారు. వీటిలో శిక్షణ పొంది స్త్రీలు సమాజంలో మనోధైర్యంతో నిలబడాలని అన్నారు. స్త్రీ శక్తి ఎదగడానికి కావలసిన రుణాలు అందించడమే భాగంగా ఈ రూపు కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, డిపిఎమ్స్ ప్రత్యేక అతిధులుగా, వివోఏలు, మహిళా సంఘ సభ్యులు సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సస్యరక్షణపై అవగాహన

మెరకముడిదాం,నవంబర్27, ప్రభాతవార్త:



మండలంలో సోమలింగా పురం యూనిట్ పరిధి గ్రామాలైన కొర్లాం, మెరకముడిదాంలో డీపీఎం ఆనంద రావు ఆధ్వర్యంలో మామిడి రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. డిపిఎం ఆనందరావు మాట్లాడుతూ మామిడి తోటలకు యూరియా పొటాషియం బాస్వరం వాడకూడదని, మామిడి దిగుబడి కోసం కల్తర్ వేయకూడదని అన్నారు. మామిడి తోటలకు పలు పత్ర ద్రావణం, పుల్లట మజ్జిగ కొట్టాలని రైతులకు తెలిపారు. ఎన్ ఎఫ్ ఏ శంకర్,యూనిట్ ఇంచార్జ్ కళావతి ఐ సి ఆర్ పి పరమేష్ సాయి రమేష్ వెంకటేష్ నర్సమ్మూర్తి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన

మెరకముడిదాం,నవంబర్27, ప్రభాతవార్త:

మండలంలో బుధ రాయవలస ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎస్సై జె. లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ పై, సైబర్ నేరాల నియంత్రణపై, డ్రగ్స్ మరియు మొత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి ఇప్పటి నుంచి సత్ప్రవర్తనతో మెలిగి మంచి మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఐటీడీఏ పార్కు పునః ప్రారంభం

### కొత్తదనంతో తోటపల్లి ఐటీడీఏ పార్కు -బోట్ రైడింగ్, ఫోటో, వీడియో షూట్ల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు -పర్యాటకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి -ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

గరుగుబిల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త



ఐటీడీఏ ఆధ్వర్యంలో పునరుద్ధరించబడిన తోటపల్లి పార్కు గురువారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే లక్ష్యంతో ఈ పార్కును కొత్తదనం ఉట్టి పడేలా, అన్ని హంగులతో దీన్ని పునరుద్ధరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి , జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలసి పార్కును లాంఛనంగా ప్రారంభించారు. ఐటీడీఏ కృషిని అభినందించారు. పార్కు పునరుద్ధరణ పనులను ఎప్పటికప్పుడు జేసీ పర్యవేక్షించి, స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులతో పాటు, జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, పార్కు విశేషాలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన బోట్ రైడింగ్ సదుపాయాన్ని ఈ రోజు నుంచి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ నూతన పార్కు స్థానిక ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు, ఉల్లాసంగా గడిపేందుకు ఒక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఎప్పుడూ రైతులే నష్టపోతున్నారు..జిందాల్ నిర్వాసితులు ఆవేదన..

శృంగవరపుకోట,నవంబర్27,ప్రభాతవార్త



పరిశ్రమల పేరిట భూములు తీసుకుని కొంతమంది పెత్తం దారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని వేలాది కోట్లు సంపాదించుకుని దర్జాగా ఉంటున్నారని అయితే భూములు ఇచ్చిన రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తుందని జిందాల్ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బొడ్డవరలో జిందాల్‌పై పోరాటం నిర్వహిస్తున్న నిరసనల కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని భూము లు తీసుకుని జిందాల్ సంస్థ ఘరానా మోసం చేసిందని ఆరోపించారు. మాసమస్యలు పరిష్కారించేవరకు జిందాల్ పై పోరాటం సాగిస్తామని రైతులు తెలిపారు.

## సైబర్ మోసాలు జాగ్రత్త

కురుపాం,నవంబరు27ప్రభాతవార్త:



సైబర్ మోసాలు లో ఖాతాదారులు మోసపోకుండా, ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమం కురుపాం భారతీయ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది .గురువారం కురుపాంలో మ్యాజిక్ షో, జానపద గీతాలు కూడిన కళాజాత ప్రదర్శన నిర్వహించారు. జనరల్ ఇన్సూరెన్స్ రోజుకు ఆరు రూపాయల సంవత్సరానికి 2000 ఇన్సూరెన్స్ చేస్తే ప్రమాద భీమా 40 లక్షలు భీమా వర్తిస్తుందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా 436 రూపాయలు ప్రధానమంత్రి సురక్ష బీమా 20 రూపాయలు హాటల పింఛన,రైతులు క్రాప్ లోను, హౌసింగ్ లోన్, పిల్లల చదువులకు, ఎడ్యుకేషన్లో, డ్వాక్రా సంఘాల లోను, బ్యాంకు వివరాలను తెలియజేసారు.



## హెల్త్ అసిస్టెంట్ మోహన్ రావు రోడ్డు ప్రమాదంలో మృతి.

పాచిపెంట, నవంబరు27ప్రభాతవార్త:

విధి నిర్వహణ ముగించుకొని ద్విచక్ర వాహనంతో సాయంత్రం ఇంటికి వస్తుండగా పాంచాలి పామాయిల్ తోట సమీపంలో 6 గంటల సమయంలో సైడ్ బెట్టికాలులో పడి జిఎనుపేట పి హెచ్ సి హెల్త్ అసిస్టెంట్ ఎస్ మోహన్ రావు మృతి చెందినట్లు భార్య శశి కుమారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వివరాలు ప్రకారము మృతుడు మోహన్రావు ప్రతిరోజు రాంభద్రపురం నుండి పాచిపని మండలం జిఎన్ పేట పీహెచ్సీలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారని ఆయన కొద్దిగా రోజులుగా అనారోగ్యం కావడంతో ఆయన వెంట నేను వెళ్తుంటానని ఆమె ఫిర్యాదులు తెలిపారు. బుధవారం తమ బ్యాంకులో 11 25 వరకుపనులు నిర్వహించి విధులకు వెళ్లి తిరిగి వచ్చిన సమయంలో ఈ రోడ్డు పక్కన ఉన్న బట్టిలో పడిపోవడంతో ఆయన మృతి చెందినట్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఆ మేరకు ఎస్సై వెంకట సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## పామాయిల్ తోటలను రైతులు పండించాలి

దత్తిరాజేరు నవంబర్ 27 ప్రభాతవార్త

పామాయిల్ తోటలపై రైతులు దృష్టి సారించాలని ఏ డి ఏ భారతి అన్నారు గురువారం దాసరి పేట మరడాం దత్తి టీ బూర్జువలస గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పద్ధతిలు పాటించాలని ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని కాయగూరల సాగు పెరగాలని రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేటట్టు వ్యవసాయ ప్రణాళికలు తయారు చేసుకోవాలని రైతులకు తెలిపారు. బెజవాడ ఈశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## పాచిపెంట పోలీస్ కోనవలస స్టేషన్ చెక్పోస్ట్ తనిఖీ చేసన పోలీస్ ఎస్డిఓ.

పాచిపెంట, నవంబర్ 27 ప్రభాతవార్త

పాచిపెంట పోలీస్ స్టేషన్ మరియు జాతియ రహదారిలో గల పి కొనవలస అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ను పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ మనీషరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, మారకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలను అక్రమ రవాణాకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ఆయన సిబ్బందికి హెచ్చరించారు. వెంట సాలూరు పట్టణసీఐపాచిపెంట ఎస్సై వెంకట సురేషు చెక్ పోస్ట్ ఎస్సై దేవుడు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త 25

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

లక్క వరపు కోట నవంబర్ 27 ప్రభాతవార్త)



మండలం లో పలు గ్రామాలలో కోటి సంత కాల సేకరణ ముమ్మ రంగా వైసీపీ శ్రేణులు ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. చందులూరు, లింగంపేట, మార్లపల్లి, కిత్తన్నపేట, గ్రామాల్లో బుధవారం భీమాలి గానివాడ గ్రామాలలో గురువారం రోజున ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో లక్కవరపుకోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధ వారం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోం ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు యడ్ల కిషోర్ కుమార్, వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట్యాడ శ్రీనివాసరావు, రంగాపురం సర్పంచ్ ఆవాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు యడ్ల సత్యారావు , బోకం అప్పారావు, జీపీఎన్ , సబ్బవరపు రాము, గోగాడ సన్నిబాబు గారు, ఎంపీటీసీ వీరబాబు, చందులూరు వైస్ సర్పంచ్ రామారావు, పిల్లల జ్యోతిరామ్, దుక్క రమణ వైస్ ఎంపీపీ శ్రీ ముదునూరి శ్రీనివాస్ రాజు, ఎక్స్ ఎంపీటీసీ సూరి నాయుడు గారు, బిమాలీ సర్పంచ్ కొయ్యన కృష్ణ , రంగాపురం సర్పంచ్ ఆవాల సత్యనారాయణ , బీమాలి సోషల్ మీడియా కన్వీనర్, గణేష్ ,గేదెల సూర్యనారాయణ ,గానివాడ సర్పంచ్ రవ్వ శివ శంకర్ , కార్యకర్తలు పాల్గొన్నారు.




## రైతే దేశానికి వెన్నుముక...

రామభద్రపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం, రామభద్రపురం గ్రామంలో జరిగిన "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ పాల్గొని అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఆయన అన్నదాతలకు నమస్కారాలు తెలుపుతూ "వ్యవసాయం రాష్ట్రానికి బలం. నేను కూడా రైతు బిడ్డనే. రైతు సమస్యలు నాకు తెలుసు.అందుకే రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయం" అని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమా లను సంక్షిప్తంగా రైతులకు వివరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి, గ్రామ ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ, అగ్రికల్చరల్ ఎం.మధుసూదన్ రావు, అగ్రికల్చరల్ అమర శివ, బొబ్బిలి మెంబర్ మూడడ్ల కృష్ణ, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి వసంతుల వెంకట సన్యాశినాయుడు, ఆరవ వార్డు మెంబర్ చింతల పార్వతి,చింతల కృష్ణ ,వసంతుల వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## 12 మందిపై బైండోవర్ కేసులు

గజపతినగరం, నవంబర్ 27,ప్రభాత వార్త



గజపతినగరం మండలంలోని వివిధ బెల్ట్ షాపుల కేసుల్లో గతంలో పట్టుబడిన 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్ధన్ రావు గురువారం తెలిపారు. గురువారం గజపతినగరం తాసిల్దార్ బి. రత్నకుమార్ ఎదుట వీరిని హాజరుపరచగా, బి.ఎన్.ఎస్.ఎస్ (28) చట్ట ప్రకారం ఇద్దరిని, (29) చట్ట ప్రకారం పదిమంది వద్ద నుంచి సంవత్సర కాలానికి రెండు లక్షల రూపాయల బాండులను తీసుకుని, బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, బెల్ట్ షాపులు నిర్వహణకు వేలంపాటలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. శాంతిలక్ష్మి ,హెడ్ కానిస్టేబుల్ ఎండిజే భాష, బి. గంగాధరుడు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్పిఓ

మక్కువ నవంబర్ 27 ప్రభాత వార్త:

మండలకేంద్రంలో పారిశుద్ధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు గురువారం పరిశీలించారు. జిల్లా పంచాయతీ అదికారి గ్రామం లో ప్రతి రోజు ఇంటి ఇంటి చెత్త సేకరణ చేయాలి అని షాప్ వద్దు డెస్ట్ బిన్ లు ఎర్పాటు చేయాలి అని అదే విదంగా పాల్తిన్ కవర్ లు నిషేదించాలి అని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయములో ఎం.పి.డి.ఓ అర్జునరావు, డిప్యూటీ ఎం.పి.డి.ఓ సూర్యనారాయణ లతో మక్కువ పంచాయితీ కార్యదర్శి తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి మాట్లాడుతూ మక్కువ మండలములో గల గ్రామ పంచాయితీ లు అన్ని పరిశుభ్రముగా ఉంచాలని, ప్లాస్టిక్ ను దశల వారీగా నిర్మూలించాలని, దుకాణాల ముందు చెత్త వేయకుండా డస్ట్ బిన్స్ అందరూ వాడాలని , వేసినట్లైతే ఫైన్ విధించాలని, కాల్వలు పరిశుభ్రముగా ఉంచాలని సూచించారు.

## గ్రామైక్య సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

దత్తిరాజేరు నవంబర్ 27 ప్రభాత వార్త



మండలంలోని నాలుగు రైతు సేవ కేంద్రాల వద్ద గ్రామ సమైక్య సభ్యుల ద్వారా రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని వెలుగు ఏపీఎం రమణ అన్నారు దత్తి రాజులరామచంద్రపురం షికారుగంజి పాచలవలస గ్రామాల్లో గ్రామ సమైక్య సభ్యులు మరియు టిడిపి నాయకులుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు రైతులు అమ్మవలసిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల వద్ద మహిళా సంఘాలు ఆధ్వర్యంలో డేటా ఆపరేటర్ దగ్గర రైతు పేరు ఆధార్ కార్డు నంబర్ ట్రక్ సీట్ నెంబర్ కొట్టించి మీకు నచ్చిన మిల్లులకు పంపించవచ్చు అన్నారు 48 గంటల్లోపు రైతు ఖాతాల్లోకి డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సమైక్య అధ్యక్షురాలు సీసీలు వివోఏలు టి ఏ లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరంకి విశేష స్పందన

లక్కవరపుకోట నవంబర్ 27 ప్రభాత వార్త )



మండలంలోని గల్జాం గ్రామంలో గల శ్రీ షిరిడి సాయి ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ రామ కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యం తో వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు ఈ శిబిరం కీ గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది ఈ శిబిరంలో 55 మంది కంటి సమస్యల తో భాధ పడుతున్న రోగులు పాల్గొన్నారు అని శంకర్ ఫౌండేషన్ శవైద్య శిబిరం ఇంచార్జి జోగారావు తెలిపారు వీరికి అన్ని పరీక్షలు నిర్వహించడం తో ఉచితం గా మందులు పంపిణీ చేశాము అని ఆలాగే వీరిలో 20 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కి ఎంపిక చేసినట్లు జోగారావు తెలిపారు వీరికి ఉచితం గా కంటి ఆపరేషన్ చేయడం తో పాటు కళ్లద్దాలు కూడా అందజేస్తున్నట్లు అయన తెలిపారు

